అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 14-3-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 23 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | 12 పేజీలు వెల : 6.50

సంక్షోభంలో వస్త్రపరిశ్రమ



(మొదటిపేజీ తరువాయి)

పిడికెడు అన్నట్టు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం..గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం..ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు పాత్ర స్పష్టమవుతున్నది. కాగా, ఇప్పుడు రాష్ట్రంలో బీజేపీ-కాంగ్రెస్ ఒక్కటే అని బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే... బీఆర్ఎస్-బీజేపీ ఒక్కటని కాంగ్రెస్ విమర్శలు ఎక్కుపెడుతుంటే... బీఆర్ఎస్-కాంగ్రెస్ ఒక్కటని బీజేపీ గొంతుచించుకుంటున్నది. రాజకీయ విమర్శలు ఎన్ని చేసుకున్నా..కార్మికులకు అన్యాయం చేయడంలో మాత్రం అన్ని పార్టీల విధానాలూ ఒక్కటేనని సిరిసిల్ల నేత కార్మికుల కష్టాలు స్పష్టం చేస్తున్నాయి.

బీజేపీకి ఓట్లు తప్ప నేతన్న వ్యథలు పట్టవా?

కరీంనగర్ పార్లమెంటరీ స్థానంలో సిరిసిల్ల ఉంది. ప్రస్తుతం అక్కడ ఎంపీగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఉన్నారు. ఆ నియోజకవర్గంలో వస్త్రపరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి జీవించే వారు లక్షమందికిపైనే ఉంటారనేది నిజం. కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో గెలుపోటముల్లోనూ వారి పాత్ర కీలకం. అలాంటి వారి సంక్షేమం కోసం ఎవ్వరూ ముందుకు రావడం లేదు. సమస్యను మాత్రం రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్న పరిస్థితి కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. బండి సంజయ్ పార్లమెంట్‌లో తన ఎంపీ పరిధిలోని నియోజవర్గ పరిధిలోని సిరిసిల్ల పవర్‌లూమ్ కార్మికుల పక్షాన గొంతెత్తింది ఏనాడూ లేదు. పైగా, కేంద్రంలోని మోడీ సర్కారు వస్త్రపరిశ్రమను దెబ్బతీసి కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తూ పోతున్నా తనకేం పట్టనట్టు వ్యవహరించారనే విమర్శ ఉంది. నేత కార్మికుడు చనిపోతే మహాత్మాగాంధీ బునకర్ బీమా యోజన పథకం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది. నేతన్నలకు ఐసీఐసీఐ లాంబార్డ్ హెల్త్ స్కీమ్ ఉండేది. హౌస్ కమ్ వర్క్‌షెడ్ పథకం కింద చేనేత కార్మికునికి లక్షా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందేది. కేంద్రంలోని మోడీ సర్కారు వీటన్నింటి రద్దు చేస్తు పోతున్నా నేతన్నల పక్షాన బండి ఏనాడూ నిలబడి కొట్లాడలేదు. గతంలో ఉన్న 22 రకాల రిజర్వేషన్లను 11 రకాలకు కుదించినా తనకేం పట్టనట్టు ఆయన వ్యవహరించారు. చేనేత రంగానికి ఏటేటా నిధులను తగ్గిస్తూ పోతున్నా..తన నియోజకవర్గంలో పవర్‌లూమ్ కార్మికుల పక్షాన పార్లమెంట్‌లో సంజయ్ ఏనాడూ మాట్లాడలేదు. పదేండ్ల కాలంలో వస్త్రపరిశ్రమ ముడిసరుకుల ధరలు రెట్టింపు అయ్యాయి. దీనికితోడు పట్టుపై 12 శాతం, నూలుపై ఐదు శాతం, రంగులు, రసాయనాలపై ఐదు నుంచి 12 శాతం, తయారైన వస్త్రం అమ్మే సమయంలో ఐదు శాతం ఇలా జీఎస్టీ మీద జీఎస్టీ వేస్తూ పోతున్నా ఏనాడూ అయ్యో సిరిసిల్ల నేతన్నలకు దెబ్బ మీద దెబ్బ తగిలి అన్యాయం జరుగుతుందనే సోయే ఆయనకు లేకుండా పోయింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ భారాలతో నేతన్నలు మనుగడ సాగించలేని పరిస్థితి. జాతీయ చేనేత బోర్డును రద్దు చేసి చేనేత కార్మికుల గొంతును నొక్కేస్తున్నా బండిసంజయ్ తనకేం పట్టనట్టు వ్యవహరించడంపై కార్మికులు కోపంతో ఉన్నారు.

అర్డర్లిచ్చినా..బిల్లుల పెండింగ్‌తో బీఆర్ఎస్ అన్యాయం

బీఆర్ఎస్ ప్రభుత్వం తన హయాంలో పవర్‌లూమ్ కార్మికులకు బతుకమ్మ చీరల ఆర్డర్‌ను ఇచ్చింది. అదే సమయంలో టెస్కో ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలకు, వెల్ఫేర్ పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలోని విద్యార్థులకు అవసరమైన వస్త్ర తయారీ ఆర్డరునూ ఇచ్చింది. ఇంతవరకూ బాగానే ఉంది. అసలు కథ ఇక్కడే మొదలైంది. అదే బీఆర్ఎస్ ప్రభుత్వం పవర్‌లూమ్ పరిశ్రమకు చెల్లించాల్సిన 485.89 కోట్ల రూపాయల బిల్లులను పెండింగ్‌లో పెట్టింది. ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్డర్లు ఇచ్చి వస్త్రాన్ని తీసుకున్నాయి తప్ప టెస్కోద్వారా నిధులను చెల్లించలేదు. వందల కోట్ల బిల్లుల బకాయిలతో ఆసాములు కూడా చేతులెత్తేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి రోజుల నాటికి సిరిసిల్ల వస్త్రపరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయింది. ప్రస్తుతం మూడు నెలలుగా పవర్‌లూమ్ కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది.

విన్నపాలను కాంగ్రెస్ ప్రభుత్వమైనా మన్నిస్తుందా?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడింది. కానీ, మూడు నెలలుగా సిరిసిల్ల కార్మికులు రోడ్లెకి ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. తమకు న్యాయం చేయాలని ఇప్పటికే ఉప ముఖ్యముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు, ఆ శాఖ కమిషనర్‌కు పలుమార్లు కార్మికులు వినతిపత్రాలు అందజేశారు. గత ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించకపోవడం వల్ల వస్త్రపరిశ్రమ దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని వేడుకున్నారు. అయినా, రాష్ట్ర సర్కారు వారిపట్ల కనికరనం చూపడం లేదు. ఫలితంగా పవర్‌లూమ్ కార్మికుల కుటుంబాలు గడవని పరిస్థితి నెలకొంది. వారంతా రోడ్లెక్కి నెలకుపైగా నిరసనలు చేస్తూనే ఉన్నారు. పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి పవర్‌లూమ్ పరిశ్రమను ఆదుకుంటుందా? లేక బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల మాదిరిగానే వ్యవహరిస్తుందా? అనేది వేచిచూడాల్సిందే.

అవసరమున్నా ఆర్డర్లేవి?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వస్త్రాల అవసరం ఉంటుంది. ఆస్పత్రుల్లో బెడ్‌షీట్లు, ఇతర అవసరాలకు బట్టలు అవసరం. కానీ, ప్రభుత్వాలు మాత్రం చేనేతకు ఆర్డర్లు ఇవ్వడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేసే ఆశాలు, అంగన్వాడీలకు, గ్రామపంచాయతీ, ఆర్టీసీ కార్మికులకు, విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్‌ల ఆర్డర్లను చేనేత కార్మికులకు ఇస్తే ఎంతో మందికి ఉపాధి కల్పించి వారి జీవనోపాధిని మెరుగు పర్చొచ్చు. పాలకులు ఈ దిశగా ఆలోచించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ఆదుకునేలా చర్యలు తీసుకో వాలి. లేకపోతే, సిరిసిల్ల మరోమారు ఉరిసిల్లగా మారే ప్రమాదం పొంచి ఉంది.

కార్మికుల కోసం నేడు నిరాహార దీక్ష సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని 485.89 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించి సంక్షోభంలో ఉన్న సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమను గట్టెక్కించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చేతులెత్తి వేడుకుంటున్నాం.

ఏటా ప్రభుత్వ శాఖలకు అవసరమయ్యే వస్త్రతయారీ ఆర్డర్లను చేనేత, పవర్ లూమ్ కార్మికులకు ఇచ్చేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. త్రిఫ్ట్ ఫండ్, యారన్ సబ్సిడీ, నేతన్న బీమా పథకాలను అమలు చేయాలి. నేత కార్మికుల సంక్షేమ కోసం ప్రత్యేక పాలసీ రూపొందించాలి. నేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నిరాహార దీక్షకు కూర్చోబోతున్నాం.

మళ్లీ యురేనియం అలజడి?

నిక్షేపాల కోసం ఏరియల్ సర్వే

- నల్లమల అడవి, కృష్ణా నది పరివాహకంలో పరిశీలన
- నాగార్జునసాగర్‌లో ఢిల్లీ బృందం మకాం..
- భయాందోళనలో గిరిజనులు

నవతెలంగాణ -పెద్దవూర



నల్లమలలో మళ్లీ యురేనియం అలజడి రేగింది. నల్లమల అడవితోపాటు కృష్ణా నది పరివాహకంలో కేంద్రం గుట్టుచప్పుడు కాకుండా సర్వే చేయడమే ఈ భయాందోళనకు కారణం. నల్లమలలో అరుదైన చెంచు జాతి వారున్నారు. కొన్ని వందల గిరిజన కుటుంబాలున్నాయి. యురేనియం వివిధ ఖనిజాల మిశ్రమంగా ఉంటుందని, దానిని వేరు చేసే ప్రక్రియలో ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించినా గిరిజనుల ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. వారిని వేరే ప్రాంతాలకు తరలించినా, తవ్వకాలతో కృష్ణా నది కలుషితమవుతుందని, దీంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ డ్యాంలకు ప్రమాదం పొంచి ఉంటుందని నిపుణులు హెచ్చరించారు. యురేనియం నిక్షేపాల అన్వేషణను తెలంగాణ అటవీ శాఖ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్నా మళ్లీ నిక్షేపాల కోసం సర్వేల పేరుతో ఉచిత బోరు తవ్వకాలు చేస్తున్నారు. ఇలా గుట్టు చప్పుడు కాకుండా యురేనియం అన్వేషణ కొనసాగిస్తున్నారని తెలిసింది.

నల్లమల అభయారణ్యం ప్రకృతి రమణీయతకు, అపురూప జంతుజాలానికి నెలవు. ఇక్కడి ప్రాచీన గిరిజన తెగలకు విస్తారంగా ఉన్న కొండలే ఆవాసాలు. ఇప్పుడు వారి భవిత ప్రశ్నార్థకమవుతున్నది. నల్లమల బేసిన్‌లోని ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో విస్తరించిన ఈ ప్రాంతం యురేనియం అన్వేషణలో పెద్ద యంత్రాల మోతలతో, తవ్వకాలతో తన రూపు కోల్పోనుందని చర్చ సాగుతోంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో యురేనియం నిక్షేపాల అన్వేషణకు కేంద్ర అటవీ సలహా మండలి కేంద్ర అణుశక్తి సంస్థకు అనుమతి ఇచ్చింది. అదే జరిగితే అక్కడి చరిత్ర కనుమరుగు కానుంది.

మకాం వేసిన ఢిల్లీ బృందం

నల్లగొండ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో యురేనియం తవ్వకాల కోసం వేట మళ్లీ మొదలైంది. ఐదు, పది రోజులుగా నాగార్జునసాగర్‌లో ఢిల్లీ బృందం మకాం వేసింది. యురేనియం నిక్షేపాల కోసం వచ్చిన అధికారులు బృందం హెలికాప్టర్ ద్వారా పరిశీలిస్తున్నారు. నంబాపురం, పెద్దగట్టు, కోమటికుంట తండా ప్రాంతాల్లో ప్రతి రోజూ 10 గంటల సమయంలో ఏరియల్ సర్వే నిర్వహిస్తున్నారు. 2003లో యురేనియా కోసం ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతి తీసుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయనీయకుండా అధికారులను అడ్డుకున్నారు పెద్దగట్టు గ్రామస్తులు. స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో బీఆర్ఎస్ పాలనలో యురేనియం తవ్వకంపై పోరాటం చేశారు. దీంతో యురేనియం తవ్వకాలకు బ్రేక్ పడింది. ఇప్పుడు మళ్లీ ప్రారంభమైంది. నల్లమల అటవీ ప్రాంతంలో యురేనియం తవ్వకాలు చేపట్టొద్దని గతంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసినా.. దానిని పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం, యురేనియం కార్పొరేషన్ ముందుకు సాగుతుండటం గమనార్హం.

2002 నుంచే సర్వే

దేవరకొండ, చందంపేట, పీఏపల్లి మండలాల్లో యురేనియం నిక్షేపాల కోసం 2002 నుంచే అధికారులు సర్వే చేస్తున్నారు. ఈ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, భారత అణుపరిశోధన సంస్థలకు అప్పగించింది. అప్పటి నుంచి ఆయా సంస్థల అధికారులు దేవరకొండ నియోజకవర్గంలో సంచరిస్తూ యురేనియం నమూనాలు సేకరిస్తున్నారు. చందంపేట మండలం చిత్రియాల గుట్టల్లో, పెద్దమూల గ్రామంలో 2500 ఎకరాలు, పీఏపల్లి మండలంలో 1104.64 ఎకరాల అటవీభూమి, 196.71ఎకరాల పట్టా భూముల్లో యురేనియం నిల్వలు ఉన్నట్టు గతంలోనే యూసీఐఎల్ అధికారులు నిర్ధారించారు. కానీ, యురేనియం సర్వే, తవ్వకాలను మొదటి నుంచే స్థానికులు వ్యతిరేకిస్తూ పలు ఆందోళనలు కూడా చేశారు.

దేవరకొండ మండలం శేరిపల్లి, ముదిగొండ పరిధిలో 200 ఎకరాలు, చందంపేట మండలం చిత్రియాల, పెద్దమునిగల్ గుట్టల్లో 2500 ఎకరాలు, పెద్ద అడిశర్లపల్లి మండలం నంబాపురం, పెద్దగట్టు పరిసర గ్రామాల్లో 210 ఎకరాల్లో యురేనియం నిక్షేపాలు ఉన్నట్టు కనుగొన్నారు. యురేనియం కోసం తవ్వకాలు చేపడితే పర్యావరణం దెబ్బతినడమే కాకుండా కృష్ణా జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు. దీంతో స్థానికులు ఆ తవ్వకాలను అడ్డుకున్నారు. 2003 ఆగస్టులో అప్పటి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్‌పీ సిసోడియా ప్రజాభిప్రాయ సేకరణ జరిపారు. ఈ ప్రయత్నాలను ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నేతలు ముక్తకంఠంతో వ్యతిరేకించారు. 2005లో శేరిపల్లి వద్ద



యురేనియం శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. 2008 నుంచి అణుశక్తి సంస్థ ఖనిజాన్వేషణ మొదలు పెట్టింది. 2014 వరకు ఈ అన్వేషణ కొనసాగింది. ఇవి లభ్యం కావడంతో పెద్దగట్టు, నమ్మపురం, కోమటికుంట తండా ప్రాంతాల్లో డ్రిల్లింగ్ అనుమతుల కోసం అణుశక్తి విభాగం ప్రతిపాదన పంపింది. నాగార్జున సాగర్ ప్రాంతంలోని నిడ్గుల్ రక్షిత అటవీ ప్రాంతంలోని 7 చదరపు కిలో మీటర్లు, అమ్రాబాద్ టైగర్ రిజర్వాయర్‌కు సంబంధించిన 87 చదరపు కిలో మీటర్లలో యురేనియం నిక్షేపాల అన్వేషణ, సర్వేకు కేంద్రం అనుమతి ఇచ్చింది.

గతంలోనూ శాస్త్రవేత్తల బృందం పర్యటన

నాగార్జునసాగర్ ప్రాంతంలో గతంలోనూ యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(యూసీఐఎల్) శాస్త్రవేత్తల బృందం పర్యటించింది. అప్పట్లో నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలం పెద్దగట్టు సమీపంలోని నల్లమల గుట్టలను సందర్శించి సర్వే నిర్వహించారు. యువ శాస్త్రవేత్తలు యూసీఐఎల్ ఆధ్వర్యంలో పెద్దగట్టు, నంబాపురంలో యురేనియం నిక్షేపాలను గుర్తించిన గుట్టలను పరిశీలించారు. నమూనాల కోసం గతంలో తవ్విన బోరుబావులను పరిశీలించారు. మట్టి నమూనాలు సేకరించారు. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ పరిసరాల్లో యురేనియం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. పెద్దగట్టు, నంభాపురం ప్రాంతాల్లోని భూగర్భ జలాల్లో యురేనియం అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉన్నట్టు అటామిక్ మినర్స్ డైరెక్టర్ ఇచ్చిన నివేదిక సంచలనం రేపుతోంది. పెద్దగట్టు, నంభాపురం పరిసరాల్లో గతేడాది 25బోరు బావుల్లో నీటిని సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఎల్ 21శాంపిల్స్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్టు వెల్లడైంది. ఇప్పటికే దశాబ్ద కాలంగా పెద్దగట్టు గ్రామస్తులు భూగర్భ జలాలను తాగునీటికి వినియోగించడం లేదు. కేవలం వ్యవసాయానికి మాత్రమే వినియోగిస్తున్నారు. నంభాపురం నుంచి 8 కిలో మీటర్ల పరిధిలో నీటి నమూనాలను అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ సేకరించింది. దాదాపు 8 నెలలపాటు శాంపిల్స్ సేకరించి జరిపిన పరీక్షల్లో యురేనియం స్థాయి 2 వేల 168 పీపీబీ ఉన్నట్టు నిర్ధారించింది. అప్పట్లో రాజుకున్న వివాదం మళ్లీ తెరపైకి వచ్చే అవకాశాలు ఉండటంతో ప్రజల్లో భయాందోళన నెలకొంది.

దేహదానం చేసిన సురేశ్ ఆదర్శనీయుడు : జేవీవీ ఘన నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్





(ఫైల్)

తన జీవిత కాలంలో నిస్వార్థంగా సమాజ మార్పు కోసం కషి చేసిన సురేశ్ తన మరణానంతరం కూడా దేహదానంతో మరింత గొప్ప ఆదర్శాన్ని నెలకొల్పారని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, శ్రీనాథ్ పేర్కొన్నారు. శరీర దానంతో మనిషి జీవిత కాలాన్ని పెంచుదామనీ, మెడికల్ కాలేజీలకు అవయవ దానం చేస్తే మరింతమంది నైపుణ్యం కలిగిన వైద్యులు తయారవుతారని వారు తెలిపారు. తద్వారా మనం చనిపోయినా నలుగురికి విజ్ఞానాన్ని అందించడానికి ఉపయోగపడతామని చెప్పారు. దేహదానంతో వైద్య విద్యార్థులకు పాఠాలు నేర్పించవచ్చన్నారు. జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య సబ్ కమిటీ కన్వీనర్ అనుమకొండ సురేశ్ బ్రెయిన్ క్యాన్సర్ బారినపడి వ్యాధి ముదరడంతో మంగళవారం మరణించారు. ఆయన పార్థీవ దేహాన్ని తన అంతిమ కోరిక మేరకు సిద్దిపేటలోని సురభి వైద్య కళాశాలకు ఆయన కుటుంబ సభ్యులు అప్పగించారు. సురేశ్ పార్థీవ దేహాన్ని సురభి వైద్య కళాశాల అనాటమీ విభాగాధిపతి డాక్టర్ సమత రోష్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సురేశ్ భార్య పద్మ, కుమార్తె సునయన, అల్లుడు లోకనాథంను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా జేవీవీ రాష్ట్ర కమిటీ, పలు జిల్లా కమిటీలు సురేశ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, శ్రీనాథ్ మాట్లాడుతూ పునర్జన్మ స్వర్గనరకాలు, మోక్షం తదితరమైన వాటిని జన విజ్ఞాన వేదిక ప్రచారం చేయదనీ, అయితే శరీర, అవయవ దానాలతో మనిషి జీవిత కాలాన్ని మరింత పెంచవచ్చని అభిప్రాయపడ్డారు. దేహ దానంతో నైపుణ్యం కలిగిన వైద్యులను భావితరాలకు అందించే వీలుందని తెలిపారు. అయితే శరీర, అవయవదానాల పైన ప్రజల్లో సరైన అవగాహన లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. వీటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు.

వైద్యరంగం దినదినాభివృద్ధి చెందుతుందని, వివిధ మానవ అవయవాల మార్పిడి చేయగల స్థాయికి వైద్య శాస్త్రం ఎదిగిందని గుర్తుచేశారు. అందులో భాగంగానే రక్తదానం, నేత్రదానం, చర్మ దానం, అవయవ దానం, శరీర దానం లాంటి పలు కొత్త దానాలు ఉనికిలోకి వచ్చాయని చెప్పారు. నేత్రదానంతో అంధులకు చూపు తెప్పించవచ్చని చెప్పారు. దేశంలో కార్నియా దెబ్బతిని చూపు కోల్పోయిన వారు 10 లక్షల మందికి పైగా ఉన్నారని తెలిపారు. దేశంలో ప్రతి ఏటా వీరి సంఖ్య 25000 అదనంగా చేరుతుందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం కోటి మంది మరణిస్తున్నా, అందులో కేవలం 30 వేల మంది మాత్రమే నేత్రదానం చేస్తున్నారని వివరించారు. నేత్రదానం, అవయవ దానం, శరీర దానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. మరణానంతరం పార్థీవ దేహాన్ని కాల్చడం, పాతి పెట్టడం వలన ఉపయోగం లేదని స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీలకు శరీరాన్ని దానం చేస్తే మరింత నైపుణ్యవంతమైన వైద్య బోధనా ప్రమాణాలు నెలకొల్పడానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరూ శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ రామచంద్రయ్య, ఛాయ మోహన్, వరప్రసాద్, రాజా, ఆనంద్ కుమార్, జగన్మోహన్ రావు, రమణారెడ్డి, వెంకటరమణ, ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా నుండి బురాన్, మల్లయ్యచారి, నాగరాజు, శ్రీనివాస్, శంకర్రావు, జెన్ని, హైదరాబాద్ జిల్లా నుండి లింగస్వామి, వినోద్, రంగారెడ్డి జిల్లా నుండి ప్రహ్లాద, జయబాబు, కుర్మయ్య, కృష్ణమోహన్, రమేశ్, నల్లగొండ జిల్లా నుంచి సైదులు తదితరులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం 14-3-2024

సంపుటి : 10 సంచిక : 23

Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar

12 పేజీలు వెల : 6.50



బేర్ పంజా

- రూ.21 లక్షల కోట్లు ఆవిరి
- మూడు సెషన్లలో దలాల్ స్ట్రీట్ ఇన్వెస్టర్లకు నష్టం
- సెన్సెక్స్ మరో 906 పాయింట్ల పతనం

వివరాలు 10లో

- అదానీ షేర్లకు గడ్డుకాలం
- ఎన్నికల బాండ్ల దెబ్బకు విలవిల..!

22,217 బాండ్లు జారీ

22,030 బాండ్లను నగదుగా మార్చుకున్న పార్టీలు

- సుప్రీంకోర్టులో ఎస్‌బీఐ అఫిడవిట్
- రెండు పీడీఎఫ్ ఫైల్స్‌ను పెన్‌డ్రైవ్‌లో ఇచ్చామని వివరణ
- యూనిక్ కోడ్‌పై మౌనం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాత ఎస్‌బీఐ ఎట్టకేలకు మంగళవారం సాయంత్రం ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని ఎన్నికల కమిషన్‌కు అందజేసింది. ఈ విషయాన్ని బుధవారం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ రూపంలో తెలియజేసింది. ఓ పెన్‌డ్రైవ్‌లో ఎన్నికల కమిషన్‌కు వివరాలు ఇచ్చానని అందులో తెలిపింది. ఈ సమాచారం రెండు పీడీఎఫ్ ఫైల్స్‌లో ఉన్నదని, వాటికి పాస్‌వర్డ్ రక్షణ ఉన్నదని వివరించింది.

2019 ఏప్రిల్ నుంచి ఈ సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీ వరకూ (ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు... 11లో



చరిత్రను వక్రీకరించడమే..

విమోచన దినోత్సవంపై కేంద్రం నోటిఫికేషన్‌ను ఉపసంహరించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలంటూ కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్‌ను జారీ చేయటాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇది చరిత్రను వక్రీకరించడమేనని విమర్శించింది. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దీన్ని జారీ చేయటం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమేనని తెలిపింది. ఆ నోటిఫికేషన్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని



డిమాండ్ చేసింది. ఈ మేరకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో అణువంత సంబంధం కూడా లేని వారు ఇది విమోచన దినం అంటున్నారని విమర్శించారు. భూమి కోసం, భుక్తి కోసం, జమీందారీ వ్యవస్థ నుంచి విముక్తి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సారథ్యంలో పోరాటం సాగిందని గుర్తు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు లాంటి నాయకులు నడిపిన పోరాటమని తెలిపారు. ఆ పోరాట సమయంలో నెహ్రూ-పటేల్ ప్రభుత్వం, నరహంతక నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్‌తో యథాతథ ఒప్పందం చేసుకున్నదని పేర్కొన్నారు. హైదరాబాద్ రాజ్యాన్ని స్వతంత్ర రాజ్యంగా గుర్తించిందని తెలిపారు. సాయుధ రైతాంగ పోరాటాన్ని అణచలేక, నిజాం రాజు చేతులెత్తేసే సమయంలో నెహ్రూ-పటేల్ ప్రభుత్వ సైన్యాలు తెలంగాణలోకి ప్రవేశించాయని పేర్కొన్నారు. ఎలాంటి ప్రతిఘటన లేకుండా నిజాం రాజు లొంగిపోయాడని తెలిపారు. హైదరాబాద్ రాజ్యాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేస్తూ సెప్టెంబర్ 17న సంతకం చేశాడని గుర్తు చేశారు. అందువల్ల అది ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ రాజ్యం విలీనమైన రోజని పేర్కొన్నారు. మరోవైపు పటేల్ సైన్యాలు నరహంతక రజాకార్ నాయకుడు కాశీం రజ్వీని అరెస్టు చేసి మరణశిక్ష విధిస్తారని రైతాంగం ఆశించిందని తెలిపారు. కానీ సకల సౌకర్యాలతో పాకిస్తాన్‌కు పంపించారని తెలిపారు. అంతేకాదు, నరహంతక నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్‌ను కూడా అరెస్టు చేయలేదనీ, ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన్ను రాజప్రముఖ్‌గా నియమించారని పేర్కొన్నారు. నిజాం రాజుతో కుమ్మక్కైన ఇండియన్ యూనియన్ సైన్యాలు రైతాంగం మీద ... 11లో



సంక్షోభంలో వస్త్రపరిశ్రమ

పెండింగ్‌లో రూ.485.89 కోట్ల బకాయిలు

- సిరిసిల్లలో నెలలుగా ఉపాధి కరువు
- రోడ్డునపడ్డ నేతన్నల కుటుంబాలు
- తిలా పాపం..తలా పిడికెడుగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు



ఈ ఫొటోలోని పవర్‌లూమ్ కార్మికుడి పేరు ఎర్రగుంట అశోక్. సిరిసిల్ల వస్త్రపరిశ్రమలో నెలకొన్న సంక్షోభంతో పని లేకుండా పోయింది. కుటుంబ భారాన్ని మోసేందుకు మిర్చిసెంటర్ పెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నాడు.



ఈ ఫొటోలో ఉన్న వార్పిన్ కార్మికుని పేరు సర్గం శ్రీనివాస్. మూడు నెలలుగా ఉపాధి లేకుండాపోయింది. రోజువారీ జీవితం గడవడమే కష్టంగా తయారైంది. ఎటూపాలుపోలేని స్థితిలో కూరగాయలు అమ్ముకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేందుకు అష్టకష్టాలు పడుతున్నాడు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇలా ఒకరు కాదు..ఇద్దరు కాదు...సిరిసిల్లలోని 15 వేల మంది పవర్‌లూమ్ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఇదే. ఒకరు తట్టాపనికి పోతుంటే...మరొకరు సుతారి(భవన నిర్మాణ రంగంలో) పనికి పోతున్నారు. కొందరు హోటళ్లలో పనికి కుదురుతున్నారు. ఉపాధిలేక వలసబాట పడుతున్నారు. అనారోగ్య సమస్యలు, ఇతర పనులు చేయలేని వారి పరిస్థితి మరింత అగమ్యగోచరంగా తయారైంది. ఓవైపు ఉపాధిపోయి పెండ్లీడుకొచ్చిన ఇద్దరు ఆడబిడ్డలను పోషించలేక..మరోవైపు అనారోగ్య సమస్య తీవ్రమవ్వడంతో తడక శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవడం సమస్య తీవ్రతను ఎత్తిచూపుతున్నది. ఈ పరిస్థితికి కారణం ఎవరు అని మూలాల్లోకి వెళ్లి పరిశీలిస్తే తలా పాపం..తిలా ... 2లో

సీఈసీల నియామకంపై అత్యవసర విచారణ

15న విచారించేందుకు సీజేఐ డివై చంద్రచూడ్ నిర్ణయం

- సీఈసీల నియామకానికి సెలక్షన్ కమిటీ సమావేశంపై అధిర్ రంజన్ చౌదరి లేఖ



వివరాలు 10లో

లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం

- ఎలక్టోరల్ బాండ్ల వివరాలు గడువులోగా వెల్లడిస్తాం : సీఈసీ రాజీవ్ కుమార్

వివరాలు 10లో

బరిలో ఎవరు..?

స్థానిక నేతలతో అభిప్రాయ సేకరణ.. అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎంపీ అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ అచితూచి అడుగులేస్తున్నది. ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దించేందుకు ఆ పార్టీ వేట మొదలు పెట్టింది. అందుకు పార్టీ నేతలే కావాల్సిన అవసరం లేదు. ఎన్నికల రణరంగంలో తలపడే రేసు గుర్రమైతే చాలు అనే విధంగా కాంగ్రెస్ వ్యూహరచన చేస్తున్నది. రాష్ట్రంలో హస్తం అధికారంలో ఉండటంతో అధిష్టానం కూడా టీపీసీసీకి పెద్ద కర్తవ్యాన్ని నిర్దేశించింది. దీంతో ఇప్పటికే బీజేపీ ప్రకటించిన అభ్యర్థులకు ధీటైన నేతలను ఎంపిక చేసే పనిలో రేవంత్ బృందం పడింది. ఈసారి 14 ఎంపీ స్థానాలకు తక్కువ కాకుండా ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ఆ టీమ్ ఉన్నది. ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జీలు ఏ మాత్రం ఏమరుపాటు వహించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధిష్టానం సూచించింది. ఇతర పార్టీలకు చెందిన నేతలను చేర్చుకునే విషయంలోనూ స్థానిక నేతల అభిప్రాయాలకే పెద్ద పీట వేస్తున్నది. 'మీ నియోజకవర్గంలో ఎవరు పోటీ చేస్తే విజయం సాధిస్తారు. ఎవర్ని రంగంలో దించితే బాగుంటుంది. అక్కడ బీఆర్ఎస్, బీజేపీ పరిస్థితి ఏంటి? ఆ పార్టీలకు చెందిన అభ్యర్థుల బలాబలాలేంటి?' అభ్యర్థిగా ఎవరుండాలి? వారికి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజాదరణ, నాయకుల సహకారం తదితర అనేక విషయాలపై రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షి... బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలను సేకరించింది. అయితే ఇప్పటికే తమ అభ్యర్థిత్వం పరిశీలించాలంటూ 800 మందికిపైగా నేతలు హైకమాండ్‌కు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. అందులో నుంచి ప్రతి నియోజకవర్గానికి ముగ్గురి పేర్ల చొప్పున కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీకి పీసీసీ పంపించిన సంగతి విదితమే. కాగా, వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్న తరుణంలో అభ్యర్థుల కోసం దీపాదాస్ మున్షి అభిప్రాయ సేకరణ చేయడం పట్ల పార్టీ నేతల్లో ఆందోళన మొదలైంది. ఇప్పటికే తొలి జాబితా వచ్చింది. అందులో జహీరాబాద్ - సురేష్‌కుమార్ షెట్కర్, నల్లగొండ - రఘువీర్‌రెడ్డి, మహబూబ్‌నగర్-చల్లా వంశీచంద్ రెడ్డి, మహబూబాబాద్ (ఎస్టీ) -బలరాం నాయక్ పేర్లు ప్రకటించిన సంగతి విదితమే. మిగిలిన 13 స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు నడుస్తోంది. ఒక్కో పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులు తమ అభిప్రాయాలను అధిష్టానం ప్రతినిధుల ముందు వెల్లడిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్ల నియోజకవర్గాలకు చెందిన నాయకుల నుంచి ఇప్పటికే అభిప్రాయ సేకరణ పూర్తయినట్టు తెలిసింది.

బీఆర్ఎస్ హయాంలో పది రెట్ల అప్పుల భారం

- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్‌తో బీడు భూములు సస్యశ్యామలం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వివరాలు 10లో

కాంగ్రెస్ నారీ న్యాయ్ గ్యారంటీ

- ఏడాదికి లక్ష రూపాయల నగదు బదిలీ
- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం కోటా
- లోక్‌సభ ఎన్నికలకు ముందు మహిళలకు ఐదు వాగ్దానాలు



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మహిళలకు ఐదు హామీలను ప్రకటించింది. వీటిలో దేశంలోని పేద కుటుంబాల్లోని ప్రతి ఒక్క మహిళకూ వార్షికంగా రూ. 1 లక్ష నగదు బదిలీ, కేంద్రం ప్రభుత్వ ఉద్యోగాల్లో అన్ని కొత్త రిక్రూట్‌మెంట్లలో 50 శాతం కోటా వంటివి ఉన్నాయి. పార్టీ "నారీ న్యాయ్" హామీని ప్రకటించిందనీ, దీని కింద దేశంలోని మహిళల కోసం కొత్త అజెండాను ఏర్పాటు చేయబోతున్నామని 'ఎక్స్'లో ఒక ... 11లో

పెంబర్తి వద్ద హైడ్రామా

మాజీ మంత్రి ఎర్రబెల్లితో హైదరాబాద్‌కు మాజీ ఎమ్మెల్యే ఆరూరి పయనం

- పెంబర్తి వద్ద అడ్డుకున్న బీజేపీ నాయకులు,
- ఇరు పార్టీల మధ్య తోపులాట చిరిగిన రమేష్ చొక్కా..
- ఆ తర్వాత బీఆర్ఎస్ మీటింగ్‌కు హాజరు



నవతెలంగాణ-జనగామ/హన్మకొండ

బీఆర్ఎస్ సీనియర్ నేత, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీజేపీలో చేరికపై బుధవారం హైడ్రామా నడిచింది. ఆయన కోసం బీజేపీ నేతలు చేజింగ్ పాలిటిక్స్ నడిపారు. కొంతకాలంగా బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉంటూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి అధిష్టానం ఆమోదం తెలుపకపోవడంతో బీజేపీలోకి వెళ్లాలని ప్రయత్నం చేస్తున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. విషయం తెలిసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆరూరిని బుజ్జగించే ప్రయత్నంలో బుధవారం హైదరాబాద్‌కు తీసుకెళుతుండగా జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు అడ్డుకొన్నారు. వాహనం నుంచి ఆరూరిని బయటకు లాగుతున్న క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నారు. దాంతో ఇరుపార్టీ నాయకుల మధ్య జరిగిన తోపులాటలో ఆరూరి రమేష్ చొక్కా చినిగింది.

హన్మకొండ హరిత హోటల్లో కొందరు బీజేపీ అధినాయకులను కలిసిన ఆరూరికి వరంగల్ పార్లమెంట్ టికెట్‌పై హామీ రావడంతో బుధవారం ఉదయం తన నివాసంలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరాలని ప్రకటించడానికి ఆరూరి రమేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. దాంతో బీఆర్ఎస్ అధిష్టానం కేసీఆర్, హరీశ్ రావు అప్రమత్తమై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మరికొంత మంది సీనియర్ నాయకులను విలేకరుల సమావేశానికి ముందే ఆరూరి రమేష్ నివాసానికి పంపించారు. వారిని చూసి ఆరూరి ఉద్వేగానికి గురయ్యారు. గతంలో మాదిరిగానే మళ్లీ మన పార్టీ నాయకులే నన్ను ఓడించడానికి ప్రయత్నం చేస్తారని కన్నీరు పెట్టుకున్నారు. ఆరూరిని బలవంతంగా తమ వాహనాల్లో ... 11లో

కలెక్టర్లూ... బడులను తనిఖీ చేయాల్సిందే

- వారానికి రెండు పాఠశాలలు తిరిగి నివేదిక ఇవ్వాలి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని ప్రభుత్వం ఆదేశించింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును వారు ప్రత్యేకంగా పరిశీలించాలని సూచించింది. పాఠశాలల పర్యవేక్షణపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. వారానికి రెండు పాఠశాలలను తిరిగి ప్రభుత్వానికి నివేదికను సమర్పించాలని కోరారు. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల ఇబ్బందులను తెలుసుకుని నివేదికను రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలకు ప్రత్యేకంగా టాయ్‌లెట్లు ఉన్నాయా? లేదా? అనే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం ... 11లో



హీట్ పెంచుతున్న ఎంపీ సీట్లు..

బీఆర్ఎస్‌లో అలకలు.. బుజ్జగింపుల పర్వం...

అధినేత నచ్చజెప్పినా ఆగని నేతలు


- పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి కోనేరు కోనప్ప రాజీనామా
- కూతురికి టిక్కెట్ దక్కటంతో అలక వీడిన కడియం
- ఎట్టకేలకు మెత్తబడ్డ మాజీ ఎమ్మెల్యే ఆరూరి
- ఈ పరిణామాల మధ్యే మరో నాలుగు ఎంపీ సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్
- చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్- గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ -బాజిరెడ్డి గోవర్థన్, వరంగల్ -డాక్టర్ కడియం కావ్య పేర్లు ఖరారు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు... అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బీఆర్ఎస్‌కు, ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల రూపంలో మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో అసలు అభ్యర్థులే దొరక్క ఇబ్బందులు పడుతుంటే, మరికొన్ని చోట్ల సీటు దక్కని నేతలు పార్టీని వీడేందుకు రంగం సిద్ధం చేసుకోవటంతో అధినేతల్లో సైతం ఆందోళన మొదలైంది. వరంగల్ జిల్లాలో సీనియర్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ తదితరులు బీఆర్ఎస్‌కు గుడ్ బై చెప్పనున్నారనే వార్తలు బుధవారం ఉదయం నుంచి సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. దీంతో పరిస్థితిని చక్కదిద్దేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆరే స్వయంగా రంగంలోకి సమావేశాల మీద సమావేశాలు ... 11లో

సంపాదకీయం

ఎట్టకేలకు...



ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టమైన తీర్పునిచ్చిన సర్వోన్నత న్యాయస్థానం ఆ బాండ్లకు సంబంధించిన వివరాలన్నింటినీ మూడు వారాల్లో (మార్చి 6 లోగా) ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని ఆదేశించిన విషయం విదితమే. దీన్ని ఎస్‌బిఐ అమలు చేయకుండా తాత్సారం చేసింది. డేటా అందుబాటులో లేదని తప్పించుకునే ప్రయత్నం చేసింది. మరో మూడు నెలలకు పైగా (జూన్ 30 వరకు) సమయం కావాలని కోరింది. అయితే ఈ అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.ఆ సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మొన్న మంగళవారం సాయంత్రానికి అందజేయాల్సిందేనని ఆదేశించింది. దీంతో చేసేదేమిలేక ఎస్‌బిఐ ఆ సమాచారాన్ని గడువు ముగిసిన ఆరు రోజులకు ఎట్టకేలకు ఈసికి అందజేసింది. ఎస్‌బిఐ అందించిన సమాచారాన్ని ఈ నెల 15న వెబ్‌సైట్‌లో ప్రజలకు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘాన్ని కూడా కోర్టు ఆదేశించింది. మొదటి నుంచి వివాదస్పదంగా మారిన ఎన్నికల బాండ్ల వ్యవహారం రాజ్యాంగ విరుద్ధం. ఈ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందినది ముమ్మాటికీ అక్రమ సొమ్ము. అయితే ఈ అక్రమాలు బయటపడకుండా చేసే ప్రయత్నంలో కేంద్రం పాత్ర ఉన్నదనే విషయం తెలియనిది కాదు. పాలకుల కనుసన్నల్లో పనిచేయకుండా ఈ సమాచారాన్ని వెనువెంటనే ఇవ్వడం ఎస్‌బిఐ చట్టబద్ధ బాధ్యత. కానీ దాన్ని విస్మరించడం ప్రజల విశ్వాసాన్ని వంచించడమే.

రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందిన సొమ్మును స్తంభింపజేయాలని మాజీ ఐఏఎస్ అధికారి ఇఎఎస్ శర్మ ఎన్నికల కమిషన్‌ను కోరడం సముచితమైనది. బాధ్యతగల పౌర సమాజం ఈ రీతిలోనే స్పందించాలి. ఎన్నికల బాండ్లను తొలినుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సీపీఐ(ఎం) ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు సరికదా వాటిని నిర్వహించడానికి చట్టరీత్యా అవసరమైన బ్యాంకు అకౌంట్ సైతం తెరవలేదు.

ఇచ్చిన మూడు వారాల గడువులోగా పూర్తి చేయడం మాని ఇంకా గడువు పెంచాలనడం న్యాయ స్థానాన్ని, దేశ ప్రజలనూ మభ్యపుచ్చడానికే. జూన్ 30కల్లా సమాచారమంతా అందచేస్తామనడం ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించకుండా వుండేందుకు పన్నాగమే! ఎన్నికల బాండ్లకు సంబంధించిన సమాచారం, పత్రాలు దేశంలోని వివిధ ఎస్‌బిఐ శాఖలలో ఉన్నాయని, వీటన్నింటినీ డీకోడింగ్ చేయడం కష్టమైనపనని, కొంత సమయం అవసరమవుతుందని ఎస్‌బిఐ కోర్టుకు తెలపడం ఆశ్చర్యకరం. ఎన్నికల బాండ్ల నిర్వహణ కోసం ఎస్‌బిఐకి ఇప్పటికే ఐటీ వ్యవస్థ కూడా ఉంది. తన సకల కార్యకలాపాలనూ డిజిటలైజ్ చేసిన ఎస్‌బిఐ ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను మూడు వారాల్లో ఇవ్వలేక పోవడం నమ్మశక్యం కాదు. బాండ్లకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా, త్వరగా తెలుసుకోవచ్చునంటూ 2019 మార్చి 15న కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌కు ఇప్పటి ఎస్‌బిఐ వైఖరి పూర్తి భిన్నమైనది. ఎన్నికల బాండ్లను తెచ్చిన ఏలినవారి ఒత్తిళ్ల కారణం గానే ఎస్‌బిఐ ఇలా వ్యవహరిస్తోందన్నది జనవాక్యం. తమ రాజకీయ ప్రయోజనాల కోసం అధికార పార్టీ బ్యాంకులను ఉపయోగించుకోవడం గర్హనీయం.

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించడంలో విఫలమైన భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బిఐ)పై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఎడిఆర్), కామన్‌కాజ్ సంస్థలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశాయి. గడువు పొడిగించాలంటూ ఎస్‌బిఐ సమర్పించిన దరఖాస్తు దురుద్దేశ పూరితంగా ఉన్నదని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు విఘాతం కలిగించేందుకు ఆ బ్యాంక్ ప్రయత్నిస్తోందన్న ఎడిఆర్ వాదన సబబైనదే! రాజకీయ పార్టీలకు ఎవరు విరాళాలు అందజేశారు, ఎంత మొత్తంలో ఇచ్చారు అనే సమాచారాన్ని తెలుసుకునే ప్రాథమిక హక్కు రాజ్యాంగంలోని 19 (1) (ఎ) ప్రకారం ప్రజలకుంది. 2017-18 నుండి 2022-23 వరకు రూ.12,008 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను విక్రయించగా వీటిలో బీజేపీకి రూ.6,564 కోట్లు (సుమారు 55శాతం) అందాయి.


రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందిన సొమ్మును స్తంభింపజేయాలని మాజీ ఐఏఎస్ అధికారి ఇఎఎస్ శర్మ ఎన్నికల కమిషన్‌ను కోరడం సముచితమైనది. బాధ్యతగల పౌర సమాజం ఈ రీతి లోనే స్పందించాలి. ఎన్నికల బాండ్లను తొలినుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సీపీఐ(ఎం) ఒక్క రూపాయి కూడా తీసు కోలేదు సరికదా వాటిని నిర్వహించడానికి చట్టరీత్యా అవసరమైన బ్యాంకు అకౌంట్ సైతం తెరవలేదు. సుప్రీంకోర్టులో బాండ్ల వ్యతిరేకంగా కేసు దాఖలు చేసింది కూడా! అన్ని వైపులనుంచి ఒత్తిడి రావడంతో ఎస్‌బిఐ ఎట్టకేలకు వివరాలు సమర్పించింది.

అయితే ఈ వివరాలు వెబ్‌సైట్‌లో పెడితే అసలు భాగోతం బయటపడుతుంది. కానీ దానికి సాంకేతిక పరమైన చిక్కులున్నాయనేది ఈసి వాదన. ఎస్‌బిఐ అందజేసిన వివరాలు 'ముడి' ఫార్మట్‌లో ఉన్నదని, దాన్ని రెండు,మూడు రోజుల్లో అప్‌లోడ్ చేయడం సాధ్యం కాదని ఈసి చెబుతోంది. ఏది ఏమైనా ఎస్‌బిఐకి సమయం ఇవ్వకుండా సుప్రీంకోర్టు పట్టుదలతో వివరాలు అందజేసేలా చేసిన ప్రయత్నం ఆహ్వానించదగినది.

ఇప్పటికైనా దామాషా ప్రాతినిధ్య ఎన్నికలు, రాజకీయ పార్టీలకు ప్రభుత్వమే నిధులు సమకూర్చడం, పారదర్శకత పెంపు వంటి ఎన్నికల సంస్కరణల కోసం ప్రజాఉద్యమం సాగాలి. తద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమవ్వాలి. లేకపోతే జమిలి ఎన్నికలు, ఆ తరువాత అధ్యక్ష తరహా పాలన వంటి వినాశకర విధానాలను పరివార్ శక్తులు ముందుకు తెస్తూనే ఉంటాయి.

ఎవరి ప్రయోజనాల కోసం ఈ కాళేశ్వరం?

గోదావరి నదీజలాలను మెరుగైన సమర్థవంతమైన వినియోగానికి దారితీసే ప్రభుత్వ విధానం ఇప్పటివరకు రాలేదు. ప్రాథమిక, అనిశ్చిత సాంకేతిక సమాచారం ఆధారంగా కోట్ల రూపాయల పెట్టుబడులు ఉంటాయి గనుక ప్రభుత్వ విధానం అవసరం. మూడు నాలుగు రకాల ప్రత్యామ్నాయ వ్యూహాలుండే విధంగా ప్రాజెక్టుల రూపకల్పన జరగాలి. సాంకేతిక, ఆర్థిక, పర్యావరణ కోణాలతో ముడిపడిన అధ్యయన ఫలితాలతో కూడిన ప్రాజెక్టు రిపోర్టులతో మొదలు కాకుండా రాజకీయ నాయకులు, వారికి అనుకూలంగా వ్యవహరించే ఇరిగేషన్ ఇంజినీర్ల సంకుచిత ఆలోచనలు పునాదులుగా సాగునీటి ప్రాజెక్టులు కట్టడంతో కోట్ల రూపాయల పెట్టుబడులు మృగ్యమవుతున్నాయి. తొందరపాటు నిర్ణయాల వల్ల విపరీత ఆర్థిక, పర్యావరణ నష్టం వస్తున్నది. అప్పుల భారం మిగులుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు ఈ తరహ వ్యవహారాల నుంచి ఉద్భవించినదే. ఆర్థిక ఒత్తిళ్లు, నీటిపారుదల అభివృద్ధికి మూలధన వ్యయాలు పెరగడం, కాలువల వ్యవస్థ గురించి ఆలోచించకపోవడం, నీటిపారుదల నిర్మాణాల నిర్వహణ లేకపోవడం, పర్యవసానంగా నీరందకపోవడం వంటి కారణాల వల్ల నీటిపారుదల ప్రాజెక్టుల స్థిరత్వం ప్రశ్నార్థకమతున్నది.





దొంతిరెడ్డి నరసింహారెడ్డి
9010205742

తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు పరిపాలనా ఆమోదం ఇవ్వలేదని కాగ్ తేల్చింది. ప్రాజెక్ట్ మొత్తం బదులుగా విడిగా 73 పరిపాలనా అనుమతులు రూ.1,10,248.48 కోట్ల వ్యయానికి జారీ చేసింది. ఇట్లా ఎందుకు చేయవలసి వచ్చింది?ప్రాజెక్ట్ నిధుల గురించి ప్రభుత్వంలో ఒక ఉత్తర్వు లేదు, రిపోర్ట్ లేదు. మరి ప్రాజెక్టు సంబంధించిన కూడికలు, తీసివేతలు ఎక్కడ జరిగాయి, ప్రభుత్వంలో కాకుండా ప్రాజెక్టులు కట్టాలని ముందు నిర్ణయించి తరువాత ప్రాజెక్టులు అనుమతులు తీసుకునే ఆనవాయితీ వేళ్లూనుకునిపోయింది. భారీ ప్రాజెక్టుల వల్ల భౌగోళికంగా, ఆర్థికంగా, పర్యావరణానికి, సమాజంలో మార్పు లుంటాయి గనుక అనేక అనుమతుల ప్రక్రియలు ఏర్పాటు చేశారు.అయితే, రాజకీయ నాయకులు ఏ అనుమతి తీసుకోకుండా స్వార్థ రాజకీయ లక్ష్యం కోసం, ముందు నిర్మాణాలు మొదలు పెట్టి ఆనక అనుమతులు తీసుకుంటున్నారు. కోర్టుకు పోతే ఫలితాలు రావడం లేదు. 'ప్రాజెక్టులు ముందు, అనుమతులు తరువాత' ఒక సూత్రంగా పెట్టుకుని గత తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. పర్యవసానంగా కోట్ల రూపాయల పెట్టుబడి నీటిపాలైంది. రాజ్యాంగంలో నీరు రాష్ట్రాలకు సంబంధించిన అంశం కాబట్టి రాష్ట్రాధినేతలు తమ సొంత పద్ధతిన పోతున్నారు. కేంద్రం పారదర్శకంగా వ్యవహరించడం లేదు. మొత్తానికి పార్టీలకతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధినేతల మధ్య వర్గ ప్రయోజనాల సారూప్యం ఉన్నది. రాజ్యాంగ ప్రక్రియలు తుంగలో తొక్కడం, ప్రజా ప్రయోజనాలకు మసి పూయడం, స్వార్థపర లక్ష్యాలకు బహుళార్థసాధక లేపనం పూసి ఒక స్వప్నంగా మార్చి, ప్రజాధనం దండుకోవడం.

నీటి స్వావలంబన కోసం తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తు లేచింది. తెలంగాణా వచ్చింది. పదేండ్ల తరువాత వేల కోట్ల రూపాయల పెట్టుబడి తరువాత నీటి వనరుల స్వావలంబన కలగానే మిగిలింది. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో వివిధ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యతలలో నీటిపారుదల లేదు అంటూ, నీటిపారుదల రంగంలో "అస్థిర" ప్రణాళికల గురించి ఏరులుగా పారించిన విమర్శలు ఇప్పుడు కొత్త రూపం తీసుకున్నాయి. అప్పుడు చేసిన తప్పులను సరిదిద్ది సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి ఒక పారదర్శక నిర్ణయ వ్యవస్థ నిర్మాణం చేయకుండా అంతకంటే ఘోరంగా ప్రాజెక్ట్‌ను చేపట్టిన ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్ట్. నీళ్లకోసం రాజ్యం వచ్చింది. పాలకులను ప్రజలు మార్చారు. నీళ్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అనే కంటే దిగజారింది అని చెప్పవచ్చు.

బాహ్య చర్చ అంతా నీటి లభ్యత (ఎక్కడ, ఎంత) చుట్టూ ఉంటున్నది. నల్లాలలో నీళ్లు ఎన్ని పారుతున్నాయో ఇదమిత్తంగా చెప్పలేని రాజకీయ, అధికార, న్యాయవ్యవస్థ నదులలో ప్రవహించే నీటికి 'కచ్చితమైన' లెక్కలు ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తుంది. విస్తృత చర్చ జరగడం లేదు. నీటి లభ్యత గురించిన అంకెలున్నా, తమ లక్ష్యాన్ని బట్టి వాటిని మారుస్తున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఒక రకంగా మాట్లాడితే, ఇంజినీర్లు తమ రాజకీయ సానుభూతి ప్రకారం మాట్లాడుతున్నారు. ప్రభుత్వ అధికార్లు అయితే సమాచారం ఇవ్వడానికే ఇష్టపడరు. ఇస్తే కాంట్రాక్టరుకు నష్టం అని భావిస్తారు. ప్రామాణికంగా సెంట్రల్ వాటర్ కమిషన్ లెక్కలు వాడకుండా అవసరమైన మేరకు అంకెలు మారుస్తూ, వాదనలు చేస్తున్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా నీటి ప్రవాహ లెక్కలను సమీక్ష చేస్తున్న దాఖలాలు లేవు. కేంద్రం ఇస్తున్న నదులలో నీటి లభ్యత లెక్కలలో విశ్వసనీయత ఎంత?

వర్షం పడితేనే నదిలో నీళ్ళు వస్తాయి. వర్షం ప్రకృతి పరిస్థితులను బట్టి పడతాయి. నది పరివాహక ప్రాంతం విస్తృతంగా ఉంటుంది కనుక ఎక్కడ, ఎంత పడుతుంది అనేది ఎప్పుడైనా అంచనాలు మాత్రమే. పడిన వర్షం పిల్ల కాలువల నుంచి వాగుల ద్వార నదికి చేరతాయి. ఈ పిల్ల కాలువలు, వాగు నీటిని లెక్కగట్టే యంత్రాంగం లేదు. నదిలో అక్కడక్కడ పెట్టిన సెన్సార్లను బట్టి CWC నీటి ప్రవాహం అంచనా వేస్తారు. ఒక సంవత్సరం తీసుకుంటే అంచనా పరిపూర్ణం కాదు అని భావించి దాదాపు వందేండ్లు లెక్క అని చెబుతారు. వంద సంవత్సరాల క్రితం నది ప్రవాహాన్ని ఎవరు లెక్కగట్టారు? అప్పటికి నది ప్రవాహం పరిమాణం చెప్పడానికి పరికరాలు ఉన్నాయా? ఇటువంటి అనుమానాలకు సరైన సమాధానం రాదు. ఈ 100 సంవత్సరాల లెక్కలు కూడా 75 శాతం విశ్వసనీయతతో తీసుకుంటారు. అంటే వంద లీటర్లు అని లెక్క వస్తే, దానిలో 75 శాతం మాత్రమే నది ప్రవాహంగా ప్రామాణికం చేస్తారు. అంటే 25 శాతం error కింద పరిగణించి తీసివేస్తారు. ఇంత మొత్తంలో errorని శాస్త్రీయంగా ఆమోదించవచ్చా?

నీటిపారుదలని బహుళ-రంగాల అభివృద్ధితో అనుసంధానించకుండా విడిగా చూడలేము. వాతావరణ మార్పుల నేపథ్యంలో, పుడమి వేడి పెరుగుతున్న తరుణంలో నీటి కొరత పెరుగుతున్న ఆందోళన అర్థవంతమైన ప్రభుత్వ పెట్టుబడులకు దారి తీస్తే బాగుండేది. కాని, రాజకీయ నాయకుల స్వార్థంతో ప్రజలతో సంప్రదింపులు జరిపి తీసుకోవాల్సిన నిర్ణయాలు ఒక గదిలో కొందరు తీసుకున్నారు. కాళేశ్వరంలో జరిగింది అదే. CAG నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం రూ.1,47,427.41 కోట్లు దాటే అవకాశం ఉంది. అప్పట్లో CWCకి ఇచ్చిన అంచనా రూ.81,911.01 కోట్లు. ఇంకా పని పూర్తి కాలేదు. లక్షన్నర కోట్ల పైన పెట్టుబడి విస్తృత సంప్రదింపులు లేకుండా చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య. దానిని ఫలితంగానే దు:ఖం, నష్టం, అవినీతి, గుదిబండలు ప్రజలకు మిగిలాయి. రైతులకు, వ్యవసాయానికి తీరని నష్టం తెలంగాణాలో జరిగింది.

నీటి స్వావలంబన కోసం తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచింది. తెలంగాణా వచ్చింది. పదేండ్ల తరువాత వేల కోట్ల రూపాయల పెట్టుబడి తరువాత నీటి వనరుల స్వావలంబన కలగానే మిగిలింది. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో వివిధ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యతలలో నీటిపారుదల లేదు అంటూ, నీటిపారుదల రంగంలో "అస్థిర" ప్రణాళికల గురించి ఏరులుగా పారించిన విమర్శలు ఇప్పుడు కొత్త రూపం తీసుకున్నాయి.అప్పుడు చేసిన తప్పులను సరిదిద్ది సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి ఒక పారదర్శక నిర్ణయ వ్యవస్థ నిర్మాణం చేయకుండా అంతకంటే ఘోరంగా ప్రాజెక్ట్‌ను చేపట్టిన ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్ట్. నీళ్లకోసం రాజ్యం వచ్చింది. పాలకులను ప్రజలు మార్చారు. నీళ్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అనే కంటే దిగజారింది అని చెప్పవచ్చు.

పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో దాదాపు నీటిపారుదల ప్రాజెక్టులు వాటి ప్రణాళికలు, అందులో లోటుపాట్లు లోతుగా అధ్యయనం చేయలేదు. ప్రాజెక్టుల వలన కలిగే నిర్వాసిత సమస్యతో సహా పర్యావరణ, సామాజిక, భౌగోళిక, సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి సరైన సమాచారం సేకరించకుండా, ప్రభావిత అంశాల మీద అధ్యయనం లేకుండా చేపట్టడం ఘోర తప్పిదం. అందుకే అంచనాలు తప్పి, దుష్ఫలితాలు మిగులుతున్నాయి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిదేండ్లలో రిడిజైనింగ్, పునరుద్ధరణ, సంస్కరణలు, అద్భుతాలు అంటూ మొదలు పెట్టిన సాగునీటి ప్రాజెక్టులలో అధ్యయనం, లోతైన పరిశీలన, పారదర్శకత, జవాబుదారీతనం లేవు. గోదావరి ప్రాజెక్ట్‌కి నివేదికలు తయారు ఒక తంతుగా మారాయి అనడానికి ప్రధాన నిదర్శనం వాటి నిర్మాణ సమయంలో తరచూ చేసిన మార్పులు. 2016-17 బడ్జెట్‌లో నీటిపారుదల కోసం రూ.25వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ధైర్యంగా ప్రకటించినప్పటికీ, అప్పటి బడ్జెట్లో దాదాపు 25 శాతం ఉన్న ఈ ముఖ్యమైన అంశంపై రాష్ట్ర శాసనసభ ఒక్కనిమిషం కూడా చర్చించలేదు. ఆ తరువాత కాలంలో కూడా శాసనసభ బంగారు తెలంగాణకు నాందిగా చూపెట్టిన ప్రాజెక్ట్ గురించి చర్చించకపోవడం, ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయకపోవడం వలన ప్రస్తుత దుస్థితి దాపురించింది.

అప్పటికే ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై అయిన రూ.9వేల కోట్ల వ్యయం నిర్లక్ష్యం చేశారు. భారీపెట్టుబడులు ప్రజాధనంతో పెడుతున్నప్పుడు అటువంటి మౌలికసదుపాయాల సమగ్రత, సుస్థిరత, భవితవ్యానికి సంబంధించి సంపూర్ణ చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అప్పటి ముఖ్యమంత్రి ప్రాజెక్టుల మీద ఇచ్చిన ప్రజెంటేషన్ అనేక విషయాలు ప్రస్తావించలేదు. విద్యుత్ అవసరాలు, నిర్వహణ వ్యయం, పంటల విధానం మొదలైనవాటి గురించి ఆలోచించలేదు. ఆ ప్రెజెంటేషన్ కేవలం డిజైన్, కొన్ని సాంకేతిక అంశాలపై మాత్రమే కేంద్రీకతమైంది.ప్రజల భాగస్వామ్యంతో కూడిన సంపూర్ణ ప్రణాళిక రచనకు ప్రజాస్వామిక ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం అనేకులు ఆనాడే ఎత్తిచూపారు.

నీటిపారుదల ప్రాజెక్టులలో రైతుల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకం. ప్రణాళికా దశనుండి అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు, అందుబాటులోకి వచ్చే నీరు, విద్యుత్ ఉపయోగం సమర్థంగా ఉండడానికి తగిన పంటల విధానం ఉద్భవించడానికి రైతులతో సంప్రదింపులు చేసి ఉండాల్సింది. అది చేయలేదు. ప్రాజెక్టులు కొంత మేర పూర్తి కాగానే ఒకసారి వరి వేసుకోమని, ఇంకొకసారి వద్దని కేసీఆర్ పరస్పర విరుద్ధ పిలుపు ఇవ్వడంతో రైతులలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీటి వినియోగం గురించి సమగ్ర ప్రణాళికలు తయారుచేయలేదు. రైతులకు అసంపూర్ణ సమాచారం, అసందర్భంగా ఇచ్చి మోసం చేసింది. ముఖ్యమంత్రి పిలుపు మేరకు భారి ఎత్తున వరి వేసిన రైతులకు నిరాశే మిగిలింది.

ఇప్పటికైనా, ప్రస్తుత తెలంగాణా ప్రభుత్వం రైతులు, గుర్తించిన ఇతర ప్రాజెక్టు లబ్దిదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి, పారదర్శకంగా పరిస్థితి వివరించి, ఉన్న నీటిపారుదల వ్యవస్థను గరిష్టంగా ఉపయోగించే లక్ష్యంతో బహుళ-రంగాల అభివఅద్ధి విధాన ప్రణాళికను తయారు చేయాలి. విస్తృతమైన సంప్రదింపులు జరపాలి.కరువు, వరదల వల్ల నీటిలభ్యత తగ్గి తీవ్రమైన నీటిసంక్షోభానికి దారితీయవచ్చు. గ్లోబల్‌వార్మింగ్, వాతావరణ మార్పు వివిధ రూపాలలో వ్యక్తమవుతున్నందున, నీటిభద్రత సాధించడం అత్యవసరంగా మారింది. ఇది ఆహార భద్రతతో ముడిపడి ఉంటుంది. సమానత్వం, సామాజిక న్యాయం ఆదేశిక సూత్రాలుగా భావించే నీరు, ఆహార ఉపయోగ వ్యవస్థ చాలా కీలకంగా మారుతున్నది.జలవనరుల నిర్వహణలో అనేక సవాళ్లున్నాయి. విభిన్నమైన సంక్లిష్టమైన సమస్యలున్నాయి. మానవ వనరుల కొరత ఉన్నది. నిర్వహణ ఖర్చుల భారం ఉండనున్నది. చేపడుతున్న అభివృద్ధి వల్ల జల వనరులు మాయమవ్వడం, కలుషితం అవ్వడం చూస్తున్నాము. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకునేందుకు ఒక విధానం లేకపోవడంతో ఇష్టానుసారం ప్రభుత్వం చర్యలుంటున్నాయి.

రాజకీయ, పర్యావరణ, ఆర్థిక, సామాజిక, సాంకేతిక అంశాలను మిళితంచేసే నీటి(నదులు, వాగులు, చెరువులు, ప్రాజెక్టులు) నిర్వహణ వ్యవస్థ నిర్మాణానికి వినూత్న ఆలోచనలను ప్రేరేపించే సుపరిపాలన పద్ధతులు అవలంబించాలి. ప్రస్తుతం ఉపయోగిస్తున్న నీటివనరుల సంభావ్య అంచనాలు చాల పాతవి. భూవినియోగం, భూవిస్తీర్ణం, భూవినియోగ విధానంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. నీటి కొరత పెరుగుతున్నదని అధ్యయనాలు చెబుతున్నాయి. క్లైమేట్ చేంజ్ ప్రభావాన్ని తట్టుకునే నీటి వనరులను పెంపొందించాలి.ప్రస్తుత నీటివిధానాలను మూల్యాంకనం చేయాలి. ■



బరువు తగ్గనున్న బడి పుస్తకాలు

బడులకు వెళ్తున్న విద్యార్థుల స్కూల్ బ్యాగులు చూస్తుంటే తల్లిదండ్రులుగా మనకు చాలా బాధేస్తుంది. ప్రతిరోజు ఇన్ని పుస్తకాలు మోసుకుంటూ బడికి వెళ్లాలా, ఇవన్నీ ప్రతిరోజు వాడుతారా, కొన్ని పుస్తకాలు తగ్గించుకోండి అని తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాలను, విద్యార్థులను కోరుతున్న సందర్భాలను మనం చూస్తుంటాం.బ్యాగులో పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు పెట్టుకొని ప్రతి విద్యార్థి ఉదయం బడికి వెళ్తారు. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులతో పోల్చుకుంటే ప్రయివేటు బడులకి వెళ్లే విద్యార్థుల స్కూల్ బ్యాగుల బరువు ఎక్కువగా ఉంటుంది. బరువు గల పుస్తకాలను మోస్తూ విద్యార్థులు రెండు, మూడంతస్తులు ప్రతిరోజు ఎక్కాల్సి వస్తుంది. అధిక బరువు గల పుస్తకాలను మోస్తూ విద్యార్థులు శారీరక , మానసిక ఇబ్బందులకు గురవుతున్నారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటు న్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లతో కూడిన స్కూల్ బ్యాగ్ గరిష్ట బరువు 1,2 తరగతులకు 1.5 కిలోలకు మించ కూడదు. 3 నుండి 5 తరగతులకు 2-3 కిలోలు, 6, 7 తరగతులకు 4 కిలోలు, 8, 9 తరగతులకు 4.50 కిలోలు, పదో తరగతి విద్యార్థులకు 5 కిలోలు మాత్రమే ఉండాలి. కాని ప్రాథమిక స్థాయిలో 7 కిలోల నుంచి 15 కిలోల వరకు, హైస్కూల్ స్థాయిలో 19 కిలోల వరకు బరువున్న బ్యాగులను బడి పిల్లలు ప్రతిరోజు బడికి మోసుకెళ్తున్నారని సమాచారం. పుస్తకాల బరువు పెరగడంపై తల్లిదండ్రులు, డాక్టర్లు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావి వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన పభుత్వం పుస్తకాల బరువును తగ్గించే చర్యలు చేపట్టింది. లోపలి పేజీలకి 70 జిఎస్ఎం కాగితం, కవర్ పేజీలకి 200 జిఎస్ఎం మందం ఉండే కాగితం వాడి పాఠ్యపుస్తకాలు ప్రింట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల రాబోయే విద్యా సంవత్సరంలో పుస్తకాల బరువు తగ్గనుంది.

రాష్ట్రంలో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు 58,98,686 మంది విద్యార్థులు చదువు తున్నారు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తుంది, ప్రయివేటు బడుల్లో చదివేవారు మాత్రం మార్కెట్లో పాఠ్య పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు ప్రభుత్వ బడుల్లో ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలే వాడాలి, ప్రయివేటు బడుల్లో ప్రభుత్వం రూపొందించిన పాఠ్యపుస్తకాలు కాకుండా ప్రయివేటుగా రూపొందించిన పాఠ్యపుస్తకాలు వాడుతున్నారు.ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేసే ప్రభుత్వ ప్రయివేటు బడుల్లో ప్రభుత్వం ఇచ్చిన సిలబస్‌ని తప్పనిసరిగా చదవాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలే వాడాల్సి ఉంటుంది. రాబోయే విద్యా సంవత్సరం 1.90 కోట్ల పాఠ్య పుస్త కాలు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయ నుందని అంచనా. పాఠ్య పుస్తకాల బరువు పెరగడా నికి ప్రధాన కారణం పుస్తకాలు తయారీలో మందం కాగితం వాడడమే.లోపలి పేజీల్లో 90 జిఎస్ఎం (గ్రామ్ ఫర్ స్క్వేర్ మీటర్), కవర్ పేజీలకు 220 జిఎస్ఎం కాగితాన్ని ఇప్పటి వరకు వాడుతు న్నారు. ఇలా కాగితం అందం పెంచడం వల్ల సుమారుగా ఒక్కొక్క తరగతికి ఒక కిలోగ్రామ్ వరకు బరువు పెరిగింది. పైగా ప్రభుత్వానికి రూ.50 కోట్ల అదనపు భారం.

ప్రస్తుతం ఒకటో తరగతి విద్యార్థి పాఠ్య పుస్తకాలు బరువు 1.991 కి.గ్రా ,5 వ తరగతి పార్టీ పుస్తకాల బరువు 2.253 కి.గ్రా,10 వ తరగతి 5.373 కి.గ్రాలుండగా, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల వచ్చే విద్యా సంవత్సరంలో నూతన పాఠ్యపుస్తకాల బరువు ఒకటవ తర గతికి 1.408 కి.గ్రా, ఐదో తరగతి కి 1.759 కి.గ్రా, పదవ తరగతి కి 4.19 కి.గ్రా లుగా ఉండనున్నాయి.ప్రభుత్వ నిర్ణయం వల్ల విద్యా ర్థులకు పుస్తకాల బరువు 25శాతం నుంచి 30శాతానికి తగ్గనుంది. 3వేల మెట్రిక్ టన్నుల పేపర్ వినియోగం కూడా ఆదా అవనుంది. గతేడాది11వేల మెట్రిక్ టన్నుల పేపర్ వాడగా, ఈసారి 8వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వాడనున్నారు. తక్కువ పేపర్ వాడడం వల్ల పర్యావరణానికి కూడా మేలు. ప్రభుత్వం ఇంకా ప్రతిరోజు అన్ని పాఠ్యపుస్తకాలు కాకుండా రోజువారిగా కొన్ని పాఠ్య పుస్తకాలు ఉండేలా ప్రణాళికలు రూపొందించి అమలుచేయాలి. ప్రాథమిక స్థాయిలో ప్రభుత్వ బడుల్లో మాదిరిగా ప్రయివేటు బడుల్లో కూడా ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలే ఉపయోగించేలా చర్యలు తీసుకుంటే ప్రయివేటు బడుల్లో చదివే విద్యార్థుల స్కూల్ బ్యాగుల బరువు మరింత తగ్గే అవకాశం ఉంటుంది.

- పాకాల శంకర్ గౌడ్,
9848377734.

దేశానికి ప్రత్యామ్నాయ విద్య ఎందుకు?

నూతన జాతీయ విద్యా విధానం భారతదేశ భవిష్యత్ నిర్మాణానికి తొలి అడుగు అని ప్రధాని మోడీ అంటున్నారు. ఇప్పటివరకు 'ఏం ఆలోచించాలి?' అనే విషయంపైననే దృష్టి పెట్టారని, తాజా ఎన్ఈపీ 'ఎలా ఆలోచించాలి? అనే విషయానికి ప్రాధాన్యత ఇస్తుందని మోడీ ఎన్ఈపీ గురించి గొప్పగా చెపుతున్నారు. ఇంత గొప్ప విద్యా విధానంపై పార్లమెంటులో ఎందుకు చర్చించలేదనేది ప్రశ్నకు సమాధానం లేదు? అయితే ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఎన్ఈపిని అసలు అమలు చేయమని బహిరంగంగానే ప్రకటించాయి. తమిళనాడు ప్రభుత్వం ఏకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేసింది. బీజేపీయేతర రాష్ట్రాలు కర్నాటక, కేరళ, బెంగాల్ ఎన్ఈపిని వ్యతిరేకిస్తున్నాయి. వీటికి గల కారణాలు తెలిస్తే ఎన్ఈపి వెనుకున్న అసలు ఎజెండా మనకు అర్థమవుతుంది..



ఆర్ఎల్ మూర్తి
8247672658

ఈ విద్యా విధానం ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కస్తూరి రంగాన్ కమిటీ సిఫార్స్ చేసింది.2020 జూలై 29 నుండి ఈ విద్య విధానం అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి మండలి ప్రకటించింది. అప్పటి నుంచి కేంద్ర విద్యశాఖ నుండి ఎన్ఈపి నీ అమలు చేయాలని అన్ని రాష్ట్రాల మీద ఒత్తిడి తెస్తోంది. 1976లో 42వ రాజ్యాంగ సవరణతో విద్య కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలోకి చేర్చారు. అయితే ఈ విద్యా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా అమలు చేయాలని రాష్ట్రాల మీద బలవంతంగా రుద్దుతున్నారు. ఈ విధానంలో ప్రధానమంత్రి నేతృత్వంలో గల రాష్ట్రీయ శిక్ష అయోగ్ (ఆర్ఎస్ఎ) కింద స్థానిక యూనిట్స్‌గా రాష్ట్రాలు పని చేయాల్సి ఉంటుంది.దీంతో రాష్ట్రాలకు తమ అనుకూలంగా నిర్ణయించుకునే వెసులుబాటు, స్వతంత్రత ఉండదు. వైవిధ్య భరితమైన దేశంలో సిలబస్ నిర్వహణలో, పరీక్షల తయారీలో వివిధ సాంస్కృతిక జీవన విధానం ప్రతిబింబించేటట్లు విద్య ఉండాలి. కానీ అది ఇందులో కొరవడుతోంది.ఈ విద్యా విధానం అమలు చేయని రాష్ట్రాలకు నిధుల కోత పెడుతామంటోంది. స్వయం ప్రతిపత్తి కలిగిన యూజీసీ లాంటి సంస్థలు రేపు ఉండవు గనుక బీజేపీ పాలిత రాష్ట్రాల పట్ల చూపే ప్రేమ ఇతర రాష్ట్రాలపై ఉండదనేది సుస్పష్టం. రాజ్యాంగం ప్రీయంబుల్‌లో పేర్కొన్న లౌకిక, సామ్యవాద అంశాలకు ఈ విద్యావిధానంలో ఎక్కడ తావులేదు. దీన్ని బట్టి ఈ విద్యావిధానం రాజ్యాంగ స్ఫూర్తి తేటతెల్లమవుతుంది.

సామాజిక న్యాయానికి చోటేది?

మొత్తం ఎన్ఇపిలో సామాజిక న్యాయాన్ని గురించి ఎటువంటి ప్రస్తావన చేయలేదు.సమాజంలో అట్టడుగున ఉన్నవారు చదువు నేర్చుకుని, నైపుణ్యాన్ని సాధించి ఆర్థికంగా, సామాజికంగా పైస్థాయికి చేరుకోడానికి కుల వ్యవస్థలోని ఆధిపత్య స్వభావం, పితృస్వామ్య భావజాలంలోని ఆంక్షలు కారణాలుగా ఉన్నాయి. ఇవి ఏవిధంగా ఆటంకంగా వ్యవహరించాయో ఎన్ఇపి వీటిని పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమైందని చెప్పవచ్చు.. ఈ వివక్షతను, అణచివేతను నిర్మూలించాలన్న అంశం కానీ రిజర్వేషన్ల విధానం గురించి ఎక్కడ పేర్కొనలేదు. సమాజంలో శతాబ్దాల తరబడి వివక్షతను ఎదుర్కొంటూ అవకాశాలకు దూరంగా నెట్టి వేయబడిన వర్గాలు, మహిళలు, మైనార్టీలు గిరిజన తెగల విద్యార్థులు ఇతరులతో సమాన స్థాయికి ఎదగాలంటే వీరికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వలన సాధ్యమవుతుందనేది వాస్తవం.ఇది మన రాజ్యాంగం కల్పించిన హక్కు.ఇంత కీలకమైన అంశాన్ని ఎన్ఈపి పట్టించుకోలేదంటేనే ఆ వర్గాల పట్ల ప్రభుత్వ నైజాన్ని అర్థం చేసుకోవచ్చు.ఈ విద్యావిధానం అమలుతో సామజిక వెనకబాటు గురైన వర్గాల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకమే?

కులవృత్తులకే పరిమితమా?

వృత్తి విద్యా పేరుతో కుల వృత్తులను పాఠశాల విద్యలో ప్రవేశపెట్టనున్నారు. ఈ కులవృత్తుల్ని ప్రోత్సహించడం అంటే తిరిగి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడమే అవుతుంది. ఆరోవతరగతి నుంచి వృత్తి విద్యా కోర్సులు అమలు చేయనున్నారు.శాస్త్రీయ దృక్పథం, విమర్శనాత్మక దృష్టి, సృజనాత్మకత వంటి ధోరణులను పెంపొందించే బదులు తక్కువ వేతనాలకే పనిచేసే కార్మికులను తయారు చేయడానికి రేపు ఒకేషనల్ కోర్సుల పేర వృత్తి విద్యలను నేర్పుతారు. మన దేశంలో పేదరికం, సామజిక వివక్షత వలన విద్యను కింది వర్గాలు దూరమయ్యారు.



ఈ విద్యా విధానం అమల్లో జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయిస్తామని చెప్తున్నారు.ఇది మంచి నిర్ణయమే కానీ ఈ పదేండ్లలో నాలుగు శాతం కూడా నిధులు కేటాయించలేనివారు రేపు ఆరు శాతం కేటాయించడం సాధ్యమా? దీనిలో పిలంత్రపిక్ సంస్థల పేరిట నిధులు కేటాయించి ప్రభుత్వ అనుకూల భావజాలాన్నీ, మూఢవిశ్వాసాలు విద్యలో పెంచి పోషించనున్నారు. ముఖ్యంగా సామ్రాజ్యవాద దేశాలకు మన మేధస్సును తాకట్టుపెట్టే లాగా ఉంది. విదేశీ విశ్వవిద్యాలయాలకు ఉన్నత విద్యను వ్యాపారం చేసుకునేలా రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలకనున్నది ఎన్ఈపి. అందుకే ఈ దేశానికి ఆధునిక ప్రత్యామ్నాయ విద్య కావాలి. తిరోగమన, సనాతన,మనుధర్మ విద్యా విధానం పోవాలి. అందుకు మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలి.

ఇప్పుడిప్పుడే ఉన్నతవిద్య వైపు అడుగులు వేస్తున్నారు. దేశంలో ఉన్నత విద్యా చదువుతున్నా వారు కేవలం 36శాతం మాత్రమే.స్కూల్ ఎడ్యుకేషన్‌లో వృత్తి విద్యా అమలు చేస్తే ఉన్నత విద్యను చదివే వారి సంఖ్య మరింత తగ్గనున్నది. కులవృత్తులు నేర్పి సర్టిఫికెట్ ఇస్తామని చెబుతుంది.వృత్తి నేర్చుకొన్న విద్యార్థులు ఉపాధి కోసం మార్కెట్‌బాట పడతరనేది వాస్తవం. బాల కార్మికుల చట్టాలు అమలులో ఉన్నా కూడా బాలలు కార్మికులుగా మగ్గుతున్నారు.రేపు ఇది అమలైతే వారి బంగారు భవిష్యత్తు మరింత బుగ్గిపాలు కానున్నది.

పరిశోధనకు సంకెళ్లు

ఈ నూతన జాతీయ విద్యా విధానంలో (ఎన్.ఆర్.ఎఫ్) నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ పేరుతో పరిశోధనలను నియంత్రించనున్నది. పరిశోధనలు చేయాలంటే ఎన్.ఆర్.ఎఫ్ సూచనలకు అనుగుణంగా చేయాల్సిందే. వాటికి మాత్రమే గుర్తింపు ఇస్తుంది ఫెలోషిప్ సౌకర్యాన్ని కల్పిస్తుంది. ఈ ఎన్ఆర్ఎఫ్ కూడా (రాష్ట్రీయ శిక్ష అయోగ్)ఆర్ఎస్ఏకు జాతీయ సంస్థగా పనిచేస్తుంది. ఇది సామాజిక పరిశోధనల కన్నా వాణిజ్యపరమైన పరిశోధనకు ప్రాధాన్యతను ఇస్తుంది. ఇప్పటికే దేశంలో పరిశోధన విద్య ప్రోత్సాహకాన్ని తగ్గించింది. దీని వలన మన రాష్ట్ర విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో పాటు ఎన్ఈపిలో భాగంగా దేశవ్యాప్తంగా ఎంపిల్ కోర్స్ రద్దు చేశారు.శాస్త్రీయ దృక్పథం లేని కోర్సులులో పరిశోధనకు పెద్దపీట వేయనున్నారు.ఇప్పటికే యోగా, జ్యోతిష్యం, వాస్తు శాస్త్రం, కర్మశాస్త్రం, భూత వైద్యశాస్త్రాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు.

ఈ విద్యా విధానం మాతృభాషలో విద్యాబోధన ప్రాధాన్యత గురించి తెలపలేదు. అంతేకాక అదనంగా ఒక ప్రాచీన భాషను అంటే సంస్కృతంను ఉన్నత విద్య దశతో సహా అన్ని స్థాయిలలోనూ నేర్చుకోవాలని నిర్దేశించింది. సంస్కృతానికి పెద్దపీట వేసి ఇతర ప్రాచీన భాషలైన తమిళం, పాళీ, పర్షియన్ భాషలను చిన్న చూపు చూసింది. ఇతర దేశాల భాషలను సైతం నేర్చుకోవాలని చెప్పి ఫ్రెంచి, జపనీస్, కొరియన్, వంటి భాషలను ప్రస్తావించిన ఎన్ఇపి ఈ దేశ భాష ఉర్దూను, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ గురించి పక్కనబెట్టింది.

దీంతోపాటు ఎన్‌టిఎ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) పేరుతో జాతీయస్థాయి అర్హత పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థకు హేతుబద్ధత లేదనేది వాస్తవం. దీని నిర్వహణ, పరీక్ష పాత్రల తయారీలో జవాబుదారీతనం లేదనేది కనపడింది. ఈ విద్యా విధానం అమల్లో జీడీపీలో ఆరు శాతం నిధులు కేటాయిస్తామని చెప్తున్నారు.ఇది మంచి నిర్ణయమే కానీ ఈ పదేండ్లలో నాలుగు శాతం కూడా నిధులు కేటాయించలేనివారు రేపు ఆరు శాతం కేటాయించడం సాధ్యమా? దీనిలో పిలంత్రపిక్ సంస్థల పేరిట నిధులు కేటాయించి ప్రభుత్వ అనుకూల భావజాలాన్నీ, మూఢవిశ్వాసాలు విద్యలో పెంచి పోషించనున్నారు. ముఖ్యంగా సామ్రాజ్య వాద దేశాలకు మన మేధస్సును తాకట్టుపెట్టే లాగా ఉంది. విదేశీ విశ్వవిద్యాలయాలకు ఉన్నత విద్యను వ్యాపారం చేసుకునేలా రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలకనున్నది ఎన్ఈపి. అందుకే ఈ దేశానికి ఆధునిక ప్రత్యామ్నాయ విద్య కావాలి. తిరోగమన, సనాతన, మనుధర్మ విద్యా విధానం పోవాలి. అందుకు మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలి. ■

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఖమ్మం

గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com

ఆర్జేసీ కృష్ణ తనయ దంపతులను ఆశీర్వదించిన కేసీఆర్

నవతెలంగాణ-ఖమ్మం



కొత్తగా పెళ్లైన నూతన దంపతులను గులాబీ బాస్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసారా ఆశీర్వదించారు. ఇటీవల వివాహం జరిగిన ఆర్జేసీ కృష్ణ కుమార్తె ధాత్రి దంపతులకు కేసీఆర్ వివాహ శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపేందుకు కృష్ణ దంపతులతో పాటు నూతన వధూవరులు సైతం బుధవారం హైదరాబాద్ లోని ఆమె నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా కవితకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నూతన వధూవరులకు కేసీఆర్ తో పాటు కవిత కూడా వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మర్యాద పూర్వకంగా ఇంటికి వచ్చిన కృష్ణతో పాటు ఆయన కుమార్తె దంపతులకు కూడా కేసీఆర్ పట్టు వస్త్రాలు పెట్టి ఘనంగా సత్కరించారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-బోనకల్



మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో వినోద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా పాలన కోసం ఏర్పాటు చేసిన మండల పరిషత్ కార్యాలయంలోనే హెల్ప్ డెస్క్ ను ఆయన పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో చేతి పంపులు ఎన్ని ఉన్నాయి? ఎన్ని పని చేస్తున్నాయి, ఎన్ని పనిచేయటం లేదు అనే వివరాలను కూడా ఆయన పరిశీలించారు. ఇందుకు సంబంధించిన రికార్డులను ఆయనకు ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రమణ్య శాస్త్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ సీఈఓగా అధికార బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి బోనకల్ మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యాలయ రికార్డులు నిర్వహణ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. హెల్ప్ డెస్క్ కోసం వచ్చిన వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని, ఎంపీడీవో లకావత్ రాజును ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి హామీ చట్టం అమలుపై ఈజీఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ చట్టం పనులు చూపించాలని ఆదేశించారు. ఆయన వెంట మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ తన్నీరు నరేంద్ర, ఈజీఎస్ ఏపీవో బసవోజు కృష్ణకుమారి, ఈసీ బండి సత్యనారాయణ, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు ఉన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం 57వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎం.రఫీదా బేగం ముస్తఫా ఆధ్వర్యంలో డివిజన్‌లో కళ్యాణలక్ష్మి చెక్‌ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కాటమనేని రమేష్, డివిజన్ అధ్యక్షులు దేవెళ్ల ప్రసాద్, డివిజన్ సెక్రటరీ బట్టు స్టాలిన్, వైస్ ప్రెసిడెంట్ సుభాని, మౌలాలి, శ్రవంత్ మలేష్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల కేమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో సీపిజెట్-2024 బుధవారం ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థుల కోసం ఉచిత ప్రవేశ పరీక్షా శిక్షణా తరగతులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం స్ఫూర్తితో భావి జీవితాన్ని ప్రణాళికాబద్ధంగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ వి.శాంతికుమార్, అటానమస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.సుబ్రమణ్యం, శిక్షణా తరగతుల కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.బాలక్రిష్ణ, ఎం.మహేష్, భద్రు, హర్షవర్ధిని తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-ఖమ్మం

తొలి తెలుగు మహిళా కవియిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా దరిపల్లి వీరబాబు ఆధ్వర్యంలో ఖమ్మంలోని మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమంలో కుమ్మరి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలో సాధారణ ప్రజలకు అర్థమయ్యే విధంగా మొల్లమాంబ రాశారని, మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వివక్షతకు వ్యతిరేకంగా తన రచనలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సిలివేరు జనార్ధన్, రిటైర్డ్ ఎస్పీ గుమ్మడిదల్ల సుబ్బారావు, దునుకు వేలాద్రి, దరిపెల్లి శ్రీనివాస్, కుదురుపాక నరసయ్య, కుడారపు సూరిబాబు, కొత్తపల్లి చలపతిరావు, తీగుళ్ల వెంకటరమణ, తొర్లికొండ నరసింహారావు, గుడిమెట్ల రజిత, దరిపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) నేత దివంగత పుల్లారావుకు మెచ్చా నివాళులు

నవతెలంగాణ-సత్తుపల్లి

అనారోగ్యంతో ఇటీవల మరణించిన సత్తుపల్లి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దివంగత మోరంపూడి పుల్లారావు కుటుంబ సభ్యులను బుధవారం అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పరామర్శించారు. పుల్లారావు చిత్రపటానికి పూలుజల్లి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. మరణానికి గల కారణాలను పుల్లారావు కుమారుడు వెంకట్రావును అడిగి తెలుసుకున్నారు. పుల్లారావుతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. పీడిత ప్రజల పక్షాన పుల్లారావు నాలుగు దశాబ్దాల క్రితం నుంచి నిర్వహించిన పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేశారు. పుల్లారావు లేనిలోటు ఒక్క సీపీఐ(ఎం) పార్టీకే కాదని పీడిత ప్రజలకూ లోటని మెచ్చా అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొంతు శ్రీనివాసరావు, సత్తుపల్లి, దమ్మపేట మండలాల సీపీఐ(ఎం) నాయకులు దొడ్డా లక్ష్మినారాయణ, మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, మోరంపూడి శ్రీనివాసరావు, మోరంపూడి వెంకటేశ్వరరావు, రావుల రాజబాబు, చావా రమేశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర క్యాబినెట్‌లో భట్టినే నెంబర్ 2

భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మధిర

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర క్యాబినెట్లో చాలా పవర్ ఫుల్ అని, ఆయనే నెంబర్ 2 అని భారీ సాగు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి మధిరలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్ఎస్పి సాగునీటి కాలువలకు చివరి ఆయకట్టు ఎర్రుపాలెం, మధిర మండలాలకు ఇప్పటివరకు జోన్ 3 నుంచి సాగు నీరు సరఫరా అవుతున్న క్రమంలో చివరి ఆయకట్టుకు నీరు అందని పరిస్థితి ఉన్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు రైతులు చేసిన విజ్ఞప్తి మేరకు జోన్ 3ని జోన్ 2 లోకి మారుస్తూ అధికారికంగా ఈరోజు నుంచే ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంతో పాటు మధిరలో కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.

అతను ఓ పార్టీకి మండల నాయకుడు.. ఆ మండలంలో అంతా తన కను సైగలతోనే జరగాలంటాడు.. మొగుడు పెళ్ళాల పంచాయితీల దగ్గర నుంచి.. మూలన కూర్చున్న ముసలమ్మ సమస్యల వరకూ తానే పరిష్కరిస్తానంటాడు.. తనకు తెలియకుండా మండలంలో ఏమి జరగరాదంటాడు.. ముగ్గురు అమాత్యులకు తానే ప్రధాన అనుచరుడినని, ఇక్కడ ఏం జరిగినా.. తనకు తెలిసే జరగాలని.. షాడో ఇజాన్ని ప్రదర్శిస్తుంటాడు.. అంతే కాకుండా తన కుమారుడు పోలీస్ శాఖలో సీఐ కావడంతో.. అతడి పేరుతోనూ సామాన్యులను బెదిరింపులకు గురిచేస్తుంటాడు.. దీంతో ఈ మండల నాయకుడి వ్యవహారం అధికార పార్టీ నాయకులకు తలనొప్పులు తెచ్చిపెడుతోంది..

- కౌంటర్ తెరిచిన మండల నాయకుడు
- అమాత్యులకు ప్రధాన అనుచరుడట..!
- ఖాకీ ఉద్యోగం చేస్తున్న కొడుకు పేరుతోనూ దందాలు..!
- భూ లావాదేవీలు, మొగుడు పెళ్ళాల పంచాయితీలు.. చేస్తానంటూ ప్రచారం..
- రఘునాథపాలెం మండలంలో అధికార ప్రజాప్రతినిధులకు తలనొప్పిగా మారిన మండల నాయకుని వ్యవహారం

ఖల్‌నాయక్..!



నవతెలంగాణ-ఖమ్మం

రఘునాథపాలెం మండలంలో గత కొంతకాలంగా ఓ నాయకుడు వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నష్టం చేకూరే దిశగా మారిందని చర్చ సాగుతోంది. మండలంలో చిన్నాచితకా పంచాయతీలు మొదలుకొని, మొగుడు పెళ్ళాల పంచాయితీలు, భూ తగాదాలు, పార్టనర్ షిప్ వ్యాపార లావాదేవీల్లో తల దూర్చడం తను చెప్పినట్టే వినాలని కొందరు అనుచరులను వెనకేసుకుని బాధితులపై ఒత్తిడికి గురి చేయడం చేయడం అతని నైజంగా మారింది.

గత ప్రభుత్వం శివాయిగూడెం, పువ్వాడ ఉదయ నగర్, కెసిఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో పేదలకు పట్టాలు జారీ చేసింది. కొందరు పేదలు స్థానికంగా నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు. మరికొందరు తమ ఆర్థిక అవసరాలకు తమ పేరుతో మంజూరైన పట్టాలను వేరొకరికి విక్రయించుకుని వెళ్లిపోయారు. దీంతో ఆ పట్టా కొనుగోలు చేసుకున్న మధ్యతరగతి, పేద ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివాసం ఏర్పరచుకుని నాలుగు, ఐదు ఏండ్లుగా అక్కడ నివాసం ఉంటున్న వారిని ఇప్పుడు ఈ పట్టా మీకు మంజూరి కాలేదు, వేరొకరికి మంజూరు అయింది. మీరు ఇక్కడ నివాసం ఉండడానికి వీలు లేదు. మీపై అసలు పట్టా పొందిన వారితో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయిస్తాం.. మీరు ఏర్పరచుకున్న నివాసం ఖాళీ చేయండి.. లేదా నేను చెప్పినట్టు నడుచుకోండి అంటూ ఈ మండల నాయకుడు ఇటీవల కొంతకాలంగా అధికార పార్టీ పేరు చెప్పుకొని సెటిల్మెంట్లకు పాల్పడుతున్నట్లు కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నిర్వహించే వారందరూ తనకు నజరాణాలు ఇవ్వాలని హుకుం జారీ చేస్తున్నాడు. తన అనుమతి లేకుండా ప్రభుత్వ అనుమతులు రావంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నాడు.

తన పరిధిలోని పోలీస్ స్టేషన్, సబ్ డివిజన్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తాను చెప్పినట్లు నడుచుకుంటారని, తాను ఎవరిపైనైనా ఫిర్యాదులు చేయించి కేసులు నమోదు చేయిస్తానంటూ ప్రగల్భాలు పలుకు పడుతుంటాడు.

కుమారుడి పేరుతోనూ దందాలు..

రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్న సదరు మండల నాయకుడు తన కుమారుడి పేరు చెప్పి దందాలకు పాల్పడుతున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీస్ శాఖలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇతని కుమారుడు నిజాయితీగా సమర్థవంతంగానే అతని పని అతను చేసుకుంటున్నా.. కుమారుడు పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడడం మండలంలో తీవ్ర చర్చ సాగుతోంది.. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పట్టు ఉన్న సదరు మండల నాయకుడు ఆ

దందాలు.. సెటిల్‌మెంట్లు

మండలంలో భూ లావాదేవీల్లో వేలు పెట్టి సెటిల్మెంట్లు చేస్తానంటూ.. మధ్యవర్తిగా తాను చెప్పింది వినాలంటూ రియల్టర్లను బెదిరిస్తున్నాడు. కొన్నేళ్ల క్రితం విక్రయించిన భూములకు, పత్రాలు సరిగా లేవని, వారసులకు చెప్పలేదని, కొన్ని గిరిజనుల ఆధీనంలో ఉన్నాయి అంటూ మెలికలు పెట్టడం, తాను సెటిల్మెంట్లు చేస్తానంటూ.. తాను చెప్పింది వినాల్సిందేనని గత కొంతకాలంగా మండలంలో హల్ చల్ చేస్తున్నాడు. ఏదేమైనా నూతన ప్రభుత్వంలో సామాన్యులకు అండగా ఉండే నాయకులనే ప్రజలు కోరుకుంటున్నారు గాని.. అధికార పార్టీ నాయకుల అండదండలు తనకున్నాయని తను చెప్పిందే వినాలని వింత పోకడలు పోతున్న ఇలాంటి చిన్నాచితక నాయకుల వల్ల ఎన్నికల వేళ తీరని నష్టం జరుగుతుందని ఆ మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల ఇతడు నిర్వహించిన సెటిల్మెంట్ల వ్యవహారంపై ఖాకీలు కూపి లాగితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- మంత్రులు పొంగులేటి, తుమ్మల

నవతెలంగాణ-తిరుమలాయపాలెం

రాష్ట్రంలో ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలో 19 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే అన్ని రంగాల్లో మనం ముందుంటామని, వారి ఆర్థిక అభివృద్ధి కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, త్వరలో వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు ఇవ్వబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడా మంగీలాల్ నాయక్, పాలేరు డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ, రామ సహాయం నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మద్దినేని మధు, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో శేషాద్రి, డిప్యూటీ తహసీల్దార్ నరసింహారావు ,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వీరయ్య, లహరి వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నా భూమిని కాపాడాలంటూ మంత్రికి బాధితురాలు విన్నపం

భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మరదలుకి చెందిన భూమిని సొంత బావ, కాజేసేందుకు ఇబ్బందులు గురిచేస్తున్నారని ఎర్రగడ్డ గ్రామానికి చెందిన చీమ వీరమ్మ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సమస్యను వివరించారు. వెంటనే ఆయన స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

అభివృద్ధి పనులకు పొంగులేటి శంకుస్థాపన

కూసుమంచి : మండలంలోని పలు గ్రామాలలో బుధవారం పలు అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. నాయకన్ గూడెంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి, గట్టుసింగారంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి,, చేగొమ్మలో రూ.18 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చౌటపల్లిలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ వీరారెడ్డి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

90 రోజుల్లోనే హామీలు నెరవేర్చాం

- పేదలకు మేలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి
- రూ.1.18 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-కల్లూరు

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 90 రోజుల్లోనే అమల్లోకి తేవటం ఇది కాంగ్రెస్ పార్టీ ఘనత అని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం మండలంలో పలు గ్రామాల్లో రూ.1.18 కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేకి ప్రజలు ఘన స్వాగతం పలికారు. లింగాల 30 లక్షలు, ఎర్ర బోయినపల్లి 20 లక్షలు, పెద్ద కోరుకొండి 10 లక్షలు, తాళ్లూరు 15 లక్షలు, చిన్న కోరుకొండి 25 లక్షలు, తెలగారం 8 లక్షలు, మర్లపాడు 5 లక్షలు, కిష్టయ్య బంజర 5 లక్షలతో ఆయా గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనేదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎండాకాలంలో ఎక్కడ మంచినీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని నిధులు తెచ్చి ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌జెఈ వెంకటేశ్వరరావు, గ్రామాల ప్రత్యేక అధికారులు, డిప్యూటీ తహసీల్దార్ జంగా బాబ్జి ప్రసాద్, ఎల్‌పిఓ ప్రభాకర్, ఎన్ఎస్‌పి ఏఈ రవిచంద్ర, ఏసిడిపిఓ రత్నమ్మ, కాంగ్రెస్ పార్టీ



నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్న రామకృష్ణ, మండల నాయకులు పసుమర్తి చందర్రావు, ఏనుగు సత్యంబాబు, మాదిరాజు అన్నవరాజు, తోటకూర శేషగిరిరావు, నారపరెడ్డి, పోట్రు శ్రీనివాసరావు, శివకుమార్, బత్తుల రాము, వీరబాబు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రులు శంకుస్థాపన

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం నగరంలో రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గ్రంథాలయ నూతన భవన నిర్మాణ పనులకు బుధవారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వం మీ వద్దకే ప్రజా పాలనను తీసుకొచ్చామని అన్నారు. ఆనాడు..సోనియా గాంధీ చెప్పినట్లు ఇది పేదవాడి ప్రభుత్వం. వారి కష్టాలు తీర్చేలా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. మా ప్రభుత్వం వచ్చాక మూడు నెలల్లోనే 31 వేల ఉద్యోగాలు ఇచ్చామని, యుద్ధ ప్రాతిపదికన గ్రూప్ 1నుంచి గ్రూప్ 4 వరకు నోటిఫికేషన్లు పిలిచామన్నారు. డీఎస్సీలో 2008లో అర్హులైన వారికి గత ప్రభుత్వం మొండి చేయి చూపిందని, మేం వారందరినీ ప్రభుత్వ



ఉద్యోగస్తులుగా అతి త్వరలో ఆర్డర్ ఇవ్వబోతున్నామని అన్నారు. ఎమ్మెల్యేను ప్రజలు తేలికగా, నేరుగా కలుసుకోవచ్చు. ముఖ్యమంత్రిని కూడా నేరుగా వెళ్లి కలవచ్చు. ప్రజా ప్రభుత్వంలో మా పాలన అలా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకే దిక్కుండేది కాదని, ఇక సామాన్యుల సంగతి అంతే అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ,మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు మురళి, కర్నాటి కృష్ణ, నాయకులు సాధు రమేష్ రెడ్డి, బాలసాని లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సందడిగా 'బ్లూమింగ్ మైండ్స్' సెంట్రల్ స్కూల్ వార్షికోత్సవం

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నగరం బల్లేపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్ వార్షికోత్సవ వేడుక బుధవారం సందడి సందడిగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవిన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం పలు సూచనలు చేశారు. పిల్లల చదువులో తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. చదువుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ఉత్తమ విద్యార్థులుగా రాణించగలుగుతారన్నారు. క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని విద్యార్థులకు సూచించారు. సువిశాల ప్రాంగణంలో పాఠశాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్న యాజమాన్యాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించి తల్లిదండ్రుల ఆశలు వమ్ము కాకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. డీజే టిల్లు, వంటి పాఠశాలకు సభీకులు సైతం కేరింతలు పెట్టారు. పాఠశాలలలో పలు రంగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ 11వ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ నవీన్ యాదవ్, పాఠశాల చైర్మన్ భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కరస్పాండెంట్ పీ అశోక్ రెడ్డి , ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ జీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

నవతెలంగాణ -ఎర్రుపాలెం



ధరణి పోర్టల్ ద్వారా పరిష్కరించవలసిన పెండింగులో ఉన్న రైతుల భూములకు సంబంధించిన దరఖాస్తుల ను త్వరత గతిన పరిష్కారం చేయాలని జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. తహశీల్దార్ మన్నె ఉషా శారదతో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. మండలంలో 200 దరఖాస్తులు ధరణిలో పెండింగులో ఉన్నాయని, 50 దరఖాస్తులు మాత్రమే పూర్తి స్థాయిలో పరిశీలించామని, మిగిలిన 150 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు. మిగిలిన పెండింగు దరఖాస్తులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ద రఖాస్తుల పరిశీలనలో రికార్డులు ముఖ్యమని ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తుకు ఇసి వుండాలన్నారు. లింక్ డాక్యుమెంట్లు పరిశీలించాలన్నారు. తొలగింపు ఉత్తర్వులకు డాక్యుమెంట్లు, స్పీకింగ్ ఆర్డర్లు, వివరణలతో సమర్పించాలన్నారు. టీఎం-33 మాడ్యూల్ కు సంభం దించి దరఖాస్తులు మొదటగా పరిష్కరించాలని, మాడ్యూళ్ల ప్రకారం దరఖాస్తుల పరిష్కారం సులువవు తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టండి

నవతెలంగాణ-సత్తుపల్లి

ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో బొగ్గు క్వారీలో పనిచేసే కార్మికుల ఆరోగ్య సంరక్షణకు తగిన ఏర్పాట్లు చేయాలని ఐఎన్‌టీయూసీ నాయకులు బుధవారం జేవీఆర్‌ఓసీ మేనేజర్ నరసింహారావుకు వినతిపత్రం అందించారు. ఓసీలో పనిచేసే ఉద్యోగుల కోసం క్వారీలో షెల్టర్లు ఏర్పాటు చేసి మంచినీళ్ల సౌకర్యాం ఏర్పాటు చేయాలన్నారు. వర్క్‌షాప్ డంపర్ సెక్షన్‌లో వాటర్ కూలర్ ఏర్పాటు ఉండాలన్నారు. హెచ్ఈఎంఎం సెక్షన్‌లో డంపర్లు, శావల్స్, ల్యాడర్ హ్యాండిల్స్, క్లాత్ ఏర్పాటు చేయాలన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
గురువారం మార్చి 14, 2024 www.navatelangana.com



తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి : సీఈవో

నవతెలంగాణ-ఎర్రుపాలెం

వేసవి కాలం సమీపిస్తుండటంతో గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా సమస్యలు తలెత్తకుండా చూడాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వినోద్, ఎంపీఓ గంధం శ్రీలక్ష్మిని ఆదేశించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు సంబంధించి లబ్ధిదారులు ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తులను హెల్ప్‌డెస్క్‌లో ఏ విధంగా దరఖాస్తులను అప్‌లోడ్ చేస్తున్నారో పరిశీలించారు. దరఖాస్తులు అప్‌లోడ్ చేస్తున్న సమయంలో కంప్యూటర్ ఆపరేటర్లకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధి హామీ కూలీలు ఎంత మంది పని చేస్తున్నారని, ఈజీయస్ ఏపీవో నాగరాజుతో మాట్లాడారు. కూలీలకు ఏ విధమైన సమాచారాన్ని అందించి పనుల్లోకి తీసుకొస్తున్నారని అడిగారు. ఇప్పుడున్న సంఖ్య కంటే 250 మంది కూలీలను పెంచవలసిన అవసరం ఉందని అన్నారు. కూలీల సంఖ్యను పెంచితేనే గ్రామాలలో ప్రస్తుతం జరుగుతున్న పనులకు డబ్బులు చెల్లింపులు జరుగుతాయని కూలీలను పెంచవలసిన బాధ్యత తీసుకోవాలని నాగరాజును ఆదేశించారు. ఎండలు విపరీతంగా పెరిగాయని ఎండాకాలంలో తాగునీటి నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టారో తెలపాలని మండల మిషన్ భగీరథ అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ శ్రీనివాసరావును ఆదేశించారు. మండలంలో ఎన్ని బోర్లు ఉన్నాయి అవి ఎన్ని పని చేస్తున్నాయి... పని చేయనివి ఎన్ని ఉన్నాయి.. పని చేయని వాటిని వెంటనే మరమ్మతులు చేయించి వాడకంలోకి తేవాలని, మంచినీటి సమస్య తలెత్తకుండా మండల అధికారులు కలిసి పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివద్ధి అధికారి బి.సురేందర్, సూపర్డెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ అంగన్వాడీ టీచర్‌గా త్రివేణి

నవతెలంగాణ-ఎర్రుపాలెం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం పట్టణంలో జరిగిన పురస్కారాలలో భాగంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న అజ్మీర త్రివేణికి ఉత్తమ టీచర్‌గా ప్రశంసపత్రాన్ని ఆ శాఖ ఉన్నతాధికారులు అందించారు. త్రివేణి అంగన్వాడి సెంటర్‌లో పిల్లల పట్ల చూపే శ్రద్ధ, విద్యా బోధన, న్యూట్రిషన్ ఫుడ్ అందించే అంశాలను పరిగణలోకి తీసుకొని ఆమె చేసే సేవలకు గుర్తింపుగా పురస్కార మెమొంటోను ట్రైనీ ఐపీఎస్ అధికారి మౌనిక, డిడబ్ల్యుఓ రామ్‌గోపాల్‌రెడ్డి, నీలోహన, మేయర్ నీరజ అందించారు. శాలువా కప్పి సత్కరించారు.

విద్యార్థులకు పరీక్ష కిట్ పంపిణీ

నవతెలంగాణ-ముదిగొండ

మండల కేంద్రమైన ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 66 మంది విద్యార్థిని, విద్యార్థులకు హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ కందుకూరి రాకేష్ బుధవారం పరీక్ష కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులు భయం లేకుండా ప్రశాంతత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. అభ్యసించిన చదువు, చదివినది జ్ఞాపకశక్తితో పేపర్‌పై ఉంచడమే పరీక్షా అని విద్యాసంవత్సరంలో మనం ఎంత ఇష్టపడి నేర్చుకున్నామో, నేర్చుకున్న దాన్ని ఎంత బాగా పరీక్షలు రాశాము అనే దానిపై, ఉత్తీర్ణశాతం ఆధారపడి ఉంటాయన్నారు. మార్కులు మన చదువుకి కొలమానం తప్ప ప్రతిభకు కొలమానం కాదని, మనం ఎంత ప్రతిభ కలిగి ఉంటే జీవితంలో అంతా ఎదుగుతామన్నారు. ఈనెల 18 నుండి 10వ తరగతి విద్యార్థులకు కామన్ పరీక్షల జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శాంతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరాయపాలెంలో పుష్కలంగా తాగునీరు

నవతెలంగాణ-కొణిజర్ల

సింగరాయపాలెం, అల్లీపురంలో గ్రామంలో ప్రజలకు తాగునీరు పుష్కలంగా ఉన్నాయని, తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేవని స్థానిక పంచాయతీ కార్యదర్శి సొబ్బన రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు తాగునీరు అందిస్తున్నామన్నారు. మిషన్ భగీరథ, గ్రామ పంచాయతీ పైపులైన్‌లు లీకులు ఉన్న వెంటనే సిబ్బందితో మరమ్మతులు చేయించి ప్రజల దాహార్తి తీరుస్తున్నట్లు తెలిపారు. ఆయన బుధవారం గ్రామంలో ఇంటింటికి తిరిగి మంచినీళ్లు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం ప్రారంభమైంది కావున ప్రజలంతా నీటిని పొదుపుగా వాడుకోవాలని, వృథా చేయవద్దని కోరారు.

మాటూరు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-మధిర

మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర, ఎర్రుపాలెం మండలాల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ మాట్లాడుతూ పరీక్షలు మంచిగా రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచార్యులు చేసిన మిమిక్రీ మ్యాజిక్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బాణోత్ బావ్‌సింగ్, వేము రాములు, జి.రమాదేవి, పాల్గొన్నారు.

బొడ్డు రాధమ్మకు నివాళి

నవతెలంగాణ-తల్లాడ

గొల్లగూడెం గ్రామానికి చెందిన బొడ్డు రాధమ్మ ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆమె దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాపా సుధాకర్, మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, గుడ్డు నరసింహ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

దేశంలో బీజేపీ మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని పీఓడబ్ల్యు రాష్ట్ర కోశాధికారి టి.ఝాన్సీ అన్నారు. మండల పరిధిలోని ఎంవీపాలెంలో సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తిగా బీజేపీ విధానాలను వ్యతిరేకించాలన్నారు. ప్రజలలో ఉన్న విశ్వాసాలు, వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకొని మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సరోజిని, నాయకులు లలిత, సత్యవతి, తోట సరోజిని, మమత, జయమ్మ పాల్గొన్నారు.

అనాథాశ్రమాలకు నిత్యావసరాలు వితరణ

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండల పరిధిలో పొన్నెకల్లులోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 21, 22 తేదీల్లో నిర్వహించనున్న శ్రీచైతన్యోత్సవ్-24లో భాగంగా కళాశాల తరుపున బుధవారం వివిధ అనాథాశ్రమాలకు నిత్యావసరాలను వితరణగా అందజేశారు. ఖమ్మం బ్యాంకు కాలనీలో ఈశ్వరమ్మ ప్రశాంతి సదన్, ఎన్నెస్పీ క్యాంపులోని జీవన్ సంధ్యా ఆశ్రమం, డాబాల బజార్లోని వాసవి ఆనాథాశ్రమం, నాయుడుపేటలోని భవ్యశ్రీ ఓల్డేజ్ హెూమ్, పెద్దతండాలోని మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో నిత్యావసరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డీఎస్పీ రవికుమార్ మాట్లాడారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాల వల్ల విద్యార్థులకు మానవ స్థితిగతులపై



అవగాహన కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవ,దానా గుణం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సాయిగీతిక, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం బ్రహ్మం, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, సీఈఓ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలి

- మంత్రులు పొంగులేటి, తుమ్మల

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



గతంలో ప్రభుత్వ పాఠశాలలు అంటే చిన్నచూపు ఉండేదని.. దాన్ని అధిగమించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన వార్షికోత్సవానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 300ల పైచిలుకు ఉన్నారని, మరో రెండేళ్లలో ఈ సంఖ్య 500లు దాటేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పాఠశాలకు అవసరమైన మౌళిక వసుతులు కల్పిస్తామని, పాఠశాలలో ఉన్న సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామన్నారు. ఉపాధ్యాయులు మరింత శ్రద్ధగా కృషి చేస్తే జలగంనగర్ ఉన్నత పాఠశాలను మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దుతామన్నారు.

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలపైన, ఉపాధ్యాయులపైనా నమ్మకం కలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. సమాజానికి అవసరమైన మానవ వనరులను తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని గుర్తుచేశారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన నాగలిని మంత్రి తుమ్మలకు బహూకరించారు. అనంతరం ఇద్దరు మంత్రులను సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీఈఓ సోమశేఖరశర్మ, ఎంపీపీ బెల్లం ఉమ, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రహదారులకు శంకుస్థాపన..

మండలంలోని పల్లెగూడెం నుంచి తీర్థాల మీదుగా మంగళగూడెం వరకు ఉన్న రహదారిని రూ.55 కోట్లతో విస్తరించనున్న పనులకు, రూ.17 కోట్లతో ఖమ్మం నుంచి కామంచికల్లు మీదుగా పాపటపల్లి వరకు విస్తరించనున్న రహదారి పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. రహదారి పనులు నాణ్యంగా త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలందరికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, సాధు రమేష్‌రెడ్డి, బండి జగదీశ్, కళ్లెం వెంకటరెడ్డి, మద్ది మల్లారెడ్డి, ప్రతాపనేని రఘు, సీపీఐ నాయకులు పుచ్చకాయల కమలాకర్, లింగా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రజక ఫెడరేషన్‌కు నిధులు కేటాయించాలి

- వృత్తిదారులను ఆదుకోవాలి
- సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య

నవతెలంగాణ-ఖమ్మం



రజక ఫెడరేషన్‌కు నిధులు కేటాయించి వృత్తి దారులను ఆదుకోవాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిటికెన ముసలయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలోని ఎన్ఎస్పి క్యాంప్ ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సత్తెనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రజకవృత్తిదారుల ఫెడరేషన్‌కు నిధులు కేటాయించి ప్రతి వృత్తిదారుల కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహకారం అందించాలని, ప్రభుత్వం ప్రతి జిల్లాకు రూ.10 కోట్లు కేటాయించి మోడ్రన్ ధోబిఘాట్లకు నిర్మిస్తామని ఇచ్చిన హామీకి వెంటనే ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక ఫెడరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించాలని కోరారు. గత ప్రభుత్వం 141 మున్సిపల్ పట్టణంలో మోడరన్ దోబీఘట్లు మంజూరు చేసినా వాటి పనులను కాంట్రాక్టర్లు నిలుపుదల చేయడం జరిగిందని, వాటిని వెంటనే పునరుద్ధరణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 102 జీవో ప్రకారం ప్రభుత్వ సంస్థల వృత్తి కాంట్రాక్టు సంబంధించిన గ్రైడ్జెన్సులు ప్రభుత్వ విడుదల చేసి వృత్తిదారులకు పని కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి ప్రాధాన్యత వృత్తిదారులకు ఇవ్వాలని జిల్లా కమిటీ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దొనకొండ ముత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నెల్లుట్ల వెంకన్న, పెద్దరాజు నరసయ్య, కొక్కరేని వెంకన్న, గడ్డం రామారావు తదితరులు పాల్గొన్నారు.



దూదేకుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కొరకు అనేక కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని, దూదేకుల కులానికి కూడా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల బీసీ ముస్లిం మైనార్టీల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ భాషా అన్నారు. బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దూదేకుల కులానికి ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు తమ వంతు కృషి చేశామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులకు దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రహీం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానీ బేగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు సభినాభి, జిల్లా అధ్యక్షులు షేక్ రహీంపాషా, నగర అధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా సభ్యులు లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు నేడు చివరి రోజు

నవతెలంగాణ- ఖమ్మం

త్వరలో జరుగబోవు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం, వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకొనుటకు గురువారం వరకు మాత్రమే గడువు ఉన్నట్లు కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు దగ్గరలోని తహశీల్దార్ కార్యాలయములో ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

దుప్పిని వేటాడి చంపిన వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ- పెనుబల్లి

పెనుబల్లి మండలం చౌడవరం గ్రామంలో దుప్పిని వేటాడి చంపిన వ్యక్తులపై బుధవారం అటవీశాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆ శాఖ తెలిపింది. చౌడవరం పరిసర ప్రాంతాల్లో అటవీ ప్రాంతం ఉండటంతో వన్యప్రాణులు వేసవిలో దాహార్తి తీర్చుకునేందుకు చెరువుల వద్దకు వస్తున్నాయి. ఇదే అదునుగా భావించిన వేటగాళ్లు వన్యప్రాణులపై వేటాడటం ప్రారంభిస్తున్నారు. వేటాడిన దుప్పి మాంసాన్ని పోగులు వేసి విక్రయిస్తుండగా అటవీశాఖ అధికారులు మాంసాన్ని స్వాధీనం చేసుకొని విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

20న జరిగే గిరిజన హక్కుల గర్జన సభను జయప్రద్రం చేయండి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

నవతెలంగాణ-ఖమ్మం



తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన హక్కుల గర్జన సభ జరుగుతుందని వేలాది మంది గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్‌లో గిరిజన సంఘం జిల్లా ముఖ్యుల సమావేశం భూక్యా కృష్ణనాయక్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో లౌకిక, ప్రజాతంత్రశక్తులకు అవకాశం కల్పించి బిజెపిని గద్దె దించడంలో గిరిజనులు కీలక పాత్ర పోషించాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధుడు ధాను నాయక్ స్ఫూర్తితో భూ పోరాటాలు, గిరిజన సమస్యలు పరిష్కారం కోసం గిరిజన సంఘం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర గిరిజన హక్కుల సదస్సుకు తెలంగాణ యావత్ గిరిజన ప్రజలు, యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు మూడ్ గన్యా నాయక్, బానోతు బన్సీలాల్, భూక్యా నాగేశ్వరరావు, గుగులోత్ బాలు నాయక్, ధర్మ రవితేజ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ ఫస్టియర్ ఫైనల్ పరీక్ష ఫలితాల్లో...

సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ

అభినందించిన ఎంపీ బండి పార్థసారధిరెడ్డి

నవతెలంగాణ-సత్తుపల్లి



జేఎన్‌టీయూ హైదరాబాద్ బుధవారం ప్రకటించిన బీటెక్ ఫస్టియర్ ఫైనల్ పరీక్షల ఫలితాల్లో సత్తుపల్లి మండలం గంగారం సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేశారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఊటుకూరు శేషారత్నకుమారి తెలిపారు. బ్రాంచిల వారీగా ఉత్తమ ఎస్‌జీపీఏను సాధించిన విద్యార్థుల వివరాలను ఈ క్రింది విధంగా ప్రిన్సిపాల్ శేషారత్నకుమారి వివరించారు. ట్రిపుల్‌ఈ విభాగంలో బానోత్ అక్షయ్‌కుమార్ 7.65/10, కందుకూరి పద్మభూషణ్ 7.01/10, ఈసీఈ విభాగంలో ఎర్ర ధన్యశ్రీ 9.05/10, బాడిస శ్రీనివాస్ 8.83/10, సీఎస్‌సీ విభాగంలో రామడుగు జ్ఞాన సమైక్య 9.25/10, పుచ్చకాయల జ్యోత్స్నారెడ్డి 8.75/10, సీఎస్ఎం విభాగంలో అనుమోలు సంహిత 8.55/10, కొనకళ్ల లక్ష్మీప్రియ 8.40/10, కందుకూరి ఉమేశ్ చంద్ర 8.40/10, ఏఐఅండ్‌డీఎస్ విభాగంలో గువ్వల ఆమని సత్య భాస్కర ప్రియ 9.01/10, కనుమూరి ప్రణయ్ వెంకటసాయి 9.05/10 సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ అవరేజ్‌తో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ శేషరత్నకుమారి తెలిపారు.

ఉత్తమ ఎస్‌జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎంపీ బండి

ఉత్తమ ఎస్‌జీపీఏను సాధించిన విద్యార్థులను ఆ కళాశాల ఛైర్మెన్, హెటిరో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థిసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషన్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ కార్యక్రమం ద్వారా విద్యార్థులను అభినందించారు. అధ్యాపకులు, తల్లిదండ్రుల కృషి అభినందనీయమన్నారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్ శేషారత్నకుమారి, కళాశాల చీఫ్ కౌన్సిలర్ కేవీ జవహర్, అన్ని విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



త్రివేణి విద్యార్థినికి పొంగులేటి అభినందనలు

నవతెలంగాణ- ఖమ్మం

భారతీయ తపాలా శాఖా నిర్వహించిన ధాయ్ ఆకార్ లెటర్ రైటింగ్ కాంపెయిన్‌లో భాగంగా ఎన్వోలెప్ లెటర్ విభాగంలో త్రివేణి పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని బి.ఆరాధ్య ఖమ్మం సర్కిల్ స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుందని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. విద్యార్థిని 25000 నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందుకుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విద్యార్థినిని అభినందించారు. మరిన్ని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఇలాంటి ఇంకెన్నో విజయాలను అందుకోవాలని చిన్నారిని ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విజేతలైన విద్యార్థి ముందు ముందు మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో తల్లికి వందనం

నవతెలంగాణ-మధిర



శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో తల్లికి వందనం అనే కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని వారి పిల్లలకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ బి.అంజనబాబు మాట్లాడుతూ నేటి సమాజంలో మానవతా విలువలు కనుమరుగవుతున్న తరుణంలో స్కూల్ దశ నుండే విద్యార్థులకు ఆప్యాయత, అనురాగం, విలువలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. స్కూల్ డైరెక్టర్ చందు ప్రసంగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

వైరా ప్రాజెక్టుకు సీతారామ అనుసంధానం

- కాల్వ నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.100 కోట్లతో కాలువ నిర్మాణం
- మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల, పొంగులేటి

నవతెలంగాణ-వైరా



సీతారామ ప్రాజెక్ట్‌ను పాలేరు రిజర్వాయర్‌తో అనుసంధానం చేయాలన్న లక్ష్యం ఆలస్యం అవుతున్నందున యుద్ధ ప్రాతిపదికన వైరా ప్రాజెక్ట్, లంకాసాగర్, మధిర బ్రాంచి కెనాల్ నీళ్ళు అందించేందుకు 100 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కాలువ నిర్మాణానికి వైరా ప్రాజెక్ట్ ఆనకట్ట వద్ద శంకుస్థాపన చేసిన అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోథ్ రాందాస్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగించారు. ఏప్రిల్, మే, జూన్, జూలై నాటికి ఈ పనులు పూర్తి చేయాలని సీతారామ ప్రాజెక్ట్ ఎస్ఈ, ఈఈలను ఆదేశించారు. ఏ కారణం చేతనైనా పనులు కాకపోతే కాలువను తీసుకొచ్చి వైరా ప్రాజెక్ట్‌లోకి వచ్చే వాగులో వేసినా వైరా ప్రాజెక్ట్ అవసరాలు తీరుతాయని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ విపి గౌతం, ఎంపిడిఓ సత్యవతి, ఎంఆర్ఓ శ్రీనివాసరావు. నీటి పారుదల శాఖ ఈఈ బాబురావు, డిఈపి శ్రీనివాసరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, ఎంపీపీ వేల్పుల పావని, జడ్‌పిటిసి నంబూరి కనకదుర్గ, మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, శీలం వెంకట నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు తగ్గించాలని భట్టికి వినతి

వైరాటౌన్ : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వైరా మున్సిపాలిటీ పరిధిలో భారీగా పెరిగిన ఇంటి పన్నులను తగ్గించాలని, ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వైరా మున్సిపాల్టీ వైస్ చైర్మన్ ముళ్ళపాటీ సీతారాములు అందజేశారు.



పది పరిక్షా కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-దుమ్ముగూడెం

ఈనెల 18న జరిగే పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను తహసీల్దార్ పీ.చంద్రశేఖర్ బుధవారం పరిశీలించారు. మండలంలోని లక్ష్మీ నగరం గిరిజన బాలికల వసతి గృహం, కొత్తపల్లి బాలుర వసతి గృహం, నర్సాపురం సూదిరెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ ఉన్నత పాఠశాల లో నిర్వహించే పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో విద్యార్థుల కోసం కల్పిస్తున్న ఏర్పాట్ల గురించి స్థానిక ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నర్సాపురం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు, పదవ తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎటువంటి ఒత్తిళ్లకులోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసి పది పరీక్షల్లో దుమ్ముగూడెం మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ. వెంకటేశ్వర్లు, లక్ష్మీనరం కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు ధనసరి నాగమణి, మడకం మోతీర్ తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మద్యం బ్లాక్ దందా

- ఉన్నతాధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



భద్రాచలంలో మద్యం డాన్‌లు కొత్త తరహా మద్యం దందాకు తెరలేపినట్లు టీడీపీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎస్‌కే. అజీమ్ ఆరోపించారు. ఇటీవల కాలంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడుల వల్ల భద్రాచలంలో మద్యం బెల్ట్ షాపులకు తరలించే విషయంలో మద్యం సిండికేట్ వ్యాపారస్తులు మరో దొడ్డి దారి మార్గాన్ని ఎంచుకున్నారని ఆయన ఆరోపించారు. వివిధ రకాల బ్రాండ్లతో కూడిన క్వార్టర్స్ బాటిల్స్‌ను బ్లాక్ చేసి వాటిని విక్రయించడం లేదని తమ వద్దే నిల్వ ఉంచుకుంటున్నారని పేర్కొన్నారు. మద్యం ప్రియులు అడిగిన మద్యం అందివ్వకుండా ఇతర బ్రాండ్లను అమ్ముతూ, అవి కూడా అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారని తెలిపారు. తమకు ఇబ్బందులు కల్పించే బెల్ట్ షాపుల వారికి మాత్రం రహస్యంగా కొంత మద్యాన్ని మాత్రం సరఫరా చేస్తున్నారని తెలిపారు. మద్యం బాటిళ్లను బ్లాక్ చేసి అక్రమ దందాకు తెరలేపిన మద్యం వ్యాపారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు అజీమ్ వెల్లడించారు.



ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి

నవతెలంగాణ-అశ్వారావుపేట

పదో తరగతి విద్యార్థులు 10 కి 10 జీపీఏతో ఉత్తమ ఫలితాలు సాధించాలని అశ్వారావుపేట ఎంపీపీ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆకాంక్షించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ సత్ఫలితాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, సమాజంలో ఉన్నతంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీహెచ్. వెంకయ్య, పీ. హరిత, సీఆర్పీ ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు నరసింహరావు, బాలస్వామి, కొండలరావు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



కొబ్బరి సొసైటీ ఎన్నిక ఏకగ్రీవం

నవతెలంగాణ-అశ్వారావుపేట

కొబ్బరి సాగు దారుల (రైతు) సొసైటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైంది. స్థానిక కార్యాలయంలో మంగళవారం రైతు సంఘం బాధ్యులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అచ్యుతాపురం పంచాయితీల పరిధిలో నూతన సొసైటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులుగా సింహాద్రి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా సత్తెనపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా అబ్బిన సురేష్, సహాయ కార్యదర్శిగా సంతపురి చెన్నారావు, కోశాధికారిగా ఎదిరాజు రవిలతో పాటు కార్యవర్గ సభ్యులను కొబ్బరి రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికను కొబ్బరి రైతు సంక్షేమ సంఘం బాధ్యులు అలపాటి రామ్మోహన్ రావు(రాము), కొక్కెరపాటి పుల్లయ్య, బండి భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఐటీడీఏ పీఓ వాహనం దగ్ధం

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఐటీడీఏ కార్యాలయంలోని దాదాపు 25 సంవత్సరాల క్రితం ప్రాజెక్టు అధికారి కోసం కొనుగోలు చేసిన స్కార్పియో వాహనం బుధవారం షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాడంతో సిబ్బంది అంతా అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకొచ్చారని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఐటీడీఏ కార్యాలయం అవవరణలో నిలిపి ఉంచిన ఈ స్కార్పియో వాహనం నుండి అకస్మాత్తుగా పొగలు రావడంతో పక్కనే ఉన్న సిబ్బంది అప్రమత్తమై మంటలు చెలరేగాకుండా జాగ్రత్త పడడంతో ఎవరికి ఎటువంటి ప్రాణహాని జరగలేదని తెలిపారు. స్కార్పియో వాహనం నుండి పొగలు రావడం ఆగగానే ఆ వాహనమును అక్కడి నుంచి షెడ్డుకి తరలించినట్టు చెప్పారు. సిబ్బంది ముందుగానే అప్రమత్తమై పొగలు రావడం చూడడంతో ఎటువంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. ఇది కేవలం షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని తెలిపారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నేడే చివరి తేదీ

- తహసీల్దార్ సూర్య నారాయణ

నవతెలంగాణ-పినపాక



త్వరలో జరుగబోవు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకొనుటకు నేడు (గురువారం) వరకు మాత్రమే గడువు ఉన్నట్లు తహసీల్దార్ సూర్య నారాయణ తెలిపారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొననివారు, తహశీల్దార్ కార్యాలయంలో ఫారం -18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ceotelanagana.nic.in అనే వెబ్సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొనవచ్చని తెలిపారు. అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదుచేసుకోవాలన్నారు.

పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

- **లేదంటే పోరాటం ఉధృతం చేస్తాం**
- **మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు జీ. పద్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్**
- **మధ్యాహ్నం భోజన కార్మికులు కలెక్టరేట్ ముట్టడి**

నవతెలంగాణ-పాల్వంచ



మధ్యాహ్న భోజన కార్మికులు నిరుపేదలు.. అట్లాంటి పేదలు పెట్టుబడి పెట్టి వంట చేసిన డబ్బులను నెలల తరబడి, సంవత్సరాలు తరబడి ఇవ్వకపోవడం దుర్మార్గమని, పేదలను మరింత పేదలకు చేయడమేనని, తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని అప్పులపాలు చేయడమేనని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు జీ. పద్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు 8, 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు బిల్లులు తక్షణమే చెల్లించాలి డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించి ధర్నా నిర్వహించారు. విద్యాశాఖ సూపరింటెంట్ జ్యోతికి వినతి పత్రం అందజేశారు. దీంతో అధికారి మాట్లాడుతూ జీతాలు బిల్లులు మొత్తం చేసాము.. ప్రభుత్వం ఎప్పుడు బడ్జెట్ రిలీజ్ చేస్తే అప్పుడు డబ్బులు వస్తాయని తెలిపారు. మేం మాత్రం ప్రభుత్వానికి పంపాము మా చేతిలో ఏం లేదని చెప్పారని వారు పేర్కొన్నారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయాలని లేదంటే పోరాటం ఉధృతం చేస్తాం ప్రభుత్వాన్ని హెచ్చరించారు

సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు తొమ్మిది పది నెలలైనా బిల్లులు జీతాలు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గం అన్యాయమని అన్నారు. కార్మికులు పెట్టుబడి పెట్టిన డబ్బులను వెంటనే చెల్లించాలి కానీ ఇంకు బేర్లో పెట్టడం అనేది సరైనది కాదని తెలిపారు. నెలల తరబడి సంవత్సరాల తరబడి జీతాలు ఇవ్వకపోతే బిల్లులు ఇవ్వకపోతే కార్మికులు ఎలా వంట వండి పెడతారని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన కార్మికులు ఇప్పటికీ ఒక్కొక్క కార్మికురాలు 50.60 వేలు పెద్ద స్కూల్ అయితే రెండు లక్షల వరకు కూడా అప్పులు చేసి పెట్టారన్నారు.

కిరాణా షాపుల వాళ్ళు ఇక మీకు సామాన్లు ఇవ్వము అప్పులు పెట్టలేమని డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తున్నారని తెలిపారు. ఒకపక్క హెచ్ఎంలు మీరు పెడతారా పెట్టరా పెట్టకపోతే మీ స్థానంలో ఇంకొకన్ని పెడతాం.. మీ చేయకపోతే మీరు ఇంటికి వెళ్లిపోండి అని బెదిరింపుల గురి చేస్తున్నారు. ఇటు పెట్టలేక అప్పులు తీసుకురాలేక మధ్యాహ్న భోజన కార్మికులు విలవిలలాడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సినటువంటి బిల్లులు జీతాలు తక్షణమే చెల్లించాలన్నారు. లేని పక్షంలో ఎప్పుడైనా వంట మానేసి సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన 10 నెలల బిల్లులు జీతాలు కొన్ని మండలాల్లో ఏడు నెలలు ఆరు నెలలు పెండింగ్లో ఉన్న జీతాలు బిల్లులు తక్షణమే చెల్లించాలని, టిఫిన్ బిల్లులు చెల్లించాలని, ఏదైతే కాంగ్రెస్ గవర్నమెంట్ ఎన్నికల సందర్భంగా పదివేల రూపాయలు ఇస్తామని హామీ



ఇచ్చారు తక్షణమే ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిన రూ.10,000 వేతనం వెంటనే అమలు చేయాలి, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో వంట మానే సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కే. సత్య మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి సుల్తానా, మధ్యాహ్న భోజన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామలక్ష్మి, జిల్లా కోశాధికారి వెంకట్ నర్సమ్మ, ఈశ్వరమ్మ, రాణి, నజీమా, అరుణ, అనసూర్య క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

- **ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

నవతెలంగాణ-కొత్తగూడెం



ప్రజల అవసరాలు అనుగుణంగా కొత్తగూడెం మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో 4.95కోట్ల డిఎంఎఫ్, 14వ ఆర్థిక సంఘం, పట్టణ ప్రగతి నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, బస్సు షెల్టర్, పార్కు, టెన్నిస్ కోర్ట్, కల్వర్టులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జిల్లా కేంద్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసుకునే లక్ష్యంతో దశలవారీగా నిధులు మంజూరి చేయించుకొని అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో మిగిలిపోయిన పనులకు నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు శాశ్వత పరిస్కార మార్గాను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ఈ సమస్యకు పరిస్కారం లభిస్తుందని అన్నారు. అర్హులైన పేదలకు పాతకొత్తగూడెంలో ఇంటి స్థలాలు కేటాయించడం జరిగిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పూర్తికి కృషి చేస్తానన్నారు. జిల్లా కేంద్రం ఆదర్శంగా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించి అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు. వార్డు కౌన్సిలర్లు తమ ప్రాంత సమస్యలను తన దృష్టికి తీసుకొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె. సాబీర్ పాషా, తహసిల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, అనిల్, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.



పరీక్ష కిట్లు వితరణ

నవతెలంగాణ-లక్ష్మీదేవిపల్లి

ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురంలోని జడ్పి హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లు వితరణగా అందచేశారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, చుంచుపల్లి సీఐ ఆర్.వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, జామెట్రీ కిట్‌లు అందజేయడం మంచి పరిణామం అన్నారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం వ్యవస్థ వ్యవస్థాపకుడు సిహెచ్.శ్రీకాంత్‌ను అభినందించారు. ముందుగా విద్యార్థులకు పరీక్షా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ మెరుగు చింటేశ్వర్, ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఉదయ్, కౌశిక్, శ్యామ్, జయంత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు బూత్ ఏజెంట్లను నియమించుకోవాలి

- **అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

నవతెలంగాణ-అశ్వారావుపేట



రాజకీయ పార్టీలు ఎన్నికల కోసం బూత్ ఏజెంట్‌లను నియమించుకోవాలని అదనపు కలెక్టర్, నియోజకవర్గం ఎన్నికల అధికారి వేణుగోపాల్ రాజకీయ నాయకులకు సూచించారు. ఎన్నికల బదిలీల్లో ములుగు నుండి భద్రాద్రి కొత్తగూడెం వచ్చిన ఆయన ఎన్నికల అధికారిగా బుధవారం నియోజకవర్గం కేంద్రమైన అశ్వారావుపేట తహశీల్దార్ కార్యాలయాన్ని మొదటి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలు నాయకులతో ఎన్నికల ప్రక్రియపై తహశీల్దార్ క్రిష్ణ ప్రసాద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. ఈ క్రమంలో గత పోలింగ్‌లో ఓటర్ స్లిప్‌లో సక్రమంగా అందలేదని కాంగ్రెస్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు పిర్యాదు చేశారు. భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చూస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.



'పది' విద్యార్థులకు వీడ్కోలు

నవతెలంగాణ-ములకలపల్లి

మండల పరిధిలోని జగన్నాధపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు బుధవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో 9వ తరగతి విద్యార్థులు వారికి ఆల్ ద బెస్ట్ చెబుతూ మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. తొలుత పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆహులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు, మాజీ పాఠశాల విద్యాకమిటీ చైర్మెన్, కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

- **మరో 19 రోజుల్లో అధిగమించాలి**
- **రోజుకు 2.42 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి**
- **సింగరేణిలో భారీగా ఉద్యోగాల నియామకం**
- **విలేకరుల సమావేశంలో డైరెక్టర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ ఎన్‌వీకే. శ్రీనివాసరావు**

నవతెలంగాణ-కొత్తగూడెం



సింగరేణి 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, మంగళవారం నాటికి 65.41 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని, రానున్న 19 రోజుల్లో మిగిలిన బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేస్తున్నామని సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్, డైరెక్టర్ (పా) ఎన్‌వికె. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, సింగరేణి సంస్థలో ఉద్యోగాల నియామకాల గురించి వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు తెలిపారు. అనుకున్న లక్ష్యాన్ని అధికమించడంలో ఇంకా 19 రోజులు మిగిలి ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో డేలీ 2.42 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలని, ఆ దిశగా కార్మికుల కృషి చేయాలని కోరారు. బొగు ఉత్పత్తి, ఉత్పాదకతో పాటుగా 70 మిలియన్ టన్నుల బొగు రవాణా చేయాల్సి ఉందని తెలిపారు. మంగళవారం నాటికి సింగరేణి సంస్థ 65.59 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రోడ్డు, రైలు మార్గాల ద్వారా వినియోగదారులకు చేరవేసినట్టు వివరించారు. నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు ఈ ఏడాది ఏరియాలోని కొత్తగూడెం జీకే ఓసి, సత్తుపల్లి జెవిఆర్ ఓసి- 2 నుండి అనుకున్న 3.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కాకపోవడంతో కొంత వెనుకబడి ఉన్నామని, దీన్ని అధిగమించేందుకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని బొగ్గు గనుల లక్ష్యంలో పెంపుదల చేశామని, దీంతో అనుకున్న లక్ష్యాన్ని అధిగమించేందుకు అవకాశం ఉంటుందని ఆశాభవం వ్యక్తం చేశారు. సింగరేణిలో పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 600 బహిర్గత, అంతర్గత 1241 పోస్టులు భర్తీ చేశామని మొత్తం 1841 పోస్టులు భర్తీ చేయడం జరిగినట్లు తెలిపారు. సంస్థలో ఖాళీగా ఉన్న 1352 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు ఎక్స్టర్నల్ 279 కాగా, ఇంటర్నల్ 1073 పోస్టులుగాను 1352 పోస్టు భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని చెప్పారు. ఉద్యోగ నియామకం పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఉద్యోగ నియమకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే (ఎడ్‌సీల్) ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీకి పరీక్షల నిర్వహణకు ఒప్పందం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ద్వారా పెద్ద ఎత్తున నియామకాలు చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వ రంగ పరిశ్రమలో చేయని విధంగా సింగరేణి కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా పథకాన్ని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయాన్ని తెలిపారు. పర్మినెంట్ కార్మికులే కాకుండా కాంట్రాక్టు కార్మికులకు సైతం హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకు ద్వారా ప్రమాద బీమా రూ.30 లక్షలకు వర్తింపుచేసే విధంగా బ్యాంకు వారు ముందుకు వచ్చారని వివరించారు. కార్మిక సంక్షేమ సింగరేణి వ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల యువకులు, నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. 34 రకాల స్కిల్ డెవలప్ మెంట్ స్కిల్స్‌లో యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో కొత్తగూడెం కేంద్రంగా స్కేల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రానున్న రెండు సంవత్సరాలలో ఒడిస్సాలోని నైనీ బ్లాక్ ద్వారా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి చేయనున్నట్లు ప్రకటించారు. పూర్తి స్థాయిలో పర్యావరణ అనుమతులు లభించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ చొరవ, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో మరికొన్ని కొత్త గనులు వచ్చే అవకాశం కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సింగరేణి మనుగడ కావాలంటే కొత్త బావులు ఎంతో అవసర మన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు సింగరేణి సంస్థ సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. కార్మికుల సంక్షేమానికి ఏమాత్రం తక్కువ కాకుండా సింగరేణి సంస్థ మరింత ముందుకు సాగుతుందని చెప్పారు. ఈ విలేకర్ల సమావేశంలో సింగరేణి జీఎంలు కె.బసవయ్య, బి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

- మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా

నవతెలంగాణ-పాల్వంచ



తెలంగాణలో ముస్లీం రిజర్వేషన్లను రద్దు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించటం దురదృష్టకరమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ముస్లింలకు విద్యా, ఉపాధి రంగాల్లో 4 శాతం రిజర్వేషన్లు సుప్రీం కోర్టు పరిధిలో వుండి అమలవుతున్న రిజర్వేషన్లు ఏ విధంగా రద్దు చేస్తారని ప్రశ్నించారు. దేశ అత్యన్నత్త న్యాయ స్థానంలో కేసు నడుస్తుండగా కేంద్ర మంత్రి స్థాయిలో ఉండి చట్టాలను గౌరవించకుండా రద్దు చేస్తామనడం కోర్టు ఉల్లంఘన కిందకు వస్తుందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హిందూ-ముస్లీంల మధ్య వివాదాలు సృష్టించి లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణ సమాజం గుణపాఠం చెబుతోందని హెచ్చరించారు. గత పదేండ్ల బీజేపీ పాలనలో ముస్లీంలనే లక్ష్యంగా చేసుకుని త్రిపుల్ తలాక్, ఆర్టికల్ 370, బాబ్రీ మసీదు కూల్చివేత, సీఏఏ వంటి చట్టాలు తీసుకురావటంతో పాటు, కేంద్ర మైనారిటీ ఉపకార వేతనాలు, మౌలానా అబుల్ కలాం నేషనల్ ఫెలో షిప్‌లను రద్దు చేసి ముస్లీంలను విద్యాపరంగా అణగద్రొక్కాలని చూస్తున్న కేంద్ర వైఖరిని ముస్లిం సమాజంతో పాటు యావత్ భారత ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు ఎన్నికలలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

నేడు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ గదుల బహిరంగ వేలం

నవతెలంగాణ-ఇల్లందు

స్థానిక జగదాంబ సెంటర్ వద్ద నిర్మించిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించిన షాపులు నేడు వేలం వేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 షాపులలో (9) షాపులలో బహిరంగ వేళము, 7 షాపులకు రిజర్వేషన్ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరణ, ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి 5 సంవత్సరాల కాలంలో భాగంగా కౌన్సిల్ తీర్మానం. 798, తేదీ: 26.09.2023 అనుసరించి 01.10.2023 నుండి 30.09.2028 వరకు ఆమోదించుట జరిగింది. ఈ తీర్మానం అనుసరించి మిగిలిన కాలవ్యవధి 01.04.2024 నుండి 30.09.2028 వరకు కేటాయించుటకుగాను ఇల్లందు పురపాలక సంఘ కార్యాలయము ఆవరణలో బహిరంగ వేళము నిర్వహించుటకు 11.03.2024 వరకు ఎవ్వరు డీడీలు సమర్పించ లేనందున మరల ఈ బహిరంగ వేళములో పాల్గొనుటకు దరఖాస్తుల సమర్పించటానికి ఈనెల 13నుండి 14 వరకు 10:30 ఉదయం నిమిషాల నుండి సాయంత్రం 3:00 గంటల వరకు కార్యాలయము పనిచేయు దినములో రూ.1000 చెల్లించి దరఖాస్తు పొందుటకు ప్రకటన జారీ చేసినట్టు తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు ధారావత్ సొమ్ముగా రూ.25,000 కమిషనర్ పేరుమీద డిడి తీసి సమర్పించాల్సి ఉంటుందని, వేలమునకు సంబంధించిన పూర్తి వివరాల కొరకు దరఖాస్తుతో పాటు నియమ నిబంధనల ప్రతిని సరిచూసుకొని దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9666333359 కు డయల్ చేయాలని సూచించారు.



జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్‌కు సన్మానం

నవతెలంగాణ-ఇల్లందు

ఇల్లందు సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్‌ను బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పులి పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు బండారు కోట సాంబయ్య, సెక్రటరీ ఎస్వీఎస్ఎన్ రాజు, ట్రెజరర్ గుగ్గిళ్ళ యాదగిరి, ఐడిడి జీఎం గిరిధర్‌రావు, డీజీఎం పర్సనల్ మోహన్ రావు, ఎంపీటీసీ అధికారి మహేష్, ఇల్లందు ఏరియా ఎస్ఎన్‌పీసీ డిపార్ట్మెంట్ బాధ్యులు సిలగాని రవి, సుదర్శనం రంగనాథ్, సాధనాల శ్రీనివాస్, నల్లాల సతీష్, తిక్క వేణుమాధవ్, వెంకటేశ్వరరావు, సత్యం, నరేష్, ప్రవీణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యం సహకరించిన వారే పనికి రావాలి

నవతెలంగాణ-చంద్రుగొండ

ఆరోగ్యం సహకరించిన వారే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులకు రావాలని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని రావికంపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులను అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ మాస్టర్ పేపర్లో ఎవరి పేరు అయితే ఉంటుందో వారే పనికి రావాలి, మస్టర్ల ప్రకారం, ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పిన ప్రకారం పనులు చేస్తే పనికి తగ్గ డబ్బులు వస్తాయన్నారు. ఎవరైనా ఒకరి పేరు మీద ఒకరు వస్తే వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలియజేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్, మల్టీపర్పస్ వర్కర్స్ చారి కార్తీక్, గోపి, గ్రామస్తులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చంద్రుగొండ

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలకు ఆ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుమర్తి శేషగిరిరావు, పట్టణ అధ్యక్షులు సంకాసంకర్, కొదుమూరూ సత్యనారాయణ, వనమా వెంకటేశ్వరరావు, హరిబాబు, సుధాకర్, దివ్వాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-చంద్రుగొండ




రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలైనా సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిప్పనపల్లి గ్రామానికి చెందిన రామిశెట్టి బాలప్రసాద్, గాదె ఉపేంద్ర అను ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై చంద్రుగొండకు వెళ్లారు. చంద్రుగొండలోని తహసీల్దార్ కార్యాలయ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై రోడ్డును ద్విచక్ర వాహనంపై దాటే క్రమంలో చంద్రుగొండ నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న బాలప్రసాద్, ఉపేంద్రలకు తీవ్రగాయాలవ్వడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడ నుండి మెరుగైనా చికిత్సకోసం కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు.



హైలెవల్ బ్రిడ్జిలను పరిశీలించిన ఈఈ

నవతెలంగాణ-చంద్రుగొండ

మండలంలోని గానుగపాడు నుంచి అన్నారం తండా వెళ్లే రోడ్డులో హై లెవెల్ బ్రిడ్జి (రెండు కోట్ల యాభై లక్షలు), బాల్య తండా వెళ్లే దారిలోని హై లెవెల్ బ్రిడ్జి (ఒక కోటి 70 లక్షలు)నిర్మాణ పనులను బుధవారం ఈఈ వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, ఎవరికీ ఇబ్బంది రాకుండా రోడ్డు నిర్మాణ పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈ నాగేశ్వరావు, ఏఈ లకన్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ


నవతెలంగాణ-దమ్మపేట



మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కింది తరగతుల విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని ఐదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. బాగా చదివి మన పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి ఆటపాటలో ఉత్సహంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, సీఆర్‌పి పాడ్య నాగేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎడవల్లి చూపు మళ్లీ కాంగ్రెస్ వైపు

నవతెలంగాణ-పాల్వంచ



ఎడవల్లి కృష్ణ మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీని కొత్తగూడెం నియోజకవర్గంలో అన్ని విధాల కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించి చివరి నిమిషంలో సిపిఐ కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా కొత్తగూడెం సీటును సిపిఐకి కేటాయించిన పట్ల తీవ్ర అసంతృప్తికి లోనైన ఎడవల్లి కృష్ణ తీవ్ర నిరాశకు గురై పార్టీ కోసం సంవత్సరాలుగా సొంత డబ్బులతో బలోపేతం చేసి 40 వేల సభ్యత్వాన్ని కాంగ్రెస్ అధిష్టానానికి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి సభ్యత రుసుము చెక్ ద్వారా అందించారు. కాంగ్రెస్ పార్టీ తరపున నియోజకవర్గంలో సంవత్సరాలుగా అన్ని తానే నడిపించిన ఆయనే టికెట్ రాకపోవడంతో తీవ్ర స్థాపనకి గురై బీఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం విధితమే. అయితే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గంలో ఎవరు పట్టించుకోక పోతున్న సమయంలో కృష్ణను మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ అధిష్టానం ఆహ్వానించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన పిలుపులతో ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అన్నిటికి తట్టుకొని అనేక బహిరంగ సభలకు కార్యకర్తలను తలించే బాధ్యతను ఆయన మోసారని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించాలని కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. ఎవరైనా పార్టీ కోసం అంత కష్టపడి పనిచేసి టికెట్ రాకపోవడంతో ఎవరైనా తీవ్ర ఆవేదనకు గురవుతారు.. ఎడవల్లి కృష్ణ కూడా తీవ్ర మనస్తాపానికి గురై ఆవేశంలో బి ఆర్ఎస్ పార్టీలోకి వెళ్లినప్పటికీ ఆయన మనసంతా కాంగ్రెస్ వైపే ఉన్నదని కార్యకర్తలు చెప్తున్నారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో ఆయనకు అన్యాయం జరుగుతుందని ప్రజల్లో ఇప్పటికి ఆయనకు విశ్వాసం ఉందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇలా ఉండగా ఎడవల్లి కృష్ణ మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కృష్ణ కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి కొంతమంది వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. మీరు అందర్నీ సమన్వయపరిచి మళ్లీ అడవుల కృష్ణను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావాలని దీనికి అధిష్టానం ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలే మెజార్టీ నాయకులు కోరుతున్నట్లు సమాచారం.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బూర్గంపాడు



మండలంలో జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని, కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి రూ.600 వేతనం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన బూర్గంపాడు శివారులో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎండలో పనిచేస్తున్న కూలీలకు టెంటు లేదని, పనుల సమయంలో అందించాల్సిన గడ్డపార, పార ఆటోచార్జీలు, ఇతర సదుపాయాలు అందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీకి రోజుకు రూ.272 ప్రభుత్వం అందించాల్సి ఉండగా రూ.100 నుంచి రూ.150 మాత్రమే కూలీ పడుతుందన్నారు. కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించడంతో పాటు రూ.600 వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి ఉమ, పుట్టి పుల్లయ్య, ఆదెమ్మ, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తే ఊరుకునేది లేదు

- మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం

నవతెలంగాణ-పినపాక



కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని కాంగ్రెస్ పార్టీని నష్టపరచాలని చూస్తే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం మండిపడ్డారు. పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలతో అత్యవసర సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుల్ రెడ్డి(తిరుపతిరెడ్డి) అనే వ్యక్తి పినపాక మండలంలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి నష్టాన్ని కలిగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అక్రమాలకు పాల్పడిన కారణంగా తిరుపతి రెడ్డి(బుల్‌రెడ్డి) అనే వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు అనే గౌరవం లేకుండా, కార్యకర్తల మీద కేకలు వేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో ఉంటే పార్టీకి పూర్తి నష్టం చేకూరుతుందని ఆరోపించారు. ఇకనుండి కాంగ్రెస్ పార్టీకి అతనికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. కావున పినపాక మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు గమనించవలసిందిగా కోరారు. ఈ విషయాన్ని పినపాక ఎమ్మెల్యే దృష్టికి జిల్లా మంత్రుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. పార్టీకి నష్టం కలిగించే వారు ఎంత వారైనా సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణంరాజు, సాంబ, అచ్చ నవీన్, వెంకటేస్వర్లు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE
AT KOTHAGUDEM
I.P NO. 2 OF 2023

BETWEEN:
1.Valasala Naga Chennarao & others ......Petitioners/Debtors
AND
1.Gudumasu Lakshman Rao and others .... Respondents/Creditors

To,

R1. Gudumasu Lakshmana Rao S/o. Not known, Age:50 yrs, Occ; Business, H.No.5-2-42, Tatagudi Center, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R2. Kalyanraj, S/o. Not known, Age:61 yrs, Occ; Business, H.No.28-1/12, Suryapeta Town and District.

R3. Padmanabhuni Srinivasa Rao (Vasu) S/o. Not known, Age:45 yrs, Occ; City Selection center Business, H.No.4-8-130, Indira Market Road Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R4. Sammaiah S/o.Not known, Age:60 yrs, Occ; Contractor, H.No.18-2-101, Allem khan Street, Opp College Ground, ITDA Road, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R5. Rama Krishna, S/o not Known, Age:28 yrs, Occ: Business, R/o Revenue Colony, behind Asian Theater, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R6. Savithri W/o. Not known, Age:50 yrs, Occ; Tailoring Business, Gollagatta Road, Opp Old Saibaba Hotel, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R8. Barri Ravindra S/o.Not known, Age:40 yrs, Occ; Employee, H.No.13-1-10, Beside Vijayabhaskar Theatre, Bridge Road Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R10. Satyanrayana S/o.Not known, Age:54 yrs, Occ; Business, H.No.9-1-72, Pragathi Convent, Sarapaka Village, Bhadradri-Kothagudem District.

R13. Paritala Harish S/o.Not known, Age:39 yrs, Occ; pvt Employee, H.No.12-2-99, Opposite Road to Pavan ITI, Tallgommuru of Sarapaka Village, Bhadradri-Kothagudem Dsitrict.

R17. Basineni Satyanrayana S/o.Not known, Age:49 yrs, Occ; Business, H.No.20-5-21, Shanthinagar Near Brush School Kunavaram Road, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R18. Basineni Rama Krishna S/o.Not known, Age:52 yrs, Occ; Business, H.No.20-6-42, Opposite CRPF Road, Kunavaram Road, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R20. Vadari Tatha Rao S/o.Not known, Age:35 yrs, Occ; Carpenter H.No.13-2-96, Revenue Colony 4th line, Beside Vijayabhaskar Theater , Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R22. Yatakani Srikanth S/o.Not known, Age:45 yrs, Occ; Private Employee, H.No.14-1-103, Beside Rajrajeswari Temple Charla Road, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R23. Thirukolluri Punnaiah S/o.Not known, Age:49 yrs, Occ; Business, H.No.19-5-41/1, M.P Colony, Charla Road, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R26. Raj Yuvaraj Venkateswara rao S/o.Not known, Age:57 yrs, Occ; Business, H.No.9-2-80, Beside Gas godown, Venkateswara colony, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R30. Ananthula Venkateswarlu S/o.Not known, Age:50 yrs, Occ; LIC Agent and Chits, H.No.3-2-44, Mudiraj Bazar near Mutyalamma Temple Center, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R33. Bhukya Balya S/o.Not known, Age:54 yrs, Occ; Business, R/o H.No.13-5-1, Paint shop, Opp Nannapaneni Mohan High School, Korrajula Gutta, Charla Road, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R35. Chittneedi Ramalingeswar rao S/o.Not known, Age:59 yrs, Occ; Business, H.No.16-2-112, Opp Dr.Somaiah Hospital, Ambedkar Center, Bhadradri-Kothagudem District.

R36. Mahalakshmi S/o.Not known, Age:56 yrs, Occ; Teacher H.No.9-2-42, Beside Gas godown, Venkateswara colony, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R37. Sanka Venkatanarsaiah S/o.Not known, Age:58 yrs, Occ; Business, H.No.3-4-72, Near Chandra Prasad Hospital, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R38. Pasupula Ramesh S/o.Shankaraiah, Age:36 yrs, Occ; Business, R/o 15-3-48, Opp to Bustand in Gate, Bhadrachalam Bus stand, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R40. Gunda Mani W/o.Not known, Age:50 yrs, Occ; pvt Employee, H.No.12-7-32, 5th line, Revenue Colony, Bhadrachalam, Bhadradri-Kothagudem District.

R44. Seshavatharam W/o.Not known, Age:54 yrs, Occ; Employee, BPL Quarters, BPL Colony, Employee Colony, Sarapaka Village Bhadradri-Kothagudem District.

R45. Atmakuri Rama Krishna S/o.Not known, Age:40 yrs, Occ; pvt Employee, C/o Harinadh H.No.7-11-64/2, Balaji Nagar, NST Road, Khammam Town & District.

R46. Rama Agencies, R/o H.No. 14-8-72/2 Burhanpuram Khammam. Town and District.

R47. Ditiksha Traders, R/o C/o Pavani Car paint Beside Perumallu Petrol Bunk, Khammam Town and District.

R54. Ponnada Appalachary S/o. Not known, Age:64 yrs, Occ; Retd BSNL Employee, H.No.6-2-72, J.K Colony, Yellandu, Bhadradri-Kothagudem District.

...RESPONDENTS/CREDITORS

Whereas the plaintiff has field the above INSOLVENCY PETITION against all of you on the file of prl Senior civil judge court at Kothagudem and the suit is posted on **01-04-2024** for your appearance . Hence you are hereby informed to appear before this court on 01-04-2024 at 10; 30 A.M either by yourself or through your counsel filing which the matter will be decided ex-parte

// By order of the court //

DODDA SAMANTH Advocate

కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్

నవతెలంగాణ-పాల్వంచ



కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తించాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల గద్దల రమేష్ కాంగ్రెస్ పార్టీని కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్దల రమేష్ మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చింది, కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసింది ఎడవల్లి కృష్ణ అన్నారు. టికెట్ విషయాయంలో చిన్న మనస్థాపం చెంది వెళ్ళారు. కానీ తను ఇష్టపూర్వకంగా వెళ్ళలేదు కాంగ్రెస్ అంటే అతనికి ప్రాణం,వరంగల్ డిక్లరేషన్‌లో నియోజకవర్గం నుండి నాలుగు వేల మందిని తలించిన ఘనత ఎడవల్లికే దక్కింది. కొత్తగూడెం నియోజకవర్గంలో బలమైన నాయకుడైన కృష్ణను అధిష్టానం సమయం వృదా చేయకుండా తొంగరంగా కృష్ణ నీ పార్టీలోకి తీసుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఏ బ్లాక్ అధ్యక్షులు వీరయ్య చౌదరి, దస్తగిరి జిల్లా మైనార్టీ నాయకులు కట్ట సోమయ్య ఓబిసి అధ్యక్షులు చారి, ఓబిసి టౌన్ అధ్యక్షులు, గుండా శ్రీను, మండల కార్యదర్శి, సాంబయ్య బీసీ సెల్ కార్యదర్శి, రాము నాయక్ ఎస్టీ సెల్ టౌన్ అధ్యక్షులు పెంకి శ్రీను, టౌన్ ఎస్సీ సెల్ శ్రీను, రూరల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



నవతెలంగాణ-చంద్రుగొండ

రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల చంద్రుగొండ మండల మున్నూరు కాపు సంఘం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన సెంటర్లో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండా దేవయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కేకును కట్ చేసి మిఠాయిలను పంచుకున్నారు. మండల సంఘం అధ్యక్షులు రామిశెట్టి సైదయ్యను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య, ప్రధాన కార్యదర్శి వెలగల మధు, ఉపాధ్యక్షులు రంగిశెట్టి రామారావు, కోశాధికారి అంచ కృష్ణ, గౌరవ సలహాదారుడు శెట్టిపల్లి కృష్ణయ్య, ఉద్యోగ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహారావు, మండల కమిటీ బాధ్యులు గోరంట్ల శ్రీను, ఆకుల రాంబాబు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, గాజుల ప్రసాదు, ఆకుల శ్రీనివాసరావు, పసుపులేటి రాధాకృష్ణ, ఉసికల దయాకర్‌రావు, గంగారపు సత్యనారాయణ, జ్యోతి దర్గయ్య, చిట్టెంశెట్టి నవీన్, గాదె రామకృష్ణ, సుంకర రామారావు, మాడెం రమేష్, పులి సత్యం, చల్లా మల్లయ్య, శెట్టిపల్లి లక్ష్మణరావు, శాసనాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి : సీఎం రేవంత్‌రెడ్డి మున్నూరు కాపు కార్పోరేషన్ ఏర్పాటు ప్రకటన పట్ల ములకలపల్లి మున్నూరు కాపు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహించి స్వీట్లు పంచిపెట్టారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు మేకల వెంకన్న ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శెనగపాటి సీతారాములు, శెనగపాటి రవి, బుగ్గారపు సత్యనారాయణ, పుష్పాల చంద్రరావు, శెనగపాటి అంజి, అయితా శేషగిరి,



సీతయ్య ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

సారపాక పంచాయతీ కార్యాలయ సామగ్రికి టెండర్ల ఆహ్వానం

నవతెలంగాణ-బూర్గంపాడు

మండలంలోని సారపాక పంచాయతీలో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల నిర్వహణకు అవసరమైన సామాగ్రితో పాటు ఇతర విడి పరికరాలకు సంబంధించి ఈనెల 25న టెండర్లను ఆహ్వానిస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి కంది మహేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్లు వేయడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన వారు పూర్తి వివరాల కోసం పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ముస్లింలకు అల్పాహారం అందజేత

నవతెలంగాణ-కొణిజర్ల

రంజాన్ మాసం సందర్భంగా ఒక్క పొద్దులు ఉంటున్న ముస్లింలకు మండల పరిధిలోని సీంగరాయపాలెం గ్రామానికి చెందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి యువజన నాయకులు పదిమల నరేష్ బుధవారం మసీదులో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీంగరాయపాలెం ముస్లిం లు నరేష్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు షేక్ బుడియా, యాకుబ్ పాషా, షాబీర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నం వెంకటనరసమ్మకు నివాళి

తిరుమలాయపాలెం : మండలంలోని దమ్మాయిగూడెం గ్రామంలో ఉన్నం వెంకటనరసమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు పత్తి నాగేశ్వరావు, ఆశీర్వాదం, షకీల్, మదార్, కూసుమంచి నాయకులు మంకెన వాసు, మాజీ సర్పంచ్ మోహన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు జీ.మోహన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులురమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



నవతెలంగాణ-దమ్మపేట

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ చేసిన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చి మంత్రివర్గంతో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వాసవిభవన్‌లో జరిగిన సమావేశంలో ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఆర్యవైశ్య కార్పొరేషన్ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచడమే కాకుండా మంత్రివర్గంతో చర్చించి నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రికి ఆర్యవైశ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు దారా ప్రసాద్, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు, దారా మల్లిఖార్జునరావు, కొనకళ్ళ చక్రధర్‌రావు, దొడ్డ వినోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి : సీఎం రేవంత్‌రెడ్డి ఆర్యవైశ్యుల కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేయడం పట్ల సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు అద్దంకి రమేష్, బిక్కుమళ్ల సుధాకర్, వద్దం బుజ్జి, బిక్కుమళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-జూలూరుపాడు

మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ ఇరుగు జీవన్ రాజ్ ఆదేశాల మేరకు బుధవారం సైబర్ నేరగాళ్లపై అవగాహనా సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలో ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు కలిగినా 1930 సైబర్ కాల్ సెంటర్ ఫోన్ చేయాలని లేదా వెంటనే 100 డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దయానంద్, జూలూరుపాడు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసిన కొడాలి

నవతెలంగాణ-అశ్వాపురం



భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి దామోదర్ రావును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కొడాలి వెంకటేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్డీవోను శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదివాసీ గ్రామాలను సందర్శించిన ఎంపీఓ

నవతెలంగాణ-పినపాక

మండలంలో 23 గ్రామపంచాయతీలలో 7 వలస ఆదివాసీ గ్రామాలు ఉన్నాయని ఆ గ్రామాలను సైతం స్థానిక సెక్రటరీలతో కలిసి సందర్శించామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. బుధవారం పినపాక మండలం జానంపేట పంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్, టీ.కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఉమేష్ చంద్ర నగర్ వలస ఆదివాసీ గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ రెండు గ్రామాలలో తాగునీటి సమస్య ఉందని తెలపడంతో పూర్తిస్థాయిలో తాగునీరు అందించే ప్రయత్నం చేశామని తెలిపారు. ఉమేష్ చంద్ర నగర్ లో ట్యాంక్ ఏర్పాటు చేసి ఇంటింటికి నీరు అందించేలా చూసామన్నారు. అలాగే సుందరయ్య నగర్ లో సైతం తాగునీటి సమస్యను తీర్చామన్నారు. మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో తాగు నుండి సమస్య ఉందని తెలిసిన వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ గల బోరు బాగు చేయించి నీరు అందించే ప్రయత్నం చేశామన్నారు. అనంతరం ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో పర్యటించి అక్కడ సమస్యలను తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు అందడం లేదని గ్రామస్తులు తెలపడంతో అక్కడ గల ట్యాంక్ ను స్వయంగా పరిశీలించారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో రోడ్డుకు ఇరువైపులా 20 అడుగుల మేర మార్కింగ్ చేశామని రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని తెలియజేశారు. పండ్ల దుకాణదారులకు షెడ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే దరఖాస్తు రూపంలో అందజేస్తే తన పరిధిలో ఉంటే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సెక్రటరీ జైపాల్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఐద్వా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా) ఆవిర్భావ వేడుకలు బుధవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి జెండా ఆవిష్కరించారు. 1980లో మోటూరి ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా సంఘంగా ఏర్పడి 1981 ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసుకొని దేశవ్యాప్తంగా ఒకటే పేరు ఉండాలని ఉద్దేశించి అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం గా ఏర్పడి మహిళలకు రక్షణగా, మహిళ హక్కుల సాధన కోసం పోరాడుతుందని అన్నారు. నిరంతరం మహిళలపై జరుగుతున్న దాడులకు, హింసకు, హత్యలకు, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతూ మహిళలకు అన్నీ విధాలుగా తోడుంటు, రక్షణ కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి.నాగలక్ష్మి, పి.లక్ష్మీకాంతం, ఎం.శాంతి, కృష్ణకుమారి, పి.దేవి, పి.ఇంద్రజ, డి.హశ్విత తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కుల గర్జన సభ పోస్టర్ ఆవిష్కరణ

ఆవిష్కరించిన మాలోత్ రాందాస్ నాయక్, భూక్య వీరభద్రం

నవతెలంగాణ-వైరాటౌన్



మార్చి 20న హైదరాబాదులో జరగనున్న గిరిజన హక్కుల గర్జన సభ పోస్టర్‌ను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం బుధవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్, భూక్యా వీరభద్రం మాట్లాడుతూ దేశంలో గిరిజనుల హక్కులను కాలరాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, గిరిజన ముద్దుబిడ్డ ఠాను నాయక్ 74వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 20వ తేదీన జరిగే గిరిజన హక్కుల గర్జన సభలో గిరిజనులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గిరిజన సంఘం అనేక హక్కుల సాధన కోసం పోరాడుతుందని, నేడు పోడు భూములకు హక్కు పత్రాలు సాధించడంలో కీలకపాత్ర పోషించిదని, వారి డిమాండ్ మేరకు పోడు రైతుల పొలాల్లో బోర్లు, విద్యుత్ సౌకర్యాలు కలిగే విధంగా కృషి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నియోజకవర్గం నాయకులు తేజావత్ కృష్ణ కాంత్, బానోత్ రాములు, నాగేశ్వరరావు, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టీజీపీఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చాపల మడుగు

- సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గా కోటేశ్వరరావు

నవతెలంగాణ-బోనకల్

తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టీజీపీఏ) జిల్లా కమిటీని వైరాలో గురుకుల పాఠశాలలో బుధవారం ఎన్నుకున్నారు. ఈ జిల్లా కమిటీలో మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన చాపలమడుగు నాగేశ్వరరావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్గా ప్రముఖ గాయకుడు చాపలమడుగు కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. కోశాధికారిగా బోయల నాగేశ్వరరావు ఎన్నికయ్యాడు. ఈ సమావేశంలో టిజిపిఏ జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. గురుకుల పాఠశాలలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక సభ్యులు జాకీ కుమార్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం పట్ల హర్షం

- మున్నూరుకాపు సంఘం

ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి క్యాబినేట్ మీటింగ్‌లో మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలోని సీక్వెల్ రిసార్ట్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీతో కలిసి పారా నాగేశ్వరరావు మాట్లాడారు. మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ క్యాబినేట్ ఆమోదం కు కృషి చేసిన జిల్లా మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్నూరుకాపు పిల్లలకు విదేశీ ఉద్య నిమిత్తం ఆర్థిక సహకారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కనిశెట్టి విజయ్ కుమార్, ట్రెజరర్ జాబిశెట్టి శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ అధ్యక్షులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య, ట్రస్ట్ బోర్డ్ కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య, ట్రెజరర్ పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన విద్యాచందన

నవ తెలంగాణ -టేకులపల్లి



మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ చట్టంలో ఏర్పాటు చేసిన నర్సరీలను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన బుధవారం పరిశీలించారు. ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, సులానగర్, గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల హరితహారం నర్సరీలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మొక్కలు రాని బ్యాగ్ లలో వేరే రకం గింజలు నాటాలని, షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయించాలని ఆదేశించారు. గొల్లపల్లి పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీ రవీంద్ర రావు, ఏపీవో కాలింగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, కార్యదర్శులు శ్వేత, పవిత్ర, ఉమా మహేష్, టీఏ దనలక్ష్మి, బీముడు, ఎఫ్ఏ లకాన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాముని సన్నిధిలో ప్రకటించడం శుభపరిణామం

- ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటన నిరాశ మిగిల్చింది
- భద్రాచలం అభివృద్ధి పట్ల శ్రీరామనవమి
- నాటికి నిర్దిష్ట ప్రకటన చేయాలి
- 5 పంచాయతీలపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- కరకట్ట నిర్మాణం సమస్యలపై శాశ్వత
- పరిష్కారం చూపాలి

అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల విజ్ఞప్తి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం వస్తున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి సమస్యలపై నిర్దిష్టమైన ప్రకటన చేస్తారని కోటి ఆశలతో ఎదురుచూసిన ప్రజలకు నిరాశ మిగిలిందని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పేర్కొన్నాయి. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీల ప్రెస్ మీట్‌లో అఖిల పక్షం తరుపున సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ముందుగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాముని సన్నిధిలో ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. భద్రాచలం నియోజకవర్గం సమస్యలతో పాటు పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యలు కరకట్ట, ఐదు గ్రామ పంచాయతీలు, శ్రీరాముడి ఆలయం అభివృద్ధి, ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయడం తదితర ప్రధాన అంశాలపై నిర్దిష్టంగా ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం పట్ల ప్రజలలో నిరాశ మిగిలిందని అన్నారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణంలో వరదల సందర్భంగా ముంపునకు గురైన ప్రజలు మానసిక ఇబ్బందులకు గురి అయ్యారని పోలవరం బ్యాక్ వాటర్ వలన నిర్వాసితులుగా మారే ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న కరకట్టను బలోపేతం చేయాలని, కరకట్టకు ఇరువైపులా చెట్లు పెరిగి నెర్రలు బారాయని, కరకట్ట బలోపేతం చేసి నెర్రలు సరిచేసి, రిపేర్లు చేయాలని అలాగే కరకట్టకు ఆరు స్లూయిజ్ లకు మరమ్మతులు చేసి అధునాతన మోటర్లు ఏర్పాటు చేయటం ద్వారా పట్టణంలోకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. భద్రాచలాన్ని ఆనుకొని ఉన్న ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణాలో కలపడం కోసం అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేసి, కేంద్ర బీజేపీ ద్వారా ఆర్డినెన్స్ తీసుకురావాలని, అందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దక్షిణాయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రాముని ఆలయం అభివృద్ధికి, సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కోరారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ మూడు రాష్ట్రాలకు కేంద్రంగా ఉన్నందున హాస్పటల్ నిరంతరం రోగులతో కిట కిట లాడుతున్నందున డాక్టర్లు ఇతర సిబ్బంది లేని కారణంగా తీవ్ర ఇబ్బంది జరుగుతుందని తక్షణమే సిబ్బంది కొరతను తీర్చాలని కోరారు.

తదితర సమస్యల పరిష్కారం కోసం ఖర్చు అయ్యే నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇటువంటి సమస్యలపై నిర్దిష్ట ప్రకటనను శ్రీరామనవమి నాటికైనా చేయాలని అఖిలపక్షం తరుపున విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్, బి.ఆర్.ఎస్ నాయకులు అరికెల తిరుపతిరావు, తెలుగుదేశం నాయకులు కొడాలి శ్రీనివాసరావు, ప్రజా పంథా మాస్ లైన్ నాయకులు కెచ్చెల కల్పన, మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్ సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు యంబి.నర్సారెడ్డి, శివాజీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం వివాదాల్లో బ్రాహ్మణపల్లి సొసైటీ

- సొసైటీలో ప్రతి వివాదానికి బీఆర్ఎస్ కారణం కావడం విశేషం

నవతెలంగాణ - బోనకల్



మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి సొసైటీ పాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి నిత్యం ఏదో ఒక వివాదంలో మునిగితేలుతూనే ఉంది. యాదృశ్యమో, కావాలని చేయటమో గాని ప్రతి సమస్యకు తొలుత బీఆర్ఎస్ కు చెందిన డైరెక్టర్లు, నాయకులు కారణం కావడం విశేషం. బ్రాహ్మణపల్లి సొసైటీ పాలకవర్గం ఆనాడు ఏకగ్రీవం అయింది. సొసైటీ అధ్యక్షుడిగా బీఆర్ఎస్‌కు చెందిన ఏనుగు నాగేశ్వరరావు (రాపల్లి) ఎన్నికయ్యాడు. పాలకవర్గం ఏర్పడిన కొద్ది కాలానికి సీఈఓగా కొనసాగుతున్న నారగాని వెంకటేశ్వరరావు సొసైటీలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని పాలకవర్గం అతనిని సస్పెండ్ చేసింది. దీంతో అతను కోర్టుకు వెళ్ళాడు. కోర్టులో వివాదం నడుస్తూనే ఉంది. వెంకటేశ్వర్లు సస్పెండ్ చేసిన తర్వాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చేపూరి నాగరాజుని తాత్కాలిక సీఈవోగా నియమిస్తూ పాలకవర్గం తీర్మానం చేసింది. ఆ సమయంలో కాంగ్రెస్ కు చెందిన కొంతమంది డైరెక్టర్లు ఒక పార్టీకి చెందిన వ్యక్తిని నియమించడానికి వీలులేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వివాదం ఇలా కొనసాగుతుండగానే మరల కొద్ది కాలానికే సొసైటీ భవనానికి బీఆర్ఎస్ రంగు వేశారు. దీంతో పాలకవర్గం లో కొంతమంది, రాపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ వివాదం కొంతకాలం వరకు సాగింది. ఈ క్రమంలో పూర్వ సీఈవో కోర్టుకు వెళ్లడం, కోర్టు డిసిఓకి ఆదేశాలు ఇవ్వటం, డిసిఓ బ్రాహ్మణపల్లి సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లను సీఈఓగా నియమిస్తూ ఆదేశాలు ఇవ్వడం దానిని పాలకవర్గం తిరస్కరిస్తూ వస్తుంది. డీసీఓ ఆదేశాలు జారీ చేయగానే కొద్ది రోజులకే మరలా వెంకటేశ్వర్లను సస్పెండ్ చేస్తున్నట్లు పాలకవర్గం తీర్మానం చేయటం వంటి సంఘటనలు చక చక జరుగుతూనే ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తాత్కాలిక సీఈవోగా విధులు నిర్వహిస్తున్న బీఆర్ఎస్‌కు చెందిన చేపూరి నాగరాజున సీఈవో నుంచి తొలగించాలని కాంగ్రెస్, సిపిఐ కి చెందిన ఆరుగురు డైరెక్టర్లు డిసిఓకి ఫిర్యాదు చేశారు. ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి చేపూరి నాగరాజును తొలగిస్తున్నట్లు తీర్మానం చేశారు. కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న చెన్నకేసి అనీల్ ను తాత్కాలిక సీఈవోగా నియమిస్తూ తీర్మానం చేస్తూ పనిలో పనిగా నాగరాజుని కూడా అసిస్టెంట్ సీఈవోగా నియమిస్తూ కూడా తీర్మానం చేశారు. ఈ తీర్మాన కాపీని సొసైటీ అధ్యక్షుడు డిసిఓ వద్దకు తీసుకెళ్లగా దానిని ఆయన తిరస్కరించారు. సొసైటీలో నాగరాజు ఉండటానికి వీలులేదని ఆ విధంగా తీర్మానం రాసి ఇస్తేనే తీసుకుంటానని లేకపోతే పాలకవర్గంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో చేసేది ఏమీ లేక అధ్యక్షుడు తాత్కాలిక సీఈవోగా అనిల్ ను నియమిస్తూ తీర్మానం రాసి డీసీఓకే అందజేశారు. ఈ వివాదం ఇంకా పూర్తిగా సమసి పోలేదు. పూర్వ సిఈఓగా పనిచేసిన, పాలకవర్గం సస్పెండ్ చేసిన వెంకటేశ్వర్లకు సొసైటీ వెంటనే 13 లక్షల 30 వేల 203 రూపాయలు చెల్లించాలని ఖమ్మం లేబర్ కమిషనర్ నోటీస్ జారీ చేయడం సంచలనంగా మారింది. ఈ విధంగా పాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి బ్రాహ్మణపల్లి సొసైటీని వివిధ రకాల సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. ఈ వివాదాలు ఎప్పటికీ పరిష్కారం అవుతాయో వేసి చూద్దాం.

ఆర్టీసీ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ భద్రాచలం రూరల్



టీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో నందు ఔట్సోర్సింగ్ విభాగంలో అసిస్టెంట్ మెకానిక్ వర్కర్స్‌గా పని చేస్తున్న కార్మికులకు రావలసిన మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా కార్మికుల ఎకౌంట్లో జమ చేయకుండా పీఎఫ్ డబ్బులు వాడుకున్న సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఖమ్మం వారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో పాటు భద్రాచలం డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. డిపో మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో వారికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి ఫోన్ ద్వారా కార్మికుల సమస్యలను వివరించారు. డీఎం చూసిన మేరకు డీఎం కార్యాలయం సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ.. ఆర్టీసీ డిపోలో అవుట్సోర్సింగ్ విభాగంలో పని చేస్తున్న కార్మికులకు నెల నెల వేతనాలు చెల్లించాలని నిబంధన ఉన్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడం లేదని పేర్కొన్నారు. వేతనాలు ఎప్పుడు చెల్లించేది అడిగేందుకు గత మూడు రోజులుగా కాంట్రాక్టర్ ని సంప్రదించేందుకు ఫోన్ ద్వారా ఎన్ని ప్రయత్నాలు చేసినా అందుబాటులోకి రావడం లేదని అన్నారు. ఈఎస్ఐ కార్డులు కూడా కార్మికులకు ఇవ్వలేదని పదిమంది కార్మికులకు పిఎఫ్ నెంబర్లు కూడా ఇవ్వలేదని ఈ సమస్యలన్నిటినీ పరిష్కారం చేయాలని వినతి పత్రం ద్వారా ఆర్టీసీ ఆర్ఎం మరియు డిఎం లను సిఐటియు కోరింది.

వారు స్పందిస్తూ ఒకటి రెండు రోజుల్లో కాంట్రాక్టర్ తో మాట్లాడి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు పట్టణ నాయకులు గడ్డం స్వామి, ఔట్సోర్సింగ్ వర్కర్స్ పాయం ఎర్రబాబు, నరేష్, రంగారెడ్డి, చలపతిరావు, మహేష్, వెంకటేష్, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జీరో విద్యుత్ బిల్లుల కోసం అవస్థలు



నవతెలంగాణ-బోనకల్

ప్రజాపాలనలో దరఖాస్తులు ఇచ్చినప్పటికీ కొన్ని లోపాల వల్ల జీరోలు కానీ వినియోగదారుల అవస్థలు వర్ణాతీతంగా ఉన్నాయి. జీరో విద్యుత్ బిల్లుల రాని వారికోసం మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో హెల్ప్ డెస్క్‌లో బారులు తీరారు. రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తెల్ల రేషన్ కార్డుదారులకు 200ల లోపు యూనిట్లు వచ్చిన వారికి ఉచిత విద్యుత్ ప్రకటించింది. అయితే ప్రజా పాలన ఆరు గ్యారెంటీల గ్రామ సభలో పథకాల కోసం లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారు. తదనంతరం గత నెల రీడింగ్ సమయంలో విద్యుత్ శాఖ అధికారులు వివరాలు కూడా నమోదు చేసుకున్నారు. అయితే ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ మార్చి నెలలో జీరో బిల్లు వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. మండలంలో అత్యధిక మందికి 200 యూనిట్లలోపు వారికి జీరో కరెంట్ బిల్లు రాగా కొంత మందికి రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జీరో బిల్లు రానివారు కంగారు పడగొద్దని రేషన్ కార్డు ఉండి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నవారు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజాపాలన కౌంటర్లలో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు జీరో బిల్లులు రాని పేదలు అనేక మంది లబ్దిదారులు మండల పరిషత్ కార్యాలయాల్లో బారులు తీరారు. తెల్ల రేషన్ కార్డు, ప్రజా పాలన గ్రామసభకు సంబంధించిన జిరాక్స్, ఆధార్ కార్డులతో ప్రజాపాలన సేవా కేంద్రంలో అందించారు. అలా దరఖాస్తు ఇచ్చిన వారందరికీ ఓటిపి వస్తుందని తద్వారా వివరాల నమోదు చేయడం జరుగుతుందని చెబుతున్నప్పటికీ ముందుగా దరఖాస్తులు ఇచ్చిన చాలామందికి అట్లాంటి ఓటీపీలు ఏమి రాకపోవడంతో లబ్దిదారులలో గందరగోళం నెలకొంది. దీంతో ఎంపీడీవో కార్యాలయానికి రెండు రోజులుగా వివరాల కోసం వినియోగదారులు బారులు తీరారు. అధికార యంత్రాంగం జీరో బిల్లు రాని వారికి స్పష్టమైన సమాచారం ఇవ్వాలని లేకుంటే కరెంటు బిల్లు గడువు దాటే లోపు పెనాల్టీ రూపంలో మరింత అధిక బిల్లులు చెల్లించే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు.

విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలి

నవతెలంగాణ-మణుగూరు



విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు పిల్లర్ శెట్టి హరిబాబు అన్నారు. బుధవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలో వారు పాల్గొన్నారు. మణుగూరు మున్సిపాలిటీ గాంధీబొమ్మ సెంటర్‌లోని జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల వార్షికోత్సవం, కాంప్లెక్స్ స్థాయి టిఎల్ఎం మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానల్లో ఉండాలంటే విద్య వల్లనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కరకగుడెం

తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ఇప్పటికే ఐదు ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ సంధ్య, ఆర్ఐలు హుస్సేన్, రాజు, వైస్ ఎంపీపీ శైలజ, మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, సీనియర్ నాయకులు, పోలబోయిన శ్రీవాణి, తోలేం నాగేశ్వరావు, ఎంపీటీసీ మునీంద్ర, వసంతరావు, పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

నవతెలంగాణ-బూర్గంపాడు

మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తేజావత్ సూర్యంను బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఉమ్మడి పంచాయతీగా ఉన్న సమయంలో మోరంపల్లి బంజర్ పంచాయతీకి మూడుసార్లు సర్పంచుగా పాలించి పంచాయతీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. సూర్యంకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మోరంపల్లిబంజర్ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామకొండారెడ్డి, పేరం చిన్నపరెడ్డి, యారం కష్టారెడ్డి, చారి, పుల్లారెడ్డి, పవన్, నాగేంద్ర, బాబు, యన్నం వెంకటేశ్వర్లు, చిన్నబాబు, ఆదిరెడ్డి, సీపీఐ నాయకులు సీతారామిరెడ్డి, సుబ్బారెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు దామోదర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓసీ టు కార్మికులకు కన్వేయన్స్ సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-మణుగూరు

ఓసి టు కార్మికులకు కన్వేయన్స్ సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కి మెమోరండం అందించారు. అనంతరం ఏరియా సెక్రటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ అన్ని మైన్స్ డిపార్ట్మెంట్ ల వద్ద మహిళా కార్మికులకు రెస్ట్ రూమ్ నిర్మించాలన్నారు. సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న జనరల్ మజ్దూర్లకు పాత పద్ధతిలోనే సీనియారిటీని పరిగణంలోకి తీసుకోవాలన్నారు. క్వార్టర్ కౌన్సెలింగ్ ముందే ఎలక్ట్రికల్ సివిల్ రిపేరు పనులు చేయించాలన్నారు. గోదావరి ఇంటెక్ వద్ద వాష్ రూమ్ నిర్మించాలన్నారు. తదితర డిమాండ్లపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ మేకల ఈశ్వర్, ఆఫీస్ బేరర్స్ జి.గంగాధర్, ఆవుల నాగరాజు, ఆదార్ల సురేందర్, ఆడపు రాజశేఖర్, ఫిట్ సెక్రటరీ రవి పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం : ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

నవతెలంగాణ-మణుగూరు

2024 పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధమైనట్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలను రాజకీయ పార్టీలు ఎలా అనుసరించాలో వివరించారు. పినపాక నియోజకవర్గం లో ఏడు మండలాల ఓటర్ల లిస్టులను అందజేశారు. పార్లమెంటు ఎన్నికలు సందర్భంగా రాజకీయ పార్టీలు అందరూ కూడా సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు.

యువకులు స్వయం కృషితో ముందుకు సాగాలి

మణుగూరు : యువకులు స్వయం కృషితో ముందుకు సాగాలని, ఉద్యోగం రాలేదని బాధపడకుండా స్వయం ఉపాధితో ముందడుగు వేయాలని ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్ సూచించారు. బుధవారం మణుగూరు మున్సిపాలిటీ, కొత్త కొండాపురం గ్రామంలో గ్రీన్ ఫామ్ (నాటు కోళ్ల ఫారం)తో ముందుకెళ్తు, నలుగురికి ఆదర్శంగా ఉన్న ఆదివాసీ కోడి నాగరాజును అభినందించి సన్మానించారు.

బీటీపీఎస్ క్రీడాకారులను అభినందించిన సీఈ బిచ్చన్న

మణుగూరు: బీటీపీఎస్ క్రీడాకారులను సీఈ బిచ్చన్న అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం గత ఐదు రోజులుగా (కేటీపీఎస్) కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ చేల్పూర్ నందు జరిగిన టీఎస్ జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ క్రికెట్ టోర్నమెంట్ లో బిటిపిఎస్ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి తృతీయ స్థాయి స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సెక్రటరీ కల్తీ నరసింహారావు, బాబురావు, సత్యనారాయణ, మురళీకృష్ణ, ఉదయ్ కిరణ్, అశోక్ రెడ్డి, కార్తీక్ పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలిపిన మున్నూరు కాపు నాయకులు

నవతెలంగాణ-ముదిగొండ

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనను హర్షిస్తూ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ముదిగొండలో సిఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మంత్రిలు తుమ్మల నాగేశ్వరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కనపర్తి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ పసుపులేటి దేవేందర్, మాజీ ఎంపిపి పసుపులేటి లక్ష్మి,కాపు సంఘం నాయకులు గుంటి కాశయ్య పాల్గొన్నారు.

యాదవ, కురమ కార్పొరేషన్ ఏర్పాటు అన్ని వర్గాలకు ప్రయోజనం

నవతెలంగాణ-వేంసూరు

ఏళ్ల తరబడి పోరాటాలు చేసి నిరీక్షిస్తున్న సమయంలో యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె హరిబాబు యాదవ్ హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు మేకల రాముల యాదవ్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటాలు, ధర్నాలు, దీక్షలు, పాదయాత్రలు అసెంబ్లీ ముట్టడి వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయటం ఈ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు.

ఇదెక్కడి న్యాయం..?

- న్యాయమూర్తి పదవి ఇవ్వొద్దనడానికి రాజకీయ నేపథ్యం తగిన కారణం కాదు
- మనోజ్ పులంబి మాధవన్ సీపీఐ(ఎం) సానుభూతిపరుడనే కేంద్రం అభ్యంతరం
- తిరస్కరించిన సుప్రీంకోర్టు కొలీజియం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేరళ హైకోర్టు న్యాయమూర్తి నియామకంపై కేంద్ర ప్రభుత్వ అభ్యంతరాన్ని సుప్రీంకోర్టు కొలీజియం తిరస్కరించింది. న్యాయమూర్తి పదవి ఇవ్వొద్దనడానికి రాజకీయ నేపథ్యం తగిన కారణం కాదని పేర్కొంది. న్యాయవాది మనోజ్ పులంబి మాధవన్‌ను కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా నియమిస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ప్రతిపాదించింది. అయితే కొలీజియం ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. "మాధవన్ సీపీఐ(ఎం) సానుభూతిపరుడు. ఆయన ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం హయాంలో 2010, 2016-2021లో గవర్నమెంట్ ప్లీడర్‌గా కూడా పని చేశారు" అనే కారణంతో ఆయన అభ్యర్థిత్వాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు కొలీజియం "మాధవన్ సీపీఐ(ఎం) సానుభూతి పరుడిగా పరిగణిస్తారనే వాదన చాలా అస్పష్టంగా ఉంటుంది. ఆయనకు రాజకీయ నేపథ్యం ఉందనే వాస్తవం అన్ని సందర్భాల్లోనూ తగిన కారణం కాకపోవచ్చు" అని కేంద్రం సూచనను తిరస్కరిస్తూ కొలీజియం తన తీర్మానంలో పేర్కొంది. వాస్తవానికి, మాధవన్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పనిచేయడం వల్ల ఆయన వివిధ న్యాయ శాఖలలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉన్న కేసులను వాదించడంతో తగినంత అనుభవం సంపాదించి ఉంటాడని కొలీజియం తీర్మానం నొక్కి చెప్పింది. "ఉదాహరణకు ఇటీవల కాలంలో ఒక న్యాయవాది హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అయితే ఆమె ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ముందు ఆమె ఒక రాజకీయ పార్టీకి ఆఫీస్ బేరర్‌గా ఉన్నారు" అని తీర్మానంలో పేర్కొంది.

మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఎల్ విక్టోరియా గౌరీ నియామకాన్ని కొలీజియం గుర్తు చేసింది. జస్టిస్ గౌరీ మద్రాసు హైకోర్టుకు న్యాయమూర్తిగా నియామకం కాక ముందు న్యాయవాదిగా ఉన్నప్పుడు బీజేపీలో ఉన్నారు. న్యాయమూర్తి పదవికి అనర్హులంటూ చేసే రాజకీయ నేపథ్యం ఆధారిత వాదనలను కొలీజియం తిరస్కరించింది. కేరళ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించేందుకు మాధవన్‌తో పాటు ఆరుగురు న్యాయవాదుల పేర్లను మార్చి 12న కొలీజియం సిఫారసు చేసింది. మాధవన్ షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన 35 తీర్పులను నివేదించారు. అయితే, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆయన నియామకంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. న్యాయమూర్తులలో కొందరికి ఆయన పనితీరును నేరుగా అంచనా వేయడానికి అవకాశం లేదని, కానీ మొత్తం అభిప్రాయం సానుకూలంగా ఉందని కొలీజియం పేర్కొంది.

ఆదివాసులకు వసతులు కల్పించాలి

- కలెక్టరేట్ ఎదుట బైటాయింపు



నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కుమురం భీం కాలనీలో నివాసముంటున్న ఆదివాసులకు పట్టాలతో పాటు మౌలిక వసతులు కల్పించాలని తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు గోడం గణేష్ అన్నారు. బుధవారం ఆదివాసులు నోటికి నల్లగుడ్డలు కట్టుకొని ర్యాలీగా కలెక్టరేట్ వరకు వచ్చారు. ప్రధాన గేటు ఎదుట బైటాయించి నినాదాలు చేశారు. వీరి ఆందోళనకు బీజేపీ రాష్ట్ర నాయకులు చిట్యాల సుహాసినిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ.. ఏండ్లుగా కుమురం భీం కాలనీ ఆదివాసులు పట్టాలు, మౌలిక వసతుల కోసం ఉద్యమాలు చేస్తున్నా అధికారుల నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదన్నారు. ఇలానే నిర్లక్ష్యం చేస్తే ఆదివాసులు మరో మిలిటెంట్ ఉద్యమం చేయాల్సి వస్తుందన్నారు. కాలనీలో నివాసం ఉంటున్న వారికి జీవో 58 ప్రకారం పట్టాలు జారీ చేయడంతో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు చిట్యాల సుహాసినిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదివాసుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క స్పందించి ఆదివాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గోడం నగేష్‌కు బీజేపీ టికెట్..!

- సిట్టింగ్ ఎంపీ సోయంకు తప్పని నిరాశ
- త్వరలోనే నా నిర్ణయం వెల్లడిస్తా : బాపురావు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంలో బీజేపీ నుంచి గోడం నగేష్ బరిలో దిగనున్నారు. బీఆర్ఎస్ నుంచి ఇటీవల కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆయనకు ఆ పార్టీ అధిష్టానం బుధవారం టికెట్ ఖరారు చేసింది. దీంతో ఆ పార్టీ తరపున ప్రస్తుతం ఎంపీగా ఉన్న సోయం బాపురావుకు నిరాశ ఎదురైంది. ఒకటి, రెండ్రోజుల్లో ఆయన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది. ఆయన కాంగ్రెస్‌లోకి వెళ్తారనే ప్రచారం జరుగుతోంది. "నా వ్యూహం నాకుంది. ప్రస్తుతం బీజేపీలో ఉన్నాను. త్వరలోనే నా నిర్ణయాన్ని వెల్లడిస్తాను" అని సోయం బాపురావు తెలిపారు.

ఉద్యోగ సంఘాలతో నేడు మంత్రివర్గ ఉపసంఘం భేటీ

- 317 జీవో సమస్యలపై చర్చ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాలతో గురువారం సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో 317 జీవోపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం కానుంది. ఉపసంఘం చైర్మెన్ దామోదర రాజనర్సింహ,సభ్యులు మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొంటారు. 317, 46 జీవోల వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చ జరగనుంది. ఇదే విషయంపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి వర్గ ఉపసంఘం మంగళవారం సమావేశమై పలు అంశాలను చర్చించిన విషయం తెలిసిందే. 317 జీవోలోని లోటుపాట్లు, పలు అంశాలపై లోతుగా అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఫిర్యాదులను స్వీకరించడానికి గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలనీ, రాష్ట్ర సర్వీసెస్ శాఖ సెక్రెటరీ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని ప్రకటించారు.





సీఈసీల నియామకంపై అత్యవసర విచారణ

15న విచారించేందుకు సీజేఐ డివై చంద్రచూడ్ నిర్ణయం

ఈసీల నియామకానికి సెలక్షన్ కమిటీ సమావేశంపై అధిర్ రంజన్ చౌదరి లేఖ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సీఈసీ, ఈసీల నియామకాల అంశం మరోసారి వివాదానికి దారితీసింది. ప్రధాన ఎన్నికల అధికారి (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (సీఈ) నియామకాల కోసం కొత్తగా తీసుకొచ్చిన చట్టాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్ల అత్యవసర విచారణ చేపట్టాలని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) తాజాగా అభ్యర్థించింది. ఇందుకు అంగీకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. శుక్రవారం (మార్చి 15న) విచారణ జరుపుతామని వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)లో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేసేందుకు కేంద్రం సిద్ధమవుతున్న వేళ.. ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది. ప్రధాని మోడీ, కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్నా ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనుంది. తాజా నియామకాలను సవాల్ చేస్తూ ఇటీవల కాంగ్రెస్ నేత సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీన్ని కూడా శుక్రవారం విచారించనుంది.

కొత్త చట్టం

ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకు.. ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కలిసి సీఈసీ, ఈసీ నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకం, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి గతేడాది డిసెంబర్‌లో కేంద్రం కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. దాని ప్రకారం ఈసీల నియామక బాధ్యతలను సెర్చ్, ఎంపిక కమిటీలు నిర్వహించనున్నాయి. ఈ ఎంపిక కమిటీలో సీజేఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్రమంత్రిని చేర్చింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి.

ఈసీల నియామకానికి సెలక్షన్ కమిటీ సమావేశంపై అధిర్ రంజన్ చౌదరి లేఖ

త్వరలో ఎన్నికల కమిషన్‌లో ఇద్దరు కొత్త కమిషనర్లు నియామకమయ్యే అవకాశం ఉన్నది. ఈనెల 15న ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ సమావేశం జరుగనున్నది. కమిషనర్ల నియామకం తరువాత సార్వత్రిక ఎన్నికల నగారా మోగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు మరో ఐదారు రోజులు పడుతుందని పేర్కొన్నాయి. సెలక్షన్ కమిటీ సమావేశానికి ముందు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌదర్ న్యాయశాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఎలక్షన్ కమిషనర్ పదవికి ఎంపిక చేసిన అభ్యర్థుల బయోడేటాతో వివరాలను పంపాలని మంత్రిత్వ శాఖను కోరారు.

ఈ నెల 14న మధ్యాహ్నం 12 గంటలకు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసేందుకు హైపవర్ ప్యానెల్ సమావేశం జరుగుతుందని సమాచారం.

తాగునీటి కోసం కర్నాటక సీఎంని కలుస్తాం

అధికారులు, కౌన్సిలర్లు బాధ్యతగా పనిచేయాలి

తాగునీటి, విద్యుత్ అధికారుల సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ -నల్లగొండ టౌన్

రాష్ట్రానికి తాగునీటి కోసం ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో త్వరలోనే కర్నాటక ముఖ్యమంత్రిని కలుస్తామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని బుధవారం నల్లగొండ మున్సిపాలిటీలో తాగునీరు, విద్యుత్ సరఫరాలపై కౌన్సిలర్లు, అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా 3 నెలల పాటు మున్సిపల్, మిషన్ భగీరథ, ట్రాన్స్‌కో అధికారులు, కౌన్సిలర్లు బాధ్యతగా పని చేయాలని సూచించారు. వర్షాలు లేక ఈ సంవత్సరం బోర్లన్నీ ఎండిపోయాయని, ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

25 ఏండ్లలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని, అందువల్ల నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పని చేయా లని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నచోట తక్షణమే పరిష్కరించాలని, విద్యుత్ లైన్లు మార్చా ల్సిన చోట, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర మెటీరియల్ అవస రమైతే బడ్జెట్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. కొన్ని వార్డులలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని, పట్టణంలో రోజు విడిచి రోజు 20 నుంచి 30 నిమిషాలు తాగు నీరు సరఫరా అవుతోందని, కొన్నిచోట్ల లీకేజీలు అవుతున్నాయని, వాటిని అరికట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మాట్లాడుతూ.. తాగునీటి సమస్యలు ఉంటే అవసరమైతే అదనపు ట్యాంకర్లను పంపించి సరఫరా చేస్తామని, అయితే నీటిని పొదుపుగా.. జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. అంతకుముందు మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటేశ్వర్లు జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సరఫరాపై వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్, ట్రాన్స్‌కో ఎస్ఈ చంద్రమోహన్, ఆర్డీఓ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ రంగాల్లో 250 స్టార్టప్‌లు

- 2029 కల్లా 50 వేల కొత్త ఉద్యోగాల కల్పన
- ఎవిజిసి-ఎక్స్ఆర్ విధానాన్ని ఆమోదించిన కేరళ క్యాబినెట్

తిరువనంతపురం : యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాల్టీ (ఎవిజిసి-ఎక్స్ఆర్) విధానాన్ని కేరళ కాబినెట్ బుధవారం ఆమోదించింది. ఈ విధానం కింద ఇటువంటి 250 కంపెనీలను నెలకొల్పి, విస్తరించాలన్నది ప్రభుత్వ లక్షంగా వుంది. 2029 నాటికల్లా ఈ రంగంలో కొత్తగా 50వేల ఉద్యోగాలను సృష్టించాలని భావిస్తున్నారు. దీని ద్వారా ఎవిజిసి-ఎక్స్ఆర్ పరిశ్రమలో భారతదేశ ఎగుమతి ఆదాయాల్లో 10శాతం వాటా రాష్ట్రానికి వుండాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ రంగంలో అభివృద్ధి సాధించేందుకు కేరళ స్టార్టప్ మిషన్, కేరళ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్, కేరళ డిజిటల్ యూనివర్శిటీ, కేరళ రాష్ట్ర చలనచిత్రాభివృద్ధి సంస్థ, కేరళ టెక్నికల్ యూనివర్శిటీ, కేరళ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఇమేజింగ్ టెక్నాలజీ, కేరళ డెవలప్‌మెంట్ ఇన్నొవేషన్ స్ట్రాటజీ కౌన్సిల్, కేరళ నాలెడ్జ్ ఎకనామీ మిషన్‌లు సంయుక్తంగా కృషి చేయనున్నాయి. స్టార్టప్ మిషన్ ప్రారంభిస్తున్న టెక్నాలజీ హబ్‌ను కూడా విస్తరించనున్నారు. ఈ రంగానికి సంబంధించిన సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ (సీఓఈ)ని కూడా తిరువనంతపురంలో ప్రారంభిస్తారు. నైపుణ్యాల అభివృద్ధికి, కొత్త కొత్త ఆవిష్కరణలు, వినూత్న పరిశోధనలు, అభివృద్ధికి ఈ సెంటర్ ఒక చుక్కానిలా వ్యవహరిస్తుంది.

ఎవిజిసి-ఎక్స్ఆర్ ల్యాబ్‌ల డిజిటల్ పోస్ట్ ప్రొడక్షన్‌కు ఈ సిఓఇ అవసరమైన మౌలిక సదుపాయాలను అందచేస్తుంఇ. మోషన్ కేప్చర్, 2డి, 3డి యానిమేషన్ వంటి పోస్ట్ ప్రొడక్షన్ సాంకేతికతలను, హై స్పీడ్ రెండరింగ్‌తో పాటూ ఇతర సదుపాయాలను అందచేస్తుంది. కొత్తగా తలెత్తే ధోరణులపై దృష్టి పెడుతూ పరిశ్రమలోని నిపుణులతో భాగస్వామ్యం కలిగి పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలు చేపడుతుంది. ఈ రంగంలో పారిశ్రామికా భివృద్ధికి రూ.200కోట్ల నిధులు కేటాయిస్తారు. పరిశోధనకు రూ.50కోట్లను అందచేయనుంది. ఈ రంగంలోని కళాకారులతో సహకార సంస్థలను కూడా ఏర్పాటు చేయనున్నారు.

బేర్ పంజా

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. బుధవారం బీఎస్ఈ సెన్సెక్స్ భారీ పతనాన్ని చవి చూసింది. అమ్మకాల ఒత్తిడితో 906 పాయింట్లు లేదా 1.23 శాతం క్షీణించి.. 72,762కు దిగజారింది. ఇంట్రాడేలో 1300 పాయింట్లు మేర పతనమయ్యింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 338 పాయింట్లు లేదా 1.5 శాతం కోల్పోయి 21,998 వద్ద ముగిసింది. ఒక్క పూటలోనే రూ.14 లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరయ్యింది. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. 11 గంటల తర్వాత ఒక్క సారిగా నష్టాల వైపు జారుకున్నాయి. ఆ తర్వాత ఏ స్థాయిలోనూ కోలుకోలేకపోయాయి. గడిచిన మూడు సెషన్లలో బీఎస్ఈ మార్కెట్ కాపిటలైజేషన్ రూ. 20.69 లక్షల కోట్లు హరించుకుపోయి.. రూ.372 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. అంటే దాదాపు రూ.21 లక్షల కోట్లు మదుపర్లు నష్టపోయారు.

ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించినప్పటి నుంచి దలాల్ స్ట్రీట్‌లో సెగలు మొదలయ్యాయి. ఏఏ కార్పొరేట్ కంపెనీలు ఏ ప్రధాన పార్టీకి కొమ్ముగాశాయనే వివరాలు వెల్లడి కానున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు ముందు జాగ్రత్తగా అమ్మకాలకు దిగుతున్నారు. కాగా.. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ పరిణామం చోటు చేసుకోవడం బీజేపీ వర్గాలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోన్నాయని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. అదానీ షేర్లు భారీ పతనాన్ని చవి చూస్తున్నాయి. పేటీఎం, అదానీ పవర్ సహా 1,010 స్టాక్స్ లోహర సర్క్యూట్‌ను తాకడం గమనార్హం.

బుధవారం సెషన్‌లో బీఎస్ఈలో 290 షేర్లు మాత్రమే రాణించగా.. 3,202 స్టాక్స్ పతనాన్ని చవి చూశాయి. మరో 38 సూచీలు యథాతథంగా నమోదయ్యాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ఏకంగా 6.81 శాతం క్షీణించి రూ.2,909.80కి దిగజారింది. గడిచిన ఐదు సెషన్లలో ఈ సూచీ 11.52 శాతం నష్టాన్ని చవి చూసింది. ఒక్క పూటలోనే అదాని గ్రీన్ ఎనర్జీ సూచీ 8.33 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 9.14 శాతం, అదానీ పవర్ 5 శాతం, అదానీ పోర్ట్స్ 6.47 శాతం చొప్పున పతనమయ్యాయి. సెన్సెక్స్ 30లో ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, నెస్లే ఇండియా ఇండియా షేర్లు లాభపడ్డాయి. మరోవైపు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ నష్టాలను చవి చూశాయి. అన్ని రంగాల సూచీలు నేల చూపులు చూశాయి. రియాల్టీ, మీడియా, పిఎస్‌యు బ్యాంక్, టెలికాం, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్స్ రంగాలు 4-6 శాతం పతనమయ్యాయి. సెబీ చీఫ్ వ్యాఖ్యల నేపథ్యంలో స్మాల్, మిడ్ క్యాప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్, మిడ్ క్యాప్ సూచీలు 5 శాతం, 4 శాతం చొప్పున పడిపోయాయి. మార్కెట్ల వరుస పతనం నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

15న ఎల్బీ స్టేడియంలో సీఎం ఇఫ్తార్ విందు

ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పవిత్ర రంజాన్ మాసంలో తొలి శుక్రవారమైన ఈ నెల15న ఎల్బీ స్టేడియంలో ఇఫ్తార్ విందును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ బుధవారం సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇఫ్తార్ విందులో ముస్లీం సోదరుల నమాజ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరికీ భోజన ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.



రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే కమ్యూనిస్టుల కర్తవ్యం

- సమస్యలపై పోరాటాల ద్వారానే ప్రజా మద్దతును పొందగలుగుతాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-ఖమ్మం

మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే నేడు కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. దేశంలో మతోన్మాదశక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు, అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని, దాన్ని తిప్పికొట్టడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. ఒకవైపు మతోన్మాద శక్తులను ఎదుర్కొంటూనే మరోవైపు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని, పోరాటాలతోనే ప్రజా మద్దతును పొందగలుగుతామని స్పష్టంచేశారు. ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్యకర్తలు అహర్నిశలు పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశాన్ని దోచుకుంటున్న బీజేపీ.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అనేక రకాలుగా మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నదని, ఆ రాజకీయాల్లో పడి దేశ ప్రజలు మోసపోవద్దన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేశాకే ఓటు అడగాలని ప్రజా ప్రతినిధులను ప్రశ్నించాలని తెలిపారు. వేసవి తీవ్రతతో నీళ్ళు లేక పంటలు ఎండిపోతున్నందున ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలులో అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, నండ్ర ప్రసాద్, ఊరడి సుదర్శన్ రెడ్డి, గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి, మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, వశపొంగు వీరన్న, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, బింగి రమేష్, మల్లెల సన్మతరావు, తదితరులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం

- ఎలక్టోరల్ బాండ్ల వివరాలు గడువులోగా వెల్లడిస్తాం :సీఈసీ రాజీవ్ కుమార్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎలక్టోరల్ బాండ్ల వివరాలను గడువు లోగా బహిర్గతం చేస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ అన్నారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు సుప్రీం కోర్టు గడువులోగా వెల్లడిస్తామని తెలిపారు. బుధవారం జమ్మూ కాశ్మీర్‌లో మీడియాతో ఆయన అన్నారు. ఎస్‌బీఐ నుంచి ఆ సమాచారం అందిన విషయాన్ని ధ్రువీ కరించారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. దేశ వ్యాప్తంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూస్తామని చెప్పా రు. జమ్మూ కాశ్మీర్‌తో సహా దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లు ఈ ప్రజాస్వామ్య పండగలో ప్రతిఒక్కరూ ఎంతో ఆసక్తిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఈసీ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. తప్పుడు వార్తలపై ఎప్పటికప్పుడు స్పందించేందుకు గాను ప్రతీ జిల్లాలో ఒక సోషల్ మీడియా సెల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అభ్యర్థులందరికీ సరైన భద్రత సమకూర్చడంతోపాటు కేంద్ర బలగాలను దించుతామన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆన్‌లైన్ నగదు బదిలీపైనా పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. 'మార్చి 12 నాటికి ఎస్‌బీఐ ఎలక్టోరల్ బాండ్ల డేటా అందించాల్సి ఉండగా, ఆ వివరాలు మాకు అందాయి. ప్రజలకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. కమిషన్ అనేది పారదర్శ కతకు ఎప్పుడూ అనుకూలమే. గడువులోగా దాన్ని బహిర్గతం చేస్తాం' అని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు.

నేటితో ముగియనున్న ఇంటర్ ప్రధాన పరీక్షలు

- 22,409 మంది విద్యార్థుల గైర్హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ ప్రధాన పరీక్షలు గురువారంతో ముగియనున్నాయి. గతనెల 28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈనెల 19 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. గురువారం ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు కెమిస్ట్రీ, కామర్స్ పేపర్-2 పరీక్షలు కొనసాగుతాయి. రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కెమిస్ట్రీ, కామర్స్ పేపర్-1 పరీక్షను నిర్వహించామని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 5,14,400 మంది దరఖాస్తు చేయగా, 4,91,991 (95.7 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. 22,409 (4.3 శాతం) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఒకరు, జగిత్యాలలో ఎనిమిది మంది, నిజామాబాద్‌లో ఇద్దరు, వికారాబాద్‌లో ఒకరు కలిపి మొత్తం 12 మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులను నమోదు చేశామని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం మ్యాథమెటిక్స్, బాటనీ, పొలిటికల్ సైన్స్ పేపర్-1 పరీక్షకు సెట్ సీ ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశామని వివరించారు. జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్ జిల్లాల్లో ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులు వెళ్లి పరీక్షను పరిశీలించారని పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జరిగిందని తెలిపారు.




బీఆర్ఎస్ హయాంలో పది రెట్ల అప్పుల భారం

- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్‌తో బీడు భూములు సస్యశ్యామలం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పుల భారాన్ని 10రెట్లు పెంచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో రూ.47.54 కోట్లతో ఏర్పాటు చేయనున్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, రూ.5.30 కోట్లతో ఉత్తమ్ పద్మావతి శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పునరుద్ధరణ కార్యక్రమాలకు మంత్రులు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా శాంతినగర్, రెడ్లకుంట్ల గ్రామాల్లో పదివేల ఎకరాల వరకు పంటలు సాగు చేసే అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తుందన్నారు. ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 3,500 మంది నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు అందివ్వనున్నట్టు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మార్చి ఒకటో తేదీ నుంచి తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. కోదాడలో పట్టణంలో రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, పాండు రంగారావు, యెర్నేని బాబు, రామారావు, పార సీతయ్య, సాధినేని అప్పారావు, గంగావరపు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సాబుదానా అనగానే అదేదో ఒక పంట నుండి వచ్చిందని లేదా మొక్కలకు పండుతుందని అనుకుంటారు చాల మంది. సాబుదానా దేన్నుంచి తయారవుతుంది? దాని ముడిసరుకేంటి? అని ఎప్పుడైనా ఆలోచించారా? సాబుదానా 'కర్ర పెండలం' అనే దుంప నుంచి తయారవుతుంది. సాబుదానాలో రెండు రకాలు ఉంటాయి. వేయించి, ఎండబెట్టే సాధారణ సాబుదానాతోపాటు.. ఆవిరి మీద ఉడికించి ఎండబెట్టే నైలాన్ సాబుదానా కూడా ఉంటుంది. ఈ రెండు రకాల సాబుదానాలు మూడు సైజుల్లో తయారవుతాయి. మన దేశంలో తమిళనాడులోని సాలెం, ఆంధ్రప్రదేశ్‌లోని సామర్లకోటల్లో ఇవి తయారవుతున్నాయి.



సాబుదానాతో ఆరోగ్యంగా...

తెల్లటి ముత్యాల మాదిరిగా కనిపించే సాబుదానాలో ఎన్నో పోషకాలు దాగున్నాయి. సాబుదానా రోజూ తింటే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

సాబుదానా తయారీ విధానం : కర్ర పెండలాన్ని తొక్కు తీసి దంచి చిన్న ముక్కలుగా చేస్తారు. ఈ ముక్కలను పెద్ద పెద్ద ట్యాంకుల్లో నానబెడతారు. తర్వాత మూడు నుంచి 8 గంటలపాటు కదల్చకుండా ఉంచితే అడుగున గంజిలాంటి పదార్థం పేరుకుంటుంది. దీన్ని సేకరించి ఎండబెట్టి ఫ్యాక్టరీకి తరలిస్తారు. ఉండలుగా తయారుచేసి పాలిష్ పడతారు. తర్వాత సోలార్ డ్రయింగ్ చేస్తారు. ఈ ప్రాసెస్‌తో చివరికి తెల్లని ముత్యాల్లాంటి సాబుదానా తయారవుతాయి.

ప్రయోజనాలెన్నో...

సాబుదానాలో ప్రొటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలోని పిండిపదార్థాలు రోజంతటికి కావాల్సిన శక్తిని శరీరానికి అందిస్తాయి. జీర్ణవ్యవస్థ పనితీరుపైనా ప్రభావం చూపుతాయి. తద్వారా మలబద్ధకం లాంటి జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి.

ఎముకలను బలంగా మారుస్తాయి: సాబుదానా రోజూ తింటే ఎముకలు దృఢంగా మారుతాయి. ఇందులో అధిక మొత్తంలో కాల్షియం, మెగ్నీషియం ఉంటుంది. ఇది ఎముకల పెరుగుదలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇది కాకుండా, వీటిలో ఐరన్ కూడా ఉంటుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

రక్తపోటును నియంత్రిస్తాయి: అధిక రక్తపోటు సమస్యను అధిగమించాలనుకుంటే సాబుదానా తినాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో ఫైబర్, ఫాస్పరస్, పొటాషియం, ఫాస్పరస్ ఉన్నాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంతో పాటు శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గిస్తాయి.

మెదడుకు మేలు: సాబుదానా తినడం వల్ల మంచి శారీరక అభివృద్ధి జరగడమే కాకుండా మెదడు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఫోలేట్ మెదడు సమస్యలను దూరం చేస్తుంది.

శాకాహారులకు శరీరానికి తగినన్ని మాంసపుకృత్తులు అందవు. ఇలాంటప్పుడు సాబుదానా రోజూ ఏదో ఒక రూపంలో ఆహారంలో భాగం చేసుకోవాలి. తద్వారా వాటిలోని మాంసపుకృత్తులు శక్తినివ్వడమే కాదు.. కండరాలు ఆరోగ్యంగా ఉండేందుకూ సహాయపడతాయి.

సాబుదానాతో వివిధ రకాల వంటకాలను తయారు చేసుకోవచ్చు. ముఖ్యంగా వీటి ద్వారా కిచిడీ, పాయసం, గంజి వంటివి తయారు చేస్తారు. చాలామంది దీనిని ఉపవాస సమయంలో తినడానికి ఇష్టపడతారు.

సగ్గుబియ్యంతో పాయసం, వడతోపాటు వివిధ రకాల వంటకాలను తయారుచేస్తుంటారు. వాటి గుర్చి తెలుసుకుందాం....

పరాఠా

కావలసిన పదార్థాలు :

సాబుదానా - ఒక కప్పు, పల్లీలు - అర కప్పు, నీళ్లు - ఒక కప్పు, పచ్చి మిర్చి - రెండు, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు, ఉడికించిన ఆలు - రెండు, కొత్తిమీర - ఒక టీ స్పూను, జీలకర్ర - ఒక టీ స్పూను, ఎండు మిర్చి - రెండు, ఉప్పు - తగినంత, నూనె - తగినంత.



తయారీ విధానం:

ఒక పాత్రలో సాబుదానా వేసి రెండుమూడు సార్లు బాగా కడిగి, నీరు వంపేయాలి. స్టౌ మీద బాండీలో పల్లీలు వేసి బాగా వేయించి చల్లార్చాలి. మిక్సీ జార్‌లో పల్లీలు, పచ్చి మిర్చి, వెల్లుల్లి వేసి బరకగా మిక్సీ పట్టి సాబుదానాలో కలపాలి. ఉడికించిన ఆలు, కొత్తిమీర, జీలకర్ర, కారం, ఉప్పు జత చేసి బాగా కలపాలి.

పాలిథిన్ కవర్ మీద కానీ, బటర్ పేపర్ మీద కానీ కొద్దిగా నూనె పూయాలి.

తయారుచేసి ఉంచుకున్న మిశ్రమాన్ని కొద్దిగా తీసుకుని, గుండ్రంగా రొట్టెలా ఒత్తుకోవాలి.

స్టౌ మీద పెనం వేడయ్యాక కొద్దిగా నూనె వేసి తయారుచేసి ఉంచుకున్న పరాఠాను మీడియం మంట మీద రెండువైపులా కాల్చుకోవాలి.

ఉప్మా

కావలసిన పదార్థాలు : సాబుదానా ఒక కప్పు. పల్లీ పొడి - ఒక కప్పు, పచ్చిమిర్చి - 4, పచ్చికొబ్బరి తురుము 2 స్పూన్లు, ఆవాలు, జీలకర్ర - తాలింపుకు, నిమ్మరసం : 3 స్పూన్లు, నూనె, ఉప్పు : తగినంత, కరివేపాకు : ఒక రెమ్మ, నీళ్లు తగినన్ని.



తయారీ విధానం:

సగ్గుబియ్యం గంటపాటు నీళ్లలో నానబెట్టాలి.

బాండీలో నూనె పోసి ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, పచ్చిమిర్చి వేసి వేయించాలి. తర్వాత సగ్గు బియ్యం, పల్లీ పొడి, ఉప్పు వేయాలి. కొద్దిగా ఉడికాక తగినన్ని నీళ్లు పోసి చిన్న మంట మీద దగ్గరగా అయ్యే వరకూ ఉడికించాలి. చివర్లో కొబ్బరి, నిమ్మరసం వేసి కలిపి దింపేయాలి.

పొంగనాలు

కావలసినవి: సాబుదానా- ఒక కప్పు, ఉడికించిన ఆలు - రెండు, కొత్తి మిర తరుగు - ఒక టీ స్పూన్, పచ్చి మిర్చి తరుగు - ఒక టీ స్పూను, అల్లం తురుము -ఒక స్పూను, జీలకర్ర -ఒక టీ స్పూన్, ఉప్పు - తగినంత, నూనె- తగినంత.



తయారీ విధానం :

నూనె లేకుండా సాబుదానాను రెండు నిమిషాలు బాండీలో వేయించాలి (తడి పోయి పొడి చేయడానికి వీలుగా ఉంటుంది). ప్లేట్‌లో పోసి చల్లారాక మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి. ఈ పొడి పిండిలో కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ, దోసెల పిండి కంటె కొద్దిగా గట్టిగా కలుపుకోవాలి.

ఒక పాత్రలో ఆలూ వేసి మెత్తగా చేసుకోవాలి. సగ్గు బియ్యం పిండి జత చేసి కలపాలి. కొత్తిమీర తరుగు, పచ్చి మిర్చి తరుగు జత చేసి మరోమారు కలుపుకోవాలి. అల్లం తురుము, జీలకర్ర, ఉప్పు జత చేసి మరోమారు బాగా కలపాలి. కొద్దిగా నీళ్ల జతచేసి దోసెల పిండిలా అయ్యేలా కలిపి మూత ఉంచి, సుమారు అర గంట సేపు నానబెట్టాలి. స్టౌ మీద పొంగనాల స్టాండ్ ఉంచి, నూనె పూసి, ఒక్కో గుంటలోను తగినంత పిండి వేసి, మూత పెట్టాలి. మీడియం మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచాక, పొంగనాలను తిరగేసి, మరో ఐదు నిమిషాలు ఉంచి తీసేయాలి.

కట్లెట్

కావలసిన పదార్థాలు: సాబుదానా - ఒకటిన్నర కప్పులు, ఉడికించిన ఆలుగడ్డ - ఒకటి, పచ్చిమిర్చి - రెండు, పల్లీల పొడి - అర కప్పు

జీలకర్ర - అర టీస్పూను, ఉప్పు, నూనె - సరిపడా, కొత్తిమీర, పుదీనా - కొద్దిగా.



తయారీ విధానం:

సాబుదానా మునిగేలా నీళ్లుపోసి 3 గంటలు నాన బెట్టాలి.

కొత్తిమీర, పుదీనా సన్నగా తరగాలి.. ఒక గిన్నెలో ఆలుగడ్డ, పచ్చిమిర్చి ముక్కలు, పుదీనా, కొత్తిమీర తురుము, పల్లీల పొడి, ఉప్పు, నానిన సగ్గుబియ్యం వేసి బాగా కలపాలి. అందులో నీళ్లు పోయకూడదు. పొయ్యి మీద నాన్ స్టిక్ పాన్ పెట్టి వేడిచేయాలి. సగ్గుబియ్యం ముద్దను కొద్దిగా చేతిలోకి తీసుకుని వెడల్పుగా వత్తి పాన్ మీద ఉంచి నూనె పోసి రెండు వైపులా కాల్చాలి. సాస్ లేదా చట్నీతో వేడివేడిగా తింటే భలేగా ఉంటాయి.

బూరెలు

కావలసిన పదార్థాలు:

సాబుదానా : పావు కిలో, మైదా 100 గ్రా., బెల్లం -పావు కిలో, యాలుకలు 10, కొబ్బరి తురుము - 2 స్పూన్లు, పాలు- ఒక గ్లాసు, నూనె - సరిపడా



తయారీ విధానం:

సాబుదానాను పాలల్లో మూడు గంటలు నానబెట్టాలి. మైదా పిండిని జల్లించి పెట్టుకోవాలి. బెల్లం సన్నగా తరగాలి. యాలుకలను పొడికొట్టి పెట్టుకోవాలి. మైదాపిండి, బెల్లం తురుము, కొబ్బరి తురుము, యాలకుల పొడి, సగ్గుబియ్యంలో వేసి బాగా కలపాలి.

బాండీలో నూనె పోసి కాగాక సాబుదానా మిశ్రమంతో ఉండలుచేసి బూరెల్లా నూనెలో వేయించుకోవాలి. ఇవి సాగుతున్నట్టుగా ఉంటాయి. అయినా చాలా రుచిగా ఉంటాయి. ఇవి వారం రోజులపాటు నిల్వ ఉంటాయి.

కాంగ్రెస్ నారీ న్యాయ్ గ్యారంటీ

(మొదటిపేజీ తరువాయి)

పోస్టులో షేర్ చేసిన వీడియోలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. ఇప్పటికే భాగస్వామ్య న్యాయం, రైతు న్యాయం, యువత న్యాయంపై కాంగ్రెస్ తన హామీలను ప్రకటించిందని ఖర్గే వివరించారు. ప్రత్యర్థులు పుట్టినప్పుడు మేం మేనిఫెస్టోలు రూపొందించి, ఆ ప్రకటనలను నెరవేరుస్తున్నామనీ, ఇది 1926 నుంచి ఇప్పటి వరకు మా రికార్డు అని ఆయన వీడియోలో చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే ఈ పోరాటంలో మీరందరూ కాంగ్రెస్ పార్టీకి మీ ఆశీస్సులు అందిస్తూ, బలోపేతం చేయాలని ఖర్గే అన్నారు. మహారాష్ట్రలోని ధూలేలో జరిగిన 'మహిళా సదస్సు'లో కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ ప్రకటనలు చేశారు.

- "మహాలక్ష్మి" హామీ కింద, ప్రతి పేద కుటుంబం నుంచి ఒక మహిళకు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా సంవత్సరానికి రూ. 1 లక్ష రూపాయల సహాయం అందనున్నది.
- "ఆదీ ఆబాదీ పూరా హక్" కింద కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం కొత్త రిక్రూట్‌మెంట్‌లలో మహిళలకు రిజర్వ్ చేయనున్నది.
- "శక్తి కా సమ్మాన్" హామీ కింద ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు నెలవారీ వేతనానికి కేంద్రం ఇచ్చే సహకారం రెట్టింపు అవుతుందని ఖర్గే తెలిపారు.
- "అధికార్ మైత్రి" హామీ కింద, కాంగ్రెస్ ప్రతి పంచాయతీలో "అధికార్ మైత్రి"ని నియమిస్తుంది. ఇది మహిళలకు వారి చట్టపరమైన హక్కుల గురించి అవగాహన కల్పించటానికి, వాటిని అమలు చేయటంలో వారికి సహాయం చేయటానికి పారా లీగల్ కార్యకర్తగా పని చేస్తుంది.
- "సావిత్రి బాయి ఫూలే హాస్టల్స్" హామీ కింద, దేశంలోని వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల సంఖ్యను రెట్టింపు చేస్తుంది. ప్రతి జిల్లాలో కనీసం ఒకటి ఉంటుంది.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు

- బడుల్లో వసతులు, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం
- స్వయం సహాయక బృందాలకు నిర్వహణ బాధ్యత
- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ(ఏఏపీసీ)లను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జీ)కు అప్పగించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడమే కాకుండా వాటిలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని తెలిపారు. విద్యాశాఖపై ప్రత్యేక దృష్టిసారించామని పేర్కొన్నారు. అందులో భాగంగానే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి, వాటిద్వారా బడులను బలోపేతం చేస్తామని వివరించారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలనీ, ఆ పనులను పర్యవేక్షించాలనీ, బడులను బలోపేతం చేసేందుకు ఆ కమిటీల సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, తరగతి గదుల్లో విద్యుత్ సౌకర్యం, పాఠశాలల్లో పారిశుధ్యం నిర్వహణ వంటి పనులను ఆ కమిటీలు పర్యవేక్షిస్తాయని వివరించారు. భారీ, చిన్న తరహా మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ బిల్లులను తగ్గించడం కోసం సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, యూనిఫారాలను కుట్టడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయని తెలిపారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రామసంఘం/ఫెడరేషన్ ప్రాంత స్థాయి అధ్యక్షులు ఆ కమిటీలకు అధ్యక్షులుగా, ఆ పాఠశాల హెచ్‌ఎం సభ్యకార్యదర్శిగా వ్యవహరిస్తారని వివరించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించడంతోపాటు పాఠశాల నిర్వహణ బాధ్యత పూర్తిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలే చూస్తాయని పేర్కొన్నారు.

22,217 బాండ్లు జారీ

(మొదటిపేజీ తరువాయి)

తీర్పు ఇచ్చిన తేదీ) 22,217 బాండ్లు జారీ చేశానని ఎస్‌బీఐ తన అఫిడవిట్‌లో పేర్కొంది. వీటిలో రాజకీయ పార్టీలు 22,030 బాండ్లను నగదుగా మార్చుకున్నాయని చెప్పింది. నిబంధనల ప్రకారం మిగిలిన 187 బాండ్లను నగదుగా మార్చి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధిలో జమ చేశామని తెలిపింది.

రద్దయిన ఎన్నికల బాండ్ల పథకం కింద దాతలు ఏదైనా రాజకీయ పార్టీకి విరాళం అందించేందుకు ఈ బాండ్లను కొనుగోలు చేయవచ్చు. అయితే ఆయా పార్టీలు వాటిని పదిహేను రోజులలో నగదుగా మార్చుకోవాల్సి ఉంటుంది. లేకుంటే ఆ మొత్తాన్ని ప్రధానమంత్రి సహాయ నిధికి జమ చేస్తారు.

కాగా ఎన్నికల బాండ్లను ఎవరు కొనుగోలు చేశారు? ఏ తేదీన కొనుగోలు చేశారు? వాటి విలువ ఎంత? ఆ బాండ్లను ఏయే రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్నాయి? ఏ తేదీన మార్చుకున్నాయి? వాటి విలువ ఎంత? వంటి వివరాలన్నింటినీ ఎన్నికల కమిషన్‌కు అందజేశానని సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో ఎస్‌బీఐ తెలిపింది. అయితే ఎన్నికల బాండుపై ఉన్న యూనిక్ కోడ్ విషయాన్ని మాత్రం అందులో ప్రస్తావించలేదు. పార్టీలకు అందిన ప్రతి విరాళాన్నీ ఈ యూనిక్ కోడ్‌తో సరిపోల్చాల్సి ఉంటుంది.

ఎస్‌బీఐ అందజేసిన పీడీఎఫ్ ఫైల్స్‌ను పరిశీలించడానికి ఒక కమిటీని నియమించే అవకాశం ఉన్నదని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. ఎస్‌బీఐ అందజేసిన ఫార్మట్‌లోనే సమాచారాన్ని ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామని చెప్పాయి. ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించేందుకు జమ్మూకాశ్మీర్ పర్యటనకు వెళ్లిన ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ గురువారం ఉదయం ఢిల్లీలోని కార్యాలయానికి చేరుకుంటారు.

లేఖ రాసేందుకు ఆయనకు అధికారం ఇవ్వలేదు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ వివరణ

ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేయాలంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అదిష్ అగర్వాల రాసిన లేఖ గందరగోళం సృష్టించిన నేపథ్యంలో ఆ సంఘం వివరణ ఇచ్చింది. రాష్ట్రపతికి లేఖ రాసేందుకు తాము అగర్వాలకు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల వ్యవహారంపై న్యాయస్థానం మరోసారి విచారణ జరిపే వరకూ సుప్రీంకోర్టు తీర్పును నిలిపివేయాలని మంగళవారం ముర్ముకు రాసిన లేఖలో అగర్వాల విజ్ఞప్తి చేశారు.

'రాజ్యాంగపరమైన ప్రతిష్టంభనను కలిగించే విధంగా తీర్పులు వెలువరించడానికి సుప్రీంకోర్టును అనుమతించకూడదు. పార్లమెంట్ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించకూడదు. పార్లమెంటులో ప్రజాప్రతినిధులందరూ కలిసి తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించకూడదు. రాజకీయ పార్టీల పనితీరును ప్రశ్నించేలా తీర్పులు ఇవ్వకూడదు' అని ఆయన ఆ లేఖలో అభిప్రాయపడ్డారు. వివిధ రాజకీయ పార్టీలకు విరాళాలు అందించిన కార్పొరేట్ సంస్థల వివరాలను బహిర్గతం చేస్తే అవి కక్షసాధింపు చర్యలకు గురయ్యే అవకాశం ఉన్నదని తెలిపారు.

ఈ లేఖపై బార్ అసోసియేషన్ స్పందిస్తూ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ ఛైర్మన్ హోదాలో అగర్వాల ఈ లేఖ రాసినట్లు కన్పిస్తోందని తెలిపింది. అయితే కమిటీ సభ్యులు ఆయనకు అలా లేఖ రాసే అధికారం ఇవ్వలేదని, అంతేకాక ఆ లేఖలో ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలను వారెవ్వరూ సమర్థించడం లేదని స్పష్టం చేసింది. అగర్వాల్ చర్య ఆయన రాసిన లేఖలోని వివరాలు సుప్రీంకోర్టు అధికారానికి భంగకరంగా ఉన్నాయని, ఈ చర్యను తాము నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ ఆ తీర్మానంలో తెలియజేసింది.

డాక్టర్ ఎన్.సుధాకర్ రావు మరణం

- హరీశ్ రావు సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మెన్ డాక్టర్ ఎన్.సుధాకర్ రావు బుధవారం సాయంత్రం మరణించారు. ప్రముఖ వైద్యులు సుధాకర్ రావు మూత్రపిండ సమస్యతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించింది. ఆయన్ను వెంటనే ఐసీయూకి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆయన రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు.

సంతాపం

మాజీ శాసన సభ్యులు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మెన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు మరణం బాధాకరమంటూ మాజీ మంత్రి హరీశ్ రావు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

హీట్ పెంచుతున్న ఎంపీ సీట్లు..

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకరరావు, బస్వరాజు సారయ్య తదితరులు వరంగల్‌లో ఆరూరితో నిర్వహించిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో వారు ఆయన్ను బలవంతంగా హైదరాబాద్‌లోని కేసీఆర్ వద్దకు తీసుకెళ్లారు. మాజీ సీఎంతో మంతనాల అనంతరం ఆయన మెత్తబడ్డారు. మరోవైపు కడియం శ్రీహరి సైతం కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారనీ, ఆయన్ను వరంగల్ నుంచి పోటీ చేయించేందుకు ఆ పార్టీ అధిష్టానం అంగీకరించిం దంటూ గుసగుసలు సైతం వినిపించాయి. తనకు ఎంపీ టిక్కెట్ ఇచ్చి, తాను ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న స్టేషన్ ఘన్‌పూర్ నుంచి తన కూతురికి అవకాశమివ్వాలంటూ కడియం కోరినట్టు కూడా తెలిసింది. దీనికి అధికార పార్టీ అంగీకరించిందనే సమాచారంతో టీవీ ఛానళ్లలో కథనాలు కూడా ప్రసారమయ్యాయి. చివరికి కేసీఆర్ ఆయనతో జరిపిన చర్చలు ఫలప్రదం కావటంతో కడియం వెనక్కు తగ్గారు. ఇది జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే ఆయన కూతురు డాక్టర్ కావ్య పేరును వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కేసీఆర్ ప్రకటించటం గమనార్హం. మరోవైపు ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్-బీఎస్పీ మైత్రిని మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సంగతి విదితమే. ఆయన ఇప్పుడు మరో అడుగు ముందుకేసి బీఆర్ఎస్ సిర్పూర్ కాగజ్‌నగర్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. గురువారం మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్టు కోనప్ప ప్రకటించారు. ఈ రకంగా బీఆర్ఎస్‌లో అలకలు, అసంతృప్తులు, బుజ్జగింపులు కొనసాగుతున్నాయి. ఇలాంటి పరిణామాల నేపథ్యంలోనే కేసీఆర్ బుధవారం మరో నాలుగు లోక్‌సభ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నిజామాబాద్ - బాజిరెడ్డి గోవర్ధన్, జహీరాబాద్ - గాలి అనిల్ కుమార్, వరంగల్ -డాక్టర్ కడియం కావ్య పేర్లను ఆయన ప్రకటించారు. ఇప్పటికే ఖమ్మం -నామా నాగేశ్వరరావు (సిట్టింగ్), మహబూబాబాద్ -మాలోత్ కవిత (సిట్టింగ్), మహబూబ్‌నగర్ -మన్నె శ్రీనివాసరెడ్డి (సిట్టింగ్), కరీంనగర్ -బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి -కొప్పుల ఈశ్వర్ పేర్లను ప్రకటించిన సంగతి విదితమే. వీటితో కలిపి బీఆర్ఎస్ మొత్తం తొమ్మిది లోక్‌సభ స్థానాలకు తన అభ్యర్థులను ప్రకటించింది.

పెంబర్తి వద్ద హైడ్రామా

(మొదటిపేజీ తరువాయి)

తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు, బసవరాజు సారయ్యలతో ఆరూరి అనుచరులు వాగ్వాదానికి దిగారు. అయినా బలవంతంగా బీఆర్ఎస్ నాయకులు రమేష్ ను హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

పెంబర్తి వద్ద తోపులాట..

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు ఆరూరిని తీసుకొని ఎర్రబెల్లి దయాకర్ రావు, బసవరాజు సారయ్య హైదరాబాద్ వెళుతున్న క్రమంలో వారి వాహనాన్ని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు దశమంత రెడ్డి, ఉడుగుల రమేష్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు అడ్డుకొన్నారు. వాహనం నుంచి రమేష్‌ను బలవంతంగా దింపి తమ వాహనంలోకి ఎక్కించే ప్రయత్నం చేశారు. దాంతో బీఆర్ఎస్ నాయకులు వారిని అడ్డుకున్నారు. ఈ తోపులాటలో ఆరూరి చొక్కా చినిగింది. అయితే రమేష్ బీజేపీ వాళ్ల వాహనంలోకి ఎక్కకుండా తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని చెప్పారు. దాంతో బీజేపీ నాయకులు ఉడుగుల రమేష్.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి ఫోన్ చేసి ఆరూరి రమేష్‌తో మాట్లాడించారు. తనను ఎవరూ బలవంతంగా తీసుకెళ్లడం లేదని, తన వ్యక్తిగత పనిమీద వెళు తున్నానని, మాట్లాడి వస్తానని ఆరూరి రమేష్ ఫోన్‌లో కిషన్‌రెడ్డికి సమాధానం ఇచ్చారు. అనంతరం వారంతా హైదరాబాద్‌కు వెళ్ళిపోయారు. కాగా, హైదరాబాద్‌లో కేసీఆర్‌తో ఆరూరి భేటీ అయ్యారు. ఈక్రమంలో ఆరూరి.. చివరికి బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, బీజేపీ అగ్రనేత అమిత్ షాను కలవలేదని ప్రకటించారు. అయితే ఆయనకు వరంగల్ టికెట్‌ను బీఆర్ఎస్ పార్టీ కేటాయించలేదు. కడియం శ్రీహరి కూతురు కావ్యకి కేటాయించడం గమనార్హం.

కలెక్టర్లూ... బడులను తనిఖీ చేయాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

నాణ్యతను పరిశీలించాలని కోరారు. అధికారులకు సమాచారం ముందే ఇవ్వకుండా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించినట్టు సమాచారం. జాయింట్ కలెక్టర్లు, డీఈవోలు పాఠశాలల పర్యవేక్షణకు ఉన్నా కలెక్టర్లు తనిఖీ చేస్తే ఆ ప్రభావం వేరుగా ఉంటుందని ముఖ్యమంత్రి భావిస్తున్నట్టు తెలిసింది. దానివల్ల ఉపాధ్యాయుల్లో బాధ్యత పెరుగుతుందనీ, బోధనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని సమాచారం. ఇంకోవైపు ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు మెరుగవుతుందని ప్రభుత్వం భావిస్తున్నది. మరోవైపు బడుల్లో ఉండే సమస్యల గురించి కలెక్టర్ల ద్వారా నివేదిక రూపంలో వస్తే వాటికి విలువ ఉంటుందనీ, వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చే ఆస్కారముంటుందని సీఎం భావిస్తున్నట్టు అధికారవర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో ఆశ్రమ పాఠశాలలతో కలిపి 27,441 సర్కారు బడుల్లో 21,19,439 మంది విద్యార్థులు చదువుతున్నారు.

చరిత్రను వక్రీకరించడమే..

(మొదటిపేజీ తరువాయి)

హత్యాకాండ చేశాయని తెలిపారు. భయంకరమైన అణచివేత సాగించారని పేర్కొన్నారు. ఈ వాస్తవాల నుంచి కొత్తతరం ప్రజలను పక్కదోవ పట్టిస్తూ, ఆనాటి పోరాటానికి మతం రంగు పులిమే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని ఆయన కోరారు.

సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

- రాష్ట్ర ప్రణాళికా సంఘంఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పకడ్బందీగా ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి అర్థ గణాంక శాఖ అధికారులకు సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని అర్థ గణాంక శాఖ, ప్రణాళిక అభివృద్ధి సొసైటీ కార్యాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లోని వివిధ విభాగాలను నిశితంగా పరిశీలించారు. ఆయా శాఖల్లో జరుగుతున్న పనుల తీరు శాఖల కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో వివిధ శాఖలకు గణాంకాలు సర్వే వివరాలు ఇతర సమాచారాన్ని అందించడంలో ప్రణాళిక శాఖ కీలక పాత్రను పోషిస్తోందన్నారు.

ఫైనల్‌కు ఢిల్లీ

చివరి లీగ్‌లో గుజరాత్‌పై ఏడు వికెట్ల తేడాతో గెలుపు



న్యూఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్) సీజన్-2 ఫైనల్లోకి ఢిల్లీ క్యాపిటల్స్ మహిళలజట్టు దూసుకెళ్లింది. అరుణ్‌జైట్లీ స్టేడియంలో గుజరాత్ జెయింట్స్‌తో బుధవారం జరిగిన చివరిలీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ఏడు వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్ మహిళల జట్టును చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 126పరుగులకే పరిమితం కాగా.. ఆ లక్ష్యాన్ని ఢిల్లీ జట్టు 13.1ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 129పరుగులు చేసి ఛేదించింది. షెఫాలీ వర్మ(71; 37బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లు) ధనాధన్ బ్యాటింగ్‌తో రాణించగా.. రోడ్రిగ్స్(38నాటౌట్) మ్యాచ్‌ను ముగించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ షెఫాలీ వర్మకు లభించింది. అంతకుముందు టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌ను కాప్, జొన్నాసెన్ కట్టడి చేశారు. దీంతో గుజరాత్ జట్టు 16పరుగులకు టాపార్డర్ వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో లిచ్‌ఫీల్డ్(21) కాస్త ఫర్వాలేదనిపించినా.. గార్డినర్(12) నిరాశపరిచింది. దీంతో గుజరాత్ జట్టు 48పరుగులకు సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత భారతి(42), బ్రైస్(28నాటౌట్) ఆచితూచి ఆడి గుజరాత్‌ను ఆదుకున్నారు. వీరిద్దరూ 6వ వికెట్‌కు 68పరుగులు జతచేశారు. ఆ తర్వాత గుజరాత్ మళ్లీ వరుసగా వికెట్లను కోల్పోయింది. దీంతో నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి ఆ జట్టు కేవలం 126పరుగులే చేయగల్గింది. కాప్, శిఖా పాండే, మిన్ను మణికి రెండేసి, జొన్నాసెన్‌కు ఒక వికెట్ దక్కాయి. గుజరాత్, యుపి మహిళల జట్లు ప్లే-ఆఫ్‌నుంచి ఇప్పటికే నిష్క్రమించగా.. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి జట్లు ప్లే-ఆఫ్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఈ గెలుపుతో ఢిల్లీ జట్టు 12పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరగా.. ముంబయి-బెంగళూరు జట్ల మధ్య ఏకైక సెమీస్ 15న జరగనుంది.

స్కోర్‌బోర్డు...

గుజరాత్ జెయింట్స్ మహిళల ఇన్నింగ్స్: వోల్వోడార్ట్ (సి)షెఫాలీ వర్మ (బి)కాప్ 7, మూనీ (బి)కాప్ 0, హేమలత (బి)జొన్నాసెన్ 4, లిచ్‌ఫీల్డ్ (సి)రాధా యాదవ్ (బి)మిన్ను మణి 21, గార్డినర్ (బి)మిన్ను మణి 12, ఫుల్మలి (బి)శిఖా పాండే 42, బ్రైస్ (నాటౌట్) 28, తనుజ కన్వార్ (బి)శిఖా పాండే 0, షబ్నమ్ (రనౌట్)షెఫాలీ/తానియా భాటియా 1, మేఘన సింగ్ (రనౌట్) తానియా భాటియా/జొన్నాసెన్ 4, మన్నత్ కశ్యప్ (నాటౌట్) 0, అదనం 7. (20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 126పరుగులు.

వికెట్ల పతనం: 1/1, 2/12, 3/16, 4/39, 5/48, 6/116, 7/116, 8/118, 9/122

బౌలింగ్: కాప్ 4-0-17-2, శిఖా పాండే 4-0-23-2, జొన్నాసెన్ 4-0-32-1, రీచా యాదవ్ 2-0-17-0, అరుంధతి 3-0-20-0, మిన్ను మణి 2-0-9-2, అలైస్ కాప్సే 1-0-3-0

ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల ఇన్నింగ్స్: లానింగ్ (రనౌట్)వోల్వాడార్ట్/మూనీ 18, షెఫాలీ వర్మ (సి)లిచ్‌ఫీల్డ్ (బి)తనూజ కన్వార్ 71, కాప్సే (సి)మన్నత్ కశ్యప్ (బి)తనూజ కన్వార్ 0, రోడ్రిగ్స్ (నాటౌట్) 38, కాప్ (నాటౌట్) 0, అదనం 2. (13.1ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 129పరుగులు.

రసపట్టులో రంజీ ఫైనల్

• విదర్భ లక్ష్యం 538, ప్రస్తుతం 248/5 • కరుణ్ నాయర్, అక్షయ్ పోరాటం • కీలకంగా మారిన చివరిరోజు ఆట



ముంబయి: విదర్భ-ముంబయి జట్ల మధ్య వాంఖెడే స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్ రసవత్తరంగా సాగుతోంది. 538పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విదర్భ జట్టు నాల్గోరోజు ఆట ముగిసే సమయానికి 5వికెట్ల నష్టానికి 248పరుగులు చేసింది. విజయానికి విదర్భ జట్టు చివరిరోజైన గురువారం మరో 290పరుగులు చేయాల్సి ఉండగా.. మరో ఐదు వికెట్లు కూల్చితే ముంబయి విజయం సాధించనుంది. ఈ క్రమంలో విజయం కోసం ఇరు జట్లూ హోరాహోరీగా పోరాడుతున్నాయి. ముంబయి నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నాలుగో రోజు 92ఓవర్లు ఆడి 5వికెట్లు కోల్పోయి 248పరుగులు చేసింది. ఓవర్ నైట్ స్కోరు 10 పరుగులతో నాల్గోరోజు ఆటను కొనసాగించిన విదర్భ.. తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించింది. ఓపెనర్లు అథర్వ తైడే(32), ధ్రువ్ షోరే(28)లు 18.5 ఓవర్ల పాటు నిలబడ్డారు. శామ్స్ ములానీ 19వ ఓవర్లో అథర్వను ఔట్ చేసి ముంబయికి తొలి బ్రేక్ ఇచ్చాడు. ఆ మరుసటి ఓవర్లోనే తనుష్ కొటియాన్.. ధ్రువ్ వికెట్ తీసి విదర్భకు షాకిచ్చాడు. అమన్ మొఖడె(32) ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. యశ్ రాథోడ్(7)ను ముషీర్ ఖాన్ ఔట్ చేశాడు. 133 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన విదర్భను కరుణ్ నాయర్ తో పాటు కెప్టెన్ అక్షయ్ వాడ్కర్ (91 బంతుల్లో 56 నాటౌట్) ఆదుకున్నాడు. కరుణ్ నాయర్.. 220 బంతులాడి 74పరుగులు చేశాడు. ఐదో వికెట్‌కు అక్షయ్‌తో కలిసి 90 పరుగులు జోడించాడు. నాలుగో రోజు మరో ఐదు ఓవర్లలో ముగుస్తుందనగా ముషీర్ ఖాన్.. విదర్భను మరోసారి దెబ్బతీశాడు. కరుణ్ నాయర్‌ను అతడు పెవిలియన్‌కు పంపాడు. దీంతో విదర్భ ఐదో వికెట్ కోల్పోయింది. క్రీజ్‌లో అక్షయ్ వాడ్కర్(56)తో పాటు హర్ష్ దూబే(11) ఉన్నారు. వీరిద్దరిమీదే విదర్భ గెలుపు అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మ్యాచ్ ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఇక ముంబయి జట్టు రికార్డుస్థాయిలో 41సార్లు ఈ టైటిల్‌ను చేజిక్కించుకోవడంతోపాటు వరుసగా 15సార్లు టైటిల్‌ను చేజిక్కించుకొన్న చరిత్ర కలిగి ఉండగా.. విదర్భ జట్టు మూడుసార్లు మాత్రమే ఈ ట్రోఫీని సాధించింది.

ఐపీఎల్ నుంచి తప్పుకుంటున్నా: హ్యారీ బ్రూక్

న్యూఢిల్లీ: ఢిల్లీ క్యాపిటల్స్ స్టార్ ఆటగాడు హ్యారీ బ్రూక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ సీజన్ ఐపిఎల్ నుంచి తప్పుకుంటున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపాడు. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్, జో రూట్, జాసన్ రాయ్ ఈ సీజన్ ఐపిఎల్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకోగా.. తాజాగా హ్యారీ బ్రూక్ ఆ జాబితాలో చేరాడు. వ్యక్తిగత కారణాలతో ఈ లీగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించాడు. దీంతో ఢిల్లీ ఫ్రాంచైజీ అతని స్థానంలో ఫ్రేజర్ మెక్‌గుర్క్‌ను ఎంపిక చేసింది. బ్రూక్‌ను 2023 ఐపిఎల్ మినీ వేలంలో రూ.4 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకోగా.. అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ఏకంగా 14కోట్లు పెట్టి బ్రూక్‌ను కొనుగోలు చేసి భారీ మూల్యం చెల్లించుకున్న సంగతి తెలిసిందే.

టాప్‌లో అశ్విన్

ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల



దుబాయ్: టెస్టుల్లో ప్రపంచ నంబర్‌వన్ బౌలర్‌గా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టులో అశ్విన్ తొమ్మిది వికెట్లు పడగొట్టడంతో అతని ర్యాంక్ మెరుగైంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) బుధవారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో అశ్విన్ టాప్‌లో ఉండగా.. జస్ప్రీత్ బుమ్రా మూడోస్థానానికి స్థానానికి పడిపోగా.. కుల్దీప్ యాదవ్ తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. ఇంతకుముందు ఈ స్థానంలో బూమ్రా కొనసాగాడు. అశ్విన్‌కు 870 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ 847 రెండో స్థానంలో, జస్ప్రీత్ బుమ్రా మూడోస్థానంలో కొనసాగుతున్నారు. కగిసో రబడ నాలుగు, పాట్ కమిన్స్ ఐదో స్థానంలో నిలిచారు. కుల్దీప్ 15స్థానాలను మెరుగుపరుచుకొని.. 16వ స్థానంలో నిలిచాడు. టెస్టు బ్యాటర్ల జాబితాలో రోహిత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ ర్యాంకింగ్స్‌ను మెరుగుపరుకున్నారు. రోహిత్ శర్మ ఐదు స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి, జైస్వాల్ రెండు స్థానాలు మెరుగుపరుచుకొని ఎనిమిదో స్థానంలో ఉండగా.. విరాట్ కోహ్లి తొమ్మిదవ స్థానానికి పడిపోయాడు. ఇక శుభ్‌మన్ గిల్ 21వ ర్యాంక్‌కు చేరుకోగా.. న్యూజిలాండ్ ఆటగాడు కేన్ విలియమ్సన్ టాప్‌లో కొనసాగుతున్నాడు. జో రూట్(ఇంగ్లండ్) రెండో స్థానం, పాకిస్తాన్ ఆటగాడు బాబర్ ఆజం మూడో స్థానంలో, న్యూజిలాండ్ క్రికెటర్ డారిల్ మిచెల్ నాలుగో స్థానంలో, ఆస్ట్రేలియాకు ఆటగాడు స్టీవ్ స్మిత్ ఐదో స్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అశ్విన్ రెండో స్థానంలో ఉన్నాడు. బంగ్లాదేశ్‌కు చెందిన షకీబ్ అల్ హసన్ మూడో స్థానంలో, ఇంగ్లండ్‌కు చెందిన రూట్ నాలుగో స్థానంలో ఉన్నారు. వెస్టిండీస్‌కు చెందిన జాసన్ హెూల్డర్ ఐదో స్థానంలో ఉన్నాడు. అదే సమయంలో అక్షర్ పటేల్ ఒక స్థానం కోల్పోయి ఆరో స్థానానికి చేరాడు.

అల్-హిలాల్ జట్టు ప్రపంచ రికార్డు

• వరుసగా 28 మ్యాచుల్లో గెలుపు
• సౌదీ ప్రొ లీగ్

దుబాయ్: సౌదీ ప్రొ లీగ్‌లో అల్-హిలాల్ జట్టు ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఈ లీగ్‌లో వరుసగా 28మ్యాచుల్లో గెలుపొందిన జట్టుగా ఈ రికార్డును సాధించింది. సౌదీ ప్రొ లీగ్‌లో భాగంగా ఆసియా ఛాంపియన్స్ లీగ్ క్వార్టర్‌ఫైనల్లో అల్ హిలాల్ జట్టు 2-0తో అల్-ఇత్తిహాద్‌ను ఓడించింది. గతంలో 2016-17 సీజన్‌లో వేల్స్ ప్రిమియర్ లీగ్‌లో ఛాంపియన్ షిప్‌లో జార్జి జీసస్ జట్టు 27 మ్యాచుల్లో నెగ్గి రికార్డు నెలకొల్పింది. అంతకుముందు 44ఏళ్ల క్రితం 26మ్యాచుల్లో గెలిచిన అజాక్స్ ఆమ్‌స్టర్‌డామ్ రికార్డును జీసస్ జట్టు ఎనిమిదేళ్ల క్రితం బ్రేక్ చేయగా.. తాజాగా అల్-హిలాల్ జట్టు ఆ రికార్డును చెరిపేసింది. ఫుట్‌బాల్ చరిత్రలోనూ గతంలో ఏ జట్టు వరుసగా 28మ్యాచుల్లో గెలుపొందిన దాఖలాలు లేవు. ఇక సౌదీ లీగ్‌లో జీసస్ జట్టు 65పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. స్టార్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్-నాసర్ జట్టు కంటే 12పాయింట్ల ఆధిక్యతలో ఉంది. 2022 రన్నరప్ అల్-హిలాల్‌తో సెమీస్‌లో అల్-ఐన్ జట్టు తలపడనుంది.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886